# పవిత్రతా మార్గము పై నడిచే వారి పై అత్యాచారములు

పవిత్రతను ఆచరించుటకు బలమైన శిక్షణనిచ్చువారి పై, ధర్మమార్గములో పయనించుటకు ప్రేరణాదాయకమైన సందేశమునిచ్చు వారి పై, దృఢ సంకల్పముతో ఉన్నతమైన ఆదర్శాలను స్థాపన చేయువారి పై లేక ఏదైనా నూతన ఆలోచనా ధారలను స్వాగతించి, ప్రవేశపెట్టు వ్యక్తుల పై ఈ విధమైన అత్యాచారములు (దురాగతాలు) ఇంతకు ముందు కూడా జరుగుతూ వచ్చాయి. ఇందుకు ఇతిహాసములో అనేక సాక్ష్యాలున్నాయి. కాని చరిత్ర చెప్పిన ఈ పాఠము ద్వారా జనులు లాభపడరు. పైగా అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు, తమ అసహనమును, వాడుకలో ఉన్న పాత ఆచారముల వాదమును, అనాగరిక పాఠములను పునారావృతము చేస్తారు. సుమారు 100 సంవత్సరముల క్రితము స్వామి దయానందుని స్పష్ట వాదమునకు, అంధ విశ్వాసములకు విరుద్ధముగా చేసిన ప్రచారమునకు, సదాచార యుక్త జీవితము కొరకు వారిచే ఇవ్వబడిన శిక్షణలకు ఫలితముగా వారి పై అనేక స్థలములలో రాళ్ళు కురిపించారు. వారిని భయపెట్టారు, బెదిరించారు. చివర్లో ఒక వ్యక్తి అతనికి విషమిచ్చి వారి ప్రాణమును కూడా హరించాడు. మహోత్ముడైన ఏసు ఆదేశ-ఉపదేశములను స్వాగతించుటకు బదులుగా, లోకులు వారిని శిలువ పై ఎక్కించి స్వాగతము పలికారు. మహాత్ముడు ఇబ్రహీం “ జడమైన విగ్రహాలను, పంచ భూతము (గాలి, నీరు, వాయువు, అగ్ని, ఆకాశము)లను దేవతలుగా భావించి వాటిని పూజించుటకు బదులు ఒక్క పరమాత్మను స్మృతి చేయమని సందేశమునిచ్చినపుడు, జనుల నుండి గట్టి పరాభవమును అతడు సంహించవలసి వచ్చింది. మహాత్మ బుద్ధుడు వర్గ భేదములను జాతి-కుల భేదములను నిర్మూలించుటకు చక్కని జ్ఞానమును, చక్కని సదాచారములు మొదలైన వాటిని ఉపదేశించినపుడు అతని పెద్దనాన్న పుత్రుడు, కర్మకాండలు చేయు పండితులు అతనిని పూర్తిగా వ్యతిరేకించారు. హజరత్ మహమ్మద్ విగ్రహారాధనను ఖండించినపుడు, దురాచారములతో నిండిన సమాజమును సంస్కరించుటకు ప్రయత్నించినపుడు జనులు వారితో ఎంతగా వ్యతిరేకించి కొట్లాడినారంటే, చివరకు ఆయన మక్కా వదలి మదీనాకు వలస పోవలసి వచ్చింది. మన్సూర్ అను వ్యక్తి “ అన్‌లహక్ ” అను నినాదము చేసినపుడు అతనికి ఏ పరిస్థితి ఎదురైనదో, అందరికీ తెలుసు. సిక్కులు తమ గురువులకు జగిరిన అత్యాచారములను గురుద్వారాలలో ఈ క్రింది విధముగా వర్ణిస్తారు :-

“ ఆడియా నాల్ చిడ్‌వాయే గయే, రేతా విచ్ తపాయే గయే, ఖులా నుచ్‌వాయియా గయియా, చర్ఖియా తే చఢాయే గయే, పర్ ఉన్‌హెూ నే “సీ ” నయీ కీ తీ.......” చరిత్రలో ఈ విషయము పై చాలా స్పష్టముగా లిఖించబడి ఉన్నది. మొగలాయీల కాలములో నానక్ దేవుని పట్టి బంధించి, వారిని కూలి పని చేయుటలో నియమించారు. తేగ్ బహాదూర్ గారి తలను కూడా కత్తిరించారు. వీరవైరాగి గారి చర్మము ఒలిపించారు. గురుగోవింద్ సింగ్ గారి పిల్లలను సజీవముగా నిలిపి గోడల మధ్య సజీవ సమాధి చేసారు. మీరాబాయి గిరిధరుని ప్రేమించినందున విషమును త్రాగవలసి వచ్చినది. ఇవన్నీ పాతకాలపు మాటలనుకుంటే, ఇప్పుడు ఈ మధ్య 60 సంత్సరాల క్రితము జరిగిన సంగతి అహింస, సత్యము, బ్రహ్మచర్యములను అమితముగా ఆరాధించి ఆ ఆదర్శములను ప్రచారము చేసి, దేశ స్వాతంత్రము కొరకు నేతృత్వమును వహించిన మహాత్మా గాంధీని కూడా తుపాకీ గుండుకు గురి చేసి వారిని హత్య చేసేశారు.

కేవలము ధర్మ బలిపీఠం పైన మాత్రమే వ్యక్తులు కష్టము సహించవలసి ఉండలేదు, ఎవరైనా ప్రతిభాశాలి వ్యక్తి సమాజమునకు ఏదైనా నూతన సిద్ధాంతమును బోధించినపుడు ఆ సిద్ధాంతము ఎంతటి సత్యమైనదైనా, జనులు ఆ వ్యక్తిని కూడా ఆటంకపరుస్తూ వచ్చారు. ఉదాహరణకి “ భూమి గుండ్రముగా ఉన్నది ” అనే సిద్ధాంతమును గెలిలియో (Gallileo) అను శాస్త్రజ్ఞుడు ప్రతిపాదించినపుడు, ఆ సిద్ధాంతము బైబిల్‌ను గౌరవించే పురాతన మార్గమును అనుసరించేవా సనాతనులు, అతనిని ‘నాస్తికుడు లేక కాఫిర్’ అని నిందలు మోపి చాలా కష్టపెట్టారు. ఇటువంటి ఉదాహరణలు మన చరిత్రలో కోకొల్లలు. ఎన్నెన్ని వర్ణించగలము?

వాస్తవిక విషయమేమనగా జనుల మొదటి స్వభావము - “ ఒక వ్యక్తి బందిపోటు దొంగగా ఉండిన ‘వాల్మీకి’ మహర్షిగా పరివర్తన కాగలడని, స్త్రీ శరీర మోహ జాలములో చిక్కుకొన్న ‘తులసీ దాసు’ వలె పరివర్తనై రామాయణము వంటి మహా కావ్యమును రచించగలడని, సాలెవాడు, నిమ్నజాతి కులమునకు చెందినవాడైన ‘కబీరు’ వలె సమాజమునకు మంచి పాఠమును చదివించగలడని, ‘భర్తృహరి’ వలె రాజ్యభాగ్యమును సహితము

వదలివేసి వైరాగ్య వృత్తిని ధారణ చేయగలడని, బాల్యములోనే మనసులో ఏదైనా విషయము మంచిదని స్థిరపడితే హకీకత్ రాయ్ వలె, గోవింద్‌సింగ్ పుత్రుల వలె, దాని వలన కలిగే కష్టములను, వారి పై జరగబోయే అత్యాచారములను సహించుటకు ధృడ సంకల్పము కలిగిన వారి వలె కాగలరు" అనే దానిని లోకులు మరచిపోతారు.

రెండవ విషయము - జనులు మొదట ఏర్పాటు చేయబడిన పాత మార్గములోనే సదా అనుసరిస్తూ నడవాలనుకుంటారు. ఎవరైనా మరొక వ్యక్తి శ్రమించి ఏదైనా మరొక చిన్న మంచి మార్గమును తయారుచేసి తన అనుభవము ఆధారముగా ప్రజలను ఆ మంచి దారిలో సుఖముగా పయనించుటకు ప్రేరేపించినను, వారు సంకోచిస్తారు. అందువలననే " జనులది గొర్రెదాటు " అను మాట ప్రసిద్ధి చెందినది. అందుకే సమాజమును పరివర్తన చేయుటకు ప్రయత్నించిన సంస్కర్తలు చాలా వ్యతిరేకతను, కష్టమును సహించవలసే వస్తుంది. అంతేకాక కఠోర విమర్శలకు, నిందారోపణలకు కూడా సిద్ధముగా ఉండవలసి వస్తుంది.

మూడవ విషయము - జనుల జ్ఞాపక శక్తి ఎంత బలహీనమనగా, ఎవరి ద్వారానైనా చేయబడిన మేలును, వారిచే జరుపబడిన ఆ మంచి కార్యమును, వారి ద్వారా చేయబడిన మహోపకారములను త్వరగా మరచిపోతారు. వారికి ఇతరులలో ఉండే గడ్డిపోచ వంటి చిన్న లోపము కూడా ఒక పెద్ద లోపము వలె వారికి కనిపిస్తుంది. వాక్పటుత్వము, వాచాలత్వము, స్వార్థము కలబోయబడిన పాత మార్గములో నడుచు మతాధికార్లకు, ఆటంకములు కలిగించు వారికి త్వరగా వంత పాడతారు. వారిని తమ స్నేహితులుగా చేసుకుంటారు.

సరిగ్గా ఇలాగే "ఓం మండలి" బాబా విషయములో జరిగింది. గృహస్థుడుగా, వ్యాపారస్థుడుగా ఉన్న దాదా ఎవరి ద్వారా ఈ పవిత్రత లేక సంపూర్ణ బ్రహ్మచర్య పాఠమును చదువుకున్నారో, దాదాకు జరిగిన దివ్య సాక్షాత్కారాలను చేయించిన ఆ శక్తి ఏది?, ఏ మాతలైతే ఇంతకుముందు మేలి ముసుగు ధరించి, నాలుగు గోడల మధ్య పంజరములోని పక్షుల వలె ఖైదీలై ఉండినవారికి, నోట్లో నాలుకే లేనివారికి, ఇంతటి శ్రేష్ఠ నిగూఢ జ్ఞానమును వివరించుటను ఎవరు నేర్పించారు? వారికింత ఆత్మిక బలము ఎవరు ఇచ్చారనునది తెలుసుకొనుటకు జనులు ప్రయత్నించలేదు. దాదాకు కలిగిన కలియుగ సృష్టి మహా వినాశన సాక్షాత్కారము, సత్యయుగ శ్రీకృష్ణుని రాజ్య సాక్షాత్కారముల వివరములేమిటి? ఆ భవిష్య దర్శనముల అనుసారము, నాటి వ్యక్తి సమాజముల కర్తవ్యములేమిటి? ఎవ్వరూ ఆలోచించలేదు. లోకుల చర్మ చక్షువులకేమో దాదా లేఖరాజ్ ఒక సాధారణ మనిషిగా కనిపిస్తూ ఉండేవాడు. దాదాగారి శరీరములో ప్రవేశించి బ్రహ్మచర్య పాలనా పాఠము చదివించే పరమపిత శివ పరమాత్మను వారు చూడలేక పోయారు. ఎందుకనగా ప్రభువు ఉనికిని దివ్య దృష్టి ద్వారా మాత్రమే తెలుసుకోగలరు. ఆ సమయములో ప్రజలకు దివ్యదృష్టి లేకుండినది. అందువలన వారు తమ సంస్కారములు, ఆలోచనలు, అలవాట్లకు వశులై విధి లేక వాటికే కట్టుబడిపోయి ఉండేవారు. మరోవైపు స్వయం దాదా ఈశ్వరీయ శక్తి ముందు కట్టుబడి పోయారు. ఇటువంటి పరిస్థితిలో 'సింధీ'లో ఒక సామెత ఉంది. "వాట్ వేందే బామ్హణ్ ఫాథో " దీని అర్థమేమంటే "తన కార్యార్థము వెళ్ళుచున్న బ్రాహ్మణుని బలవంతముగా ఎవరో వేరే కార్యములో బంధించారు" అని (దాదా తమ గృహస్థ వ్యవహారములో, వ్యాపారములో మగ్నమై మునిగి ఉండేవారు కాని పరమపిత శివ పరమాత్మ వారి శరీరములో ప్రవేశించి వారి నోటి ద్వారా పవిత్ర జీవితము గడిపే పాఠమును చదివించారు) లోకులు ఆటంకములు కలిగించినా దాదా వారి దోషమేమియూ లేదని తలచెడివారు. పైగా -" వీరికి పరమపిత పరమాత్మ పరిచయము లేనందున ఈ ప్రజలు విరోధించుచున్నారు. ఈ కార్యము నేనే చేయుచున్నానను భ్రాంతిలో ఉన్నారు. నేను కూడా స్వయం ఈశ్వరీయ బంధనములో బంధిపబడి ఉన్నానని వీరికి తెలియదు" అని అనేవారు. " పరమాత్మకు తమ స్వంత శరీరము లేదు కనుక నా శరీరములో ప్రవేశించి వీరందరి కళ్యాణము కొరకు బ్రహ్మచర్య వ్రతమును ఆచరించు శిక్షణనిస్తున్నారు." అయితే వీరు ఎదుట కనపడేది నేనే కనుక నిందల రూప పుష్పాలను సమర్పిస్తున్నారు. వీరి దోషము ఏ మాత్రమూ లేదు. ఎందుకనగా వీరు చదివిన శాస్త్రములు, గ్రంధములు అటువంటివి. వాటిలో ' బ్రహ్మ సరస్వతిని మోహించాడు,' శంకరుడు మోహిని చూచి కామాతురుడయ్యాడు.' 'శ్రీకృష్ణుడు గోపికల చీరెలు దొంగిలించాడు' అన్న విషయములు వ్రాశారు. ఇటువంటి వృత్తాంతాలు, కథలు విని-విని ఈ కామ వికార ఆచారమనేది ఆది నుండి సదా వస్తూనే ఉన్నాదనే అభిప్రాయములో ఉన్నారు. " కామము మహాశత్రువు " అను పాఠము పూర్తిగా మరచిపోయారు. కనుక ఏమియు పర్వాలేదని కూడా భావించేవారు. " మనలను ఎవరు

నిందిస్తారో వారే మన మిత్రులు". నా ద్వారా 'ఎవరు' వీరికీ, నాకు కూడా శిక్షణ ఇస్తున్నారో వీరికి తెలియదు" అని కూడా బాబా అనేవారు.

ఓం మండలికి వచ్చే స్త్రీ - పురుషులు తమ అనుభవము ఆధారముగా ఈ పాట పాడేవారు

లోకేశుడే.. నిజ(శుద్ధ)సేవ చేయుటకు,

చేశారు 'దాదా'ను.. క్షేత్రంగా.

గుప్తమై.. దాగిపోయారు....తమకు–తామే.

నిద్రిస్తుండేవారు–అజ్ఞాన నిద్రలో....... అంతా(అందరూ)

రోధించేవారు–పంచవికారాలలో.... అంతా (అందరూ)

దేహాభిమానములో.. కోల్పోయారు.. అంతా(అన్నిటినీ)

మోహ–మాయజాలా వృత్తులందరిని (చుట్టబడిన అందరిని)

మేల్కొల్పారు... ఆ ప్రభువే వచ్చి...

మేల్కొల్పారు....సుజ్ఞానానిచ్చి..

తనకు–తానే..... అన్నీ చేసి,

గుప్తమయ్యారు... తమకు–తామే.

వికసించింది.... పచ్చ–పచ్చని గుచ్ఛం (పుష్పగుచ్ఛము)

వికసించింది.... నాటక రహస్యం (విరాట్ సృష్టి జ్ఞానము తెలిసింది.)

చూచి–చూచి........ అతీంద్రియ సుఖమే కలిగే,

కంటి జ్యోతులనే.... మేల్కొలిపారు....(నిద్రించినవారిని నిదురలేపారు.)

లోకేశుడే...నిజ(శుద్ధ)సేవ చేయుటకు,

చేశారు 'దాదా'ను.. క్షేత్రంగా.

గుప్తమై దాగిపోయారు... తమకు–తామే.

కాని మరోవైపు 'అంటీ ఓం మండలి' వారు చేయు ఒత్తిడి కారణముగా, రోజు - రోజుకు ప్రజలలో ఆవేశము పెరుగుతూ ఉండినది. వారు కన్యలు, మాతల పై చేయు అత్యాచారములు అధికము కాసాగాయి. కొట్టి-తిట్టుటే కాక బలవంతముగా వారికి పంది మాంసము మొదలగునవి తినిపించి వారిని ధర్మ భ్రష్టులుగా చేయుటకు ప్రయత్నించేవారు. మాంత్రికులను పిలిపించి "ఈ కన్య పై, మాత పై మంత్రము ప్రయోగింపబడింది, దానిని తొలగించండి" అని చెప్పేవారు. వారు మాతలను, కన్యలను మంచాలకు కట్టివేసి, వారి చేతులు మంచం కోళ్ళతో నొక్కి ఉంచి, తాము మంచం పైకెక్కి కూర్చునేవారు. చాలా రోజులు వరకు గదిలో బంధించి ఉంచేవారు. కొంతమంది కన్యల, చేతుల పై వారి బంధువులు చాలా నిర్దయులై చిన్న రోకలితో కూడా కొట్టి హింసించారు.

ఓహో ! బంధింపబడిన ఒక్కొక్క కన్య , మాతల బాధకరమైన గాధలు వ్రాస్తే అది వినే-చదివే వారి కనుల నుండి కన్నీరు ఎడతెగని ధారగా ప్రవహిస్తుంది, బ్రహ్మచర్యపాలన కొరకు ఇంత సహించవలసి వచ్చిందా ! అని చదివేవారు ఆశ్చర్యపడతారు. పురుషులు బ్రహ్మచర్యమును పాటించాలనుకుంటే వారు ఇల్లు-వాకిళ్లు వదలి సన్యసించి భార్యను విధవగా, పిల్లలను అనాథలుగా చేసి వెళ్లిపోతారు. కాని కన్యలు మాతలు ఇంట్లోనే ఉండి

అన్ని సేవలు చేస్తూ బ్రహ్మచర్య పాలన చేయాలనుకుంటే మాత్రము ఆ దేవతల పై , శక్తుల పై ఇంతటి అత్యాచారమా! దౌర్జన్యమా! అవును ఇంతవరకు ప్రపంచము ఇలానే నడుస్తున్నది, ప్రపంచ గతి ఇలాగే ఉన్నది. జనులు ఒకవైపేమో ప్రతి సంవత్సరము నవరాత్రి పండుగలో పవిత్ర కన్యలను 'జగదంబ'గా భావించి పూజిస్తారు. వారి పాదాలను కడుగుతారు. కాని ఈ ఉత్తమ వ్రతమును ప్రాక్టికల్‌గా మనసా, వాచా, కర్మణా పాటించి ఆ పవిత్ర పదవిని ప్రాప్తి చేసుకొను పురుషార్థము చేస్తే వారి చేతుల పై సుత్తిదెబ్బలు కొట్టి వారిని పశువులవలె బలమైన సంకెళ్లతో బంధించి వేస్తారు!!!! ఓహో ఓరి మానవుడా నీవు నీ ధనము, యవ్వనమత్తులో మునిగి ఇన్ని అత్యాచారములు చేస్తావు. నీవు ఉపకారము- అపకారము, మంచి-చెడ్డల విచక్షణను మరచిపోయావు!!!!! చివరికిదంతా మట్టిలో కలిసిపోతుందని కూడా నీకు గుర్తు లేదు. పేద అబలలైన మాతలపై ఇంత అత్యాచారము చేస్తున్నావు!! కవి వ్రాసిన ఈ వచనాలపై గమనమివ్వరు-

అసత్య ధనమదాంధములో మునిగి
పేదల ప్రపంచమునకు దూరముగా ఉంటావు
ఇదంతా మట్టిలో కలిసిపోయే దినము వస్తుంది
ఇల్లూ మట్టే, అంతయూ మట్టే, శరీరము కూడా మట్టిదే
అంతా మట్టిలోనే కలిసిపోతుంది.
నీ ఆశ ఆకాశముకంటే ఎత్తుగా ఉంది
నీ శ్వాసలను లెక్కించాలని (మితమైనవని) ఎప్పుడూ ఆలోచించలేదు
వ్రేళ్లతో శ్వాసలను లెక్కించు
మంచికి ఎంత ఖర్చు చేస్తున్నావు
చెడుకు ఎంత తీస్తున్నావు
మంచి ఫలితము దక్కుతుంది, గుర్తుంటుందా ?
మిగిలినదంతా మట్టిలో కలిసిపోతుంది.

ఆ సమయములో జరిగిన అత్యాచారముల విషయములో క్రితము కాన్పూరు సేవాకేంద్ర ఇన్‌చార్జి బ్రహ్మాకుమారి గంగగారు(ఈ దాదీ ప్రస్తుతము అవ్యక్తమైయున్నారు) ఈ విధముగా వ్రాస్తారు - నేను ఓంమండలికి పోవడము ప్రారంభించినప్పటి నుండి రోజురోజుకు నా సంతోషము పెరుగుతూ వచ్చింది. అచ్చటి వాతావరణము ఎంత శుద్ధముగా ఉండేదంటే ఆత్మకు శాంతి అనుభవమవుతూ ఉండేది. అంతరాత్మలో జన్మజన్మాంతరాల దాహము తీరుతున్నట్లు అనుభవమయ్యేది. ఓం మండలిలో ఇచ్చు జ్ఞానము వలన మనసు విషయముల నుండి దూరమై ,పవిత్రమై మంచి మార్గములో నడచుటకు అలవాటు పడేది. అచ్చట జ్ఞానామృతమును త్రాగువారు స్వయమును దేహమనే మట్టిబొమ్మగా కాక అవినాశి ఆత్మగా భావించి అంగీకరించేవారు. అక్కడ ఈ విధమైన పాటలు పాడేవారు.

ఓ దాసుడా దేహాభిమానమును తెంచుకో
దేహాభిమానమును త్రెంచుకో
దేహితో సంబంధము జోడించు, దాసుడా...........
ఇక్కడ ఇపుడు నీ ఆయువు క్షణభంగురము
దేహముతో సంబంధము త్రెంచుకొని
దేహితో సంబంధము జోడించు, దాసుడా.........
నీ ఆయువు క్షణమో – సెకనో, ఘడియో,
మాయతో సంబంధము త్రెంచేయి
దాసుడా ప్రభువుతో సంబంధము జోడించు మానవా
నీ స్నేహితులు,హితులు నీ వారెవ్వరూ లేరు
పరుల తనువు పై ఏల నీకింత దొంగచాటు సంబంధం
కలవాలనుకుంటే ప్రభువుతో కలుసుకో

కలవాలనుకుంటే ఆత్మతో కలుసుకో

దేహితో సంబంధము జోడించు, మానవా..........

(ఆత్మ)తన ఇంటిని తయారు చేసుకొని

అందులో స్వయం తనకు తాను కూర్చున్నది

దాసుడా ఇప్పుడు దేహ భ్రాంతిని తెంచుకో దాసుడా

'అహం' తన 'మమ'ను తయారు చేసుకున్నది

మమలో తనకు తాను కూర్చున్నది

మమ (నాది) నుండి వేరై దాసుడా

అహమ్ (ఆత్మ)తో సంబంధము జోడించు

మానవా ప్రభువుతో సంబంధము జోడించు మానవా.........

కనుక మేము దేహాభిమానమును వదలి ఆత్మగా నిశ్చయము చేసుకొనుటకు అభ్యాసము చేసేవారము. దాని ఫలితముగా మాలో కలిగిన వైరాగ్యవృత్తి, ఈశ్వరీయ లగ్నమును చూచి మా లౌకిక బంధుమిత్రులు కలవరపడసాగారు. ఒకవేళ మేము ఈ విషయాలలోనే నిమగ్నమవుతే వీరు ఏమైపోతారో కనుక వీరిని ఈ మార్గము నుండి దూరము చేయాలని ఆలోచించసాగారు. ఓం మండలికి వెళ్లే ఇతర కన్యలు, మాతలు, పురుషుల సంబంధీకుల నుండి కూడా - ఓంమండలికి వెళ్లు స్త్రీ-పురుషులు విషయవికారాలను వదిలేసి పవిత్ర జీవితమును గడుపుతారని తెలిసింది. ఇపుడు మా తల్లిగారిని, అన్నగారిని, బంధువులను ఆసురీ స్వభావమున్న కొంతమంది రెచ్చగొట్టి మమ్ములను ఓంమండలికి వెళ్లకుండా ఆపివేయమని వారిపై ఒత్తిడి తెచ్చారు. వీరు విషయభోగములను అనుభవించకపోతే సృష్టి ఎలా నడుస్తుంది? పెరుగుతుంది ? ఇదేదో ప్రపంచానికి భిన్నమైన సత్సంగము. కనుక వీరిని సత్సంగమునకు పోనివ్వరాదు, సత్సంగములో పవిత్రతను గురించిన చర్చ విని బ్రహ్మచర్య వ్రతమును పూర్తిగా పాలన చేస్తున్నారు, వీరు పిచ్చివారు ఈ విధముగా కొంతమంది చెడు సంస్కారమున్న చెడు జనులు మమ్ములను పిచ్చివాళ్లమని భావించేవారు. కాని మేము మా మనసులో వారిని పిచ్చివాళ్లమని అనుకునేవారము ఎందుకనగా వారు ప్రతిదినము " ఓం జయ జగదీశ హరే........... అని హారతినిస్తూ - విషయ వికారములను నిర్మూలించి, పాపము హరించు దేవుడా! అని పాడుతూ ఉంటారు. అంతేకాక నేను మూర్ఖుడను, దుష్టుడను, కాముకుడను.............." అని స్వయమును దేవుని ముందు అంగీకరంచేవారు కాని ప్రాక్టికల్ జీవితములో కామమును మహాశత్రువును వదలరు. వారు భగవంతుని విగ్రహము ముందు స్వయమును మూర్ఖులుగా, కపటులుగా, కాముకులుగా అంగీకరించేవారు కాని ఇంటికి వచ్చి కామము నరక ద్వారమని భావించే మమ్ములను పిచ్చివాళ్లని అనేవారు. ఆ సమయములో మా మనసులో ఈ పిలుపు ఎలుగెత్తి వినిపించేది :-

దాసులు (భక్తులు) మమ్ములను పిచ్చివారని పిలుస్తారు

కాని నేను వారే పిచ్చివారని అంటాను

నేను ఆత్మననే నిశ్చయము నాకుంది

మాయ వీరిని భ్రమింపచేసింది

చిల్లిగవ్వ లేకున్నా నేను చక్రవర్తిని,

వారు మాయ వెనుక పడి చస్తారు

వారు కామ క్రోధాదులను విడువ జాలరు

ఇప్పుడు మాతో కూడా తగువులాడెదరు

దేహి అభిమానమే నా జీవన ధనము

నా తలపై ఓం అను కిరీటమున్నది

దేహాభిమానులు బానిసలుగా ఉన్నారు

వారి తల పై మాయ టోపి ఉన్నది

జ్ఞానసరోవరములో నేను స్నానము చేస్తాను

వారు విషయవికారాల ఊబిలో పడ్డారు

నాకు దైవీ జన్మ లభిస్తుంది

వారు దుఖములోనే కొట్టుమిట్టాడుచున్నారు.

నేను వారికిలా చెప్పేదానిని - "మీరు మమ్ములను సత్సంగమునకు వెళ్లకుండా ఎందుకు అడ్డుపడుచున్నారు? మా జీవితములో ఏదైనా చెడు ఉంటే చెప్పండి! మేము ఇంటి పనులన్ని చేస్తున్నాము కాని ఫ్యాషన్‌గా అలంకరించుకోము, సినిమాలకు వెళ్లము. మధు-మాంసములను ఉపయోగించము. ఎవరితోనూ తగువులాడము, వ్యర్థముగా మాట్లాడము, తిరగము-మీరు మాలో ఏ చెడును చూచి సత్సంగమునకు వెళ్లకుండా మాకు అడ్డుపడుచున్నారు? వారు మాలో ఏ చెడుతనమును చూపలేరు. వీరు నిర్వికారులుగా అగుటకు పురుషార్థము చేయుచున్నారని, వీరికి తప్పక వివాహము చేయాలని వారి మనసులో ఉండినది. కనుక ఇప్పుడు వారు నన్ను సత్సంగమునకు వెళ్లకుండా నిర్బంధించసాగారు. వారు నన్ను చాలా సార్లు గదిలో బంధించి తాళము వేశారు. చాలా సార్లు అవినాశి సుఖమునకు ఆధారమును ఎలా వదలము? మేము మాటి-మాటికి ఓం మండలి సత్సంగమునకు వెళ్లేవారము. మా మనసులో ఈ శబ్దాలు మారుమ్రోగుతూ ఉండేవి :

ఓం మండలి విధానాలు భిన్నమైనవి చెలియలారా !

మండలి మతము సాటిలేనిది

ఓం మండలి వచ్చినప్పటి నుండి

గీతా జ్ఞాన–సుగంధము వ్యాపించింది

గొప్ప విరాట పుష్పగుచ్ఛము తయారయింది, చెలియలారా

తీవ్ర వేగముతో అర్జునుల సమానమై

బ్రహ్మ జ్ఞానము ద్వారా మోహమును నిర్మూలించి

జ్ఞాన భండారులుగా కండి చెలియలారా

బ్రహ్మజ్ఞాన శంఖుధ్వని చేసి

'ఓం' అర్థమనే రథమును అధిరోహించి

మనసును వశపరచుకోండి మాతలారా

ఓ చెలియలారా........

అందువలన నేను నా తల్లిదండ్రులకు నేను అన్నము తినకుండానైనా ఉండగలను కాని జ్ఞానామృతమును గ్రోలకుండా ఉండలేను కనుక నన్ను సత్సంగానికి పోనివ్వండని చెప్పేదానిని. ఈమె తన మాట పై కదలక స్థిరముగా ఉన్నదని గమనించారు. అందువలన వారు ఒక మంత్రగాడిని పిలిపించి నా పై జాదు ప్రయోగింపబడినదని, దానిని వదలించమని అతనికి చెప్పారు, అతడు అనేక రకాల మంత్రాలను చదువుతూ బలవంతముగా నాతో ఏదో త్రాగించాడు. కాని ఈశ్వరీయ గారడి ముందు మనుష్యుల గారడి ఎంతవరకు పని చేస్తుంది? చివరికి అతడు మనసులో ఓటమి ఒప్పుకున్నాడు. ఎందుకనగా ఈమెకు ప్రభువు పై సత్యమైన ప్రీతి ఉన్నదని అర్థము చేసుకున్నాడు.

ఇప్పుడు నా లౌకిక బంధుమిత్రులకు నా పై చాలా కోపము వచ్చింది. మేము ఓంమండలి నుండి తీసుకొని వచ్చు ఈశ్వరీయ జ్ఞానమును తెలుపు వ్రాతప్రతులను అనగా వాణీలను, మురళీలను చదవకుండా చేసారు. నేను శాంతి సమాధి స్థితిలో కూర్చుంటే, అప్పుడు కూడా వారు విఘ్నములు కలిగించేవారు, నన్ను కూర్చోనిచ్చేవారు కాదు. వారు నన్ను చాలా కష్టపెట్టేవారు. కాని వారు నా పై ఎంతెంత అత్యాచారములు జరిపేవారో, అంతంతా మాకు ఇవన్నియు స్వార్థపరమైన సంబంధములా అనుభవమయ్యేది. ఇది ఎటువంటి ప్రపంచము? ఎటువంటి మనుష్యులు? ఎటువంటి సంసారము? అని అనిపించేది. వీరికి జ్ఞానామృతము ఇష్టముండదా? వీరిని విషయ వికారముల మోహిని మాయ ఇంతగా మోహితులుగా చేసిందా? అని నాలో ఆలోచనలు చెలరేగేవి.

ఓహో మాయా ! పురుషులను ఏల నాట్యము చేయిస్తున్నావు?

విషయ వికారముల బాటల్ త్రాపించి

వికారులుగా ఎందుకు చేస్తావు ?!!!!!

నీ ఉరి చాలా గట్టిది, అద్భుతమైనది

అందరితో వారి నిజ దేశమును ఏలా మరపింపజేశావు?!!!!

నీ మోహములో చిక్కించుకొని

దు:ఖపు తిరుగలిలో ఎందుకు పీడిస్తావు?

అప్పుడు నాకు శ్రీమద్భాగవతములోని గోపికల చరిత్ర గుర్తుకు వచ్చేది. ఆ కథలను నేను బాల్యము నుండి వింటూ వచ్చాను. భగవంతుని మురళి విని గోపికలు మత్తులో ఊగిపోయేవారని, పరుగెత్తి అక్కడకు చేరుకునేవారని చదివాను. కాని వారి లౌకిక బంధువులు, పురుషులు మొదలైన వారు వారిని ఆటంకపరచేవారు. అప్పుడు ఈ వృత్తాంతము చదివి గోపికలకు భగవంతుని పిల్లనగ్రోవి వినిపించి, వారి బంధువులకు పురుషులకు మొదలైనవారికి వినిపించకుండా ఉండేదా? లేక దాని రసమే తెలిసేది కాదా? అని ఆలోచించేదానిని. ఇప్పుడు నేను నా ప్రాక్టికల్ అనుభవముతో మేము జ్ఞానమురళి విని అతీంద్రియ సుఖమును పొందుకుంటున్నాము, కాని నా లౌకిక బంధువులు, సోదరుడు, మొదలైనవారు మురళి విననీయకుండా నన్ను ఆటంకపరుస్తున్నారు. కాని నేను స్వయమును చాలా భాగ్యశాలిగా, నేను అదే 'జ్ఞానగోపికను' అని భావించేదానిని. కనుక స్వయం జ్ఞానామృతమును గ్రోలనందున మా లౌకిక సంబంధీకులు మా పై చేసే అత్యాచారములను సంతోషముగా సహించేదానిని. ఆ అత్యాచారముల కథ చాలా పెద్దది.

ఒకదినము నా లౌకిక తల్లికి ఆలోచన కలిగింది. " ఈ కన్యకు వివాహము చేస్తే ఈమె మనసు సత్సంగము నుండి దూరమై ప్రాపంచిక విషయాలవైపు, ఆహారపానీయముల వైపు, వస్త్రములు ధరించు వైపు ఇతర భోగములవైపు మళ్లుతుంది" కాని నేను వికారీ వివాహమును నాశనముజేయునదిగా భావించేదానిని. కనుక నేను మా తల్లితో - " అమ్మా నేను జ్ఞానమీరాను, నావారు గిరిధర గోపాలుడు మాత్రమే. వారు తప్ప నాకు ఇతరులెవ్వరూ లేరు. నేను వారి దానినైపోయాను. నా మనసు ప్రభువుతో లగ్నమైపోయింది. ఇప్పుడు ఇతరులతో ఎలా లగ్నమవుతుంది? నేను నా మనసులో మోహనుని ప్రతిష్ఠింపజేసుకున్నాను, ఇతరులకు నా మనసులో స్థానమెక్కడున్నది?" అని అన్నాను.

నా మాటలు విని నా లౌకిక సంబంధీకులకు చాలా కోపము వచ్చింది. వారు ఒకసారి ఎలా కొట్టారంటే దానినెలా వర్ణించను? వారు - " నీవు ఎంతవరకు వివాహమునకు అంగీకరించవో అంతవరకు నిన్ను కొడ్తూనే ఉంటాము. ఇలా కొట్టి కొట్టి సమాప్తము చేస్తాము! నీ నోటితో వివాహము చేసుకుంటానని చెప్పు అని బలవంతము చేశారు.అందుకే నేను - " నేను నా మనసులోని మాటను స్పష్టముగా మీకు తెలిపాను - నేను మీరాగా అయిపోయాను, నేను గిరిధర గోపాలునిదానిగా అయిపోయాను. ఇప్పుడు నేను మీరు చెప్పే వికారీ వివాహము చేసుకోను", 'ఓంమండలి' కి వెళ్లే కన్యలమైన మేము వికారి వాసనలుగల పురుషులను వివాహము చేసుకోము అని ఈ క్రింద తెలిపిన పాట పాడేవారము : సోదరీలారా! హెచ్చరికతో బాగా వినండి

అజ్ఞాన పురుషులను వివాహమాడకండి

ఈనాటి పురుషులందరు వికారులైపోయారు

క్షణిక ప్రేమలో చిక్కుకొని నాశనము కాకండి

మధుమాంసములను తింటారు, సర్వభోగులుగా తయారయ్యారు,

అటువంటివారి ముఖము కూడా చూడకండి

చెడుసాంగత్యములో నడవడికలనే పోగొట్టుకున్నారు,

అటువంటి మనుష్యులను ఎలా నమ్మాలి

జ్ఞానమున్న పతిని చూచి వివాహమాడండి

కేవలము ధనము రూపమును చూచి, ఆశపడకండి

ఒక క్షణము కూడా స్వధర్మమును మరవని పతి కొంగు పట్టుకోండి

స్వయంవరించుట కొరకు బాగా ఆలోచించండి

సీతా సతివలె పూలమాల వేయండి

ఫలించి పువ్వును వికసించిన గులాబీ

జగత్తును ఉద్ధరించేవారిని నమ్మండి

కాని మా పవిత్రమైన మాటలు వారికి అర్థము కాలేదు. కనుకవారు ఒకరోజు నన్ను చీకటిగదిలో

బంధించారు. సంకెళ్లు కూడా వేశారు. నా చేతులపై రోకళ్లతో కొట్టారు. నాకు ఆ చీకటిగదిలో కూడా ప్రకాశము అనుభవమయింది. నాకు భోజనమిచ్చుట కూడా మానేశారు. రెండు మూడు దినముల తర్వాత నాకు ఆకలేమో వేసింది కాని ఆకలితో పాటు నాలో ప్రభువు పై లగ్నము కూడా తీవ్రతరమైంది. లోలోపల నేను ప్రభువుతో - " ఓ ప్రభూ మీరు కన్నయ్యాలాల్ కదా? కన్యలమైన మమ్ములను రక్షించుటకు ఆలస్యమెందుకు చేస్తున్నావు? మీరు మమ్ములను ఎంత కష్టపెడుతున్నారో చూడు, ఓ ప్రభూ ! నా మానమును రక్షించు, ప్రభూ! మమ్ములను ఈ వికారి సంబంధాల సంకెళ్ల నుండి విడిపించు -

ఓ ప్రభూ, ఓ ప్రభూ నా గౌరవము కాపాడు
నీ వద్ద నా మనసులోని మాటను దాచలేను గోవర్ధన గిరిధారి
నా గౌరవము కాపాడు...................
మాయ తన వలను విసిరింది, అది ఇనుప పంజరము
మనసనే పక్షి అందులో చిక్కుకున్నది, ఏడ్చుట నా భాగ్యములో వ్రాయబడింది
ఇప్పుడీ బంధనముల నుండి నీవే విడిపించు, దయా భండారా నా రోదన విను
నా గౌరవమును కాపాడు..

ఈ బంధనములో ఉన్నపుడే నేను ఒక విచిత్రమైన అనుభూతి చేయసాగాను. విరహవేదనలో మునిగిన నేను దేహమునే మరచిపోయాను. నా ముందు శ్రీ కృష్ణుడు వేణుగానము చేస్తూ కనిపించాడు. ఆ సుందరమూర్తిని చూస్తూనే తపిస్తున్న నా ఆత్మ తృప్తి చెందింది. నాకు మనసులో చాలా సంతోషము కలిగింది. సూక్ష్మముగా నాకు " ఇప్పుడిక నీ బంధనాలు తెగిపోతాయి భయపడకు. నేను సాకారములో ఉన్నాను" అనిపించింది. ఈ అనుభవముతో పాటు ఆకలిదప్పులు ఇంకనూ క్షీణించిపోయినది. నాకు అన్నీ దొరికే ఉన్నాయి, నా శరీరము మొదటే బలహీనముగా ఉండేది, నిర్బలముగా ఉండేది, కాని చాలా రోజుల వరకు ఆకలిదప్పుల వలన ఇంకా క్షీణించిపోయి ఉండినది, కాని ఈ సాక్షాత్కారము తర్వాత నాలో ఆత్మిక శక్తి విశేషంగా అనుభవమవుతూ ఉండినది. కనుక శరీర నిర్బలతలు నాకు తెలిసేవి కావు. మూడు దినముల తర్వాత గది తలుపులు తెరచి నా సంబంధీకులు నన్ను మరలా " ఇప్పుడు చెప్పు. ఏమాలోచించుకున్నావు" (వికారి) వివాహము చేసుకుంటావు కదా? నీ హఠాన్ని వదిలి పెట్టు , ఒక్కసారి నీ నోటితో " నేను ఓం మండలికి వెళ్లను, వివాహము చేసుకుంటానని చెప్పు" అని అన్నారు.  అందుకు నేను -మీరు ఏమంటున్నారు? నన్ను మీరు ఇంకా గుర్తించలేదా? నా మాట వినండి. ఈ అగ్ని చల్లారేది కాదు, ఈ అగ్ని అణిగిస్తే అణిగేది కాదు. ఒకవేళ ఈ లగ్నములో నేను శరీరమును వదులుతే ఆత్మనైన నేను ప్రభువు స్మృతిలో స్థితమై స్వర్గ ద్వారములోకి తప్పక వస్తాను. కాని మీరు ఒక పని చేయండి, నా శరీరము(శవము)ను తప్పక ఒకసారి ఓంమండలి సత్సంగ ద్వారము వద్దకు తీసుకెళ్లండి.

నా మాటలు విని వారు ఆశ్చర్యచకితులై, కొంత నిరాశ, కొంత క్రోధముతో " నీవు ఇంకా మారలేదా ! మా మాటలు వినవా ? " అని అడిగారు. అందుకు నేను - " చూడండి, నేను మీరనుకున్నంత పిరికిదానిని కాను. మేము అత్యాచారములను, హింసలను సహించే కన్యలము - మాతలము. ఒక కవి తన కవితలో వర్ణించి తెలిపిన కన్యలు, మాతలము మేమే-

ప్రతి దుఃఖమును సహించువారు, నోటితో ఒక్క మాట అయినా అననివారు
త్యాగము, సేవలలో ఈ ప్రపంచానికి భిన్నమైన వారు
భూమిలోని శౌర్యవనితలు
భారతదేశ స్త్రీలు, భారతదేశ స్త్రీలు
గంగానది వలె నిర్మలురు, యమునా నది వంటి శరీరము గలవారు
అటువంటి దేవీ దేవతలు తమ తలల పై ఇతరుల నిందలు మోశారు
అంకితమైనవారు వీరు, మరజీవ జన్మను పొందుకున్నవారు
వీరి బలిహారము పై ప్రపంచము ఓడిపోయింది
భూ దేవత వలె సహనము గలవారు ఈ భారతనారీ మణులు
వీరే భారతనారీమణులు

కనుక మీరు మా పై ఎన్ని అత్యాచారాలైనా చేసుకోండి. మాకెలాంటి చింతలేదు. మేము ఈ జ్ఞానబలముతో ప్రభువు ప్రేమ కొరకు ధైర్యము వహించుట, అత్యాచారములను సహించడము బాగా నేర్చుకునేసినాము, కాని ఈ అత్యాచారముల ఫలితమును మీరు అనుభవించకుండా చూసుకోండి. ఎందుకనగా మా రక్షకుడు స్వయం భగవంతుడు ! మీరు ప్రభువును గుర్తించుట లేదు, మమ్ములను అర్థము చేసుకొనుట లేదు. మీరు మమ్ములను కొట్టి-కొట్టి తల పై పాపభారమును కొని తెచ్చుకుంటున్నారని మాకు మీ పై జాలి కలుగుచున్నది.

వారు నన్ను మరలా గొలుసులతో బంధించారు. సుమారు రెండు మాసాలు నేను ఈ స్థితిలో ఉండినాను. తర్వాత విదేశాల నుండి మా అక్క వచ్చింది. ఆమె నా లౌకిక సంబంధీకులతో మాట్లాడి నన్ను బంధనము నుండి విడిపించినది. దీని తర్వాత కూడా చాలా కాలము వరకు వారు నా పై అత్యాచారాలు జరుపుతూనే ఉండినారు. నేను నా లౌకిక సంబంధీకులతో ఇలా చెప్పేదానిని - మీరు నా శరీరమునకు యజమానులే కావచ్చు, కాని నా ఆత్మకు యజమాని స్వయం పరమాత్మ కనుక మీరు మా శరీరాలను ఎంత సమయమైనా బంధించి ఉంచండి, కాని ఆత్మలు ఈశ్వరీయ పుత్రికలు, అవి వారికే చెందుతాయి.

కాని వారు ఈ మాటలన్నీ ఎక్కడ వింటారు? ఒకవైపేమో భారతీయులు దేవీల విగ్రహాలను తయారుచేసి వాటిని పూజిస్తారు. మరోవైపు వాటిని పూజించి నీటిలో ముంచివేస్తారు! మేము ఇదే పరిస్థితిని ప్రాక్టికల్‌గా చూశాము. ఈ జనులు పవిత్ర కన్యల, దేవీల చిత్రాలను పూజిస్తారు. మేము అలా పవిత్రముగా తయారగటకు పురుషార్థము చేస్తూ ఉంటే మా పై అత్యాచారాలు చేస్తున్నారు! అప్పుడు మా మనసులో --

శరీరము మనుష్యుని స్వంత మందిరము

అందులో అతిసుందరమైన ఆత్మ విరాజమానమై ఉన్నది

అహం(ఆత్మ) రథము పై కూర్చుని

ఈ విరాట ప్రపంచములోకి వచ్చాము

ఇచ్చట మేము ఒక వినోదమును చూశాము

ఆ వినోదమేది?

రాయి–రప్పలను పగులగొట్టి

దేవీలను తయారుచేసి అలంకరించారు

దేవతలను తయారుచేసి అలంకరించారు

రాయి –రప్పలను పగులగొట్టి

వాటి ఎదురుగా నైవేద్యము(భోగ్) పెట్టి

దేవీ –దేవతలకు చూపి

ప్రేమభావముతో దేవిని పూజిస్తారు

ప్రేమ భావముతో దేవిని పూజిస్తారు

సముద్రములోకి విసిరివేసి

మునిగిపో, మునిగిపో, మునిగిపో అని అంటారు

దేవతలను పూజించి వారి విగ్రహాలను జలములో నిమగ్నం చేయుటేకాక, మరొక కుతూహలమైన పనిని చేయుట చూచాను. వారు సన్యాసుల పాదములకు నమస్కరిస్తారు. వారి ముందు నత మస్తకులవుతారు. ఎందుకు? సన్యాసులు బ్రహ్మచర్యపాలన చేస్తారు. కన్యల ముందు తలవంచి నమస్కరిస్తారు. కాని అదే కన్యలు వివాహము చేసుకుంటారో, అపుడు పూజ్యనీయులుగా ఉండువారు, సిగ్గుతో మేలిముసుగులు ధరించి ముఖమును కప్పుకొని అందరిముందు వంగి నమస్కరిస్తారు. ఆ కన్యకు ఈ మాతకు ఏమి భేదము? కుమారి వ్రతమును వదలి కామునికి, మనసులో చోటిచ్చింది. కనుక ఈ రోజు మేము పవిత్రముగా ఉండాలనుకొని, కుమారి వ్రతమును పాలన చేయాలనుకుంటే వారు మమ్ములను తిట్టారు, కొట్టారు, ముక్కు- కోసుకొను మార్గమును అవలంబించువారు

ఇతరులను అలాగే చేయాలనుకుంటారు. అలా వీరు కూడా మమ్ములను వారివలె అపవిత్రముగా చేయాలనుకుంటారు అనగా మనుష్యులు గౌరవమునిచ్చే పవిత్రతను నష్టపరచాలనుకుంటున్నారు. అప్పుడు మేము వికారీ-వివాహముల ద్వారా జీవితాలను నాశనము చేసుకొను స్త్రీలతో ఇలా అంటున్నాము

వికారి వివాహము చేసుకుంటే సంకెళ్లలో బంధింపబడుతారు

అది నాశనము చేసే మురికిదారి.

మీరు ఆత్మిక రహదారిని మరచిపోయారు

ఈ విషయపానము ఒక శూలము

జ్ఞాన ఊయలలో ఊగినపుడు

ప్రేమ ఊయలలో ఊగుతారు.

శాంతి సమాధిలో ఊగినపుడు

నిన్ను నీవు మరచిపోతాను

నా హృదయములో నూతన సాక్షాత్కారము జరుగుతుంది.

నూతన స్వయంవర శృంగారము జరుగుతుంది.

అప్పుడు క్రొత్త కిరీటమును ధరిస్తాను.

కనులు తెరచుకుంటాయి, తెరుచుకుంటాయి,

ఇప్పుడు నీవు పంజరములో పక్షివి.

పంజరములో పక్షివి

రోజంతా నీవు ఏడుస్తూ–అరుస్తూ ఉంటావు

మేము గురుకులములో నవ్వుతూ తిరుగుతూ ఉంటాము

మేము నవ్వుతూ–తిరుగుతూ గురుకులములో ఉంటాము.

నీవు దుర్భాగ్యపు నథ్ ధరించావు

మేము సదా సౌభాగ్యవంతులుగా ఉంటాము.

కాని ఈ మాటలు కోట్లలో ఏ ఒక్కరో వింటారు. జ్ఞానామృతమును త్రాగిన మాతలు ఇప్పుడు పవిత్రత లేక బ్రహ్మచర్యపాలన చేస్తామని ప్రమాణము చేశారు ఎందుకనగా వారు జ్ఞానరసమును చవి చూచారు. కనుక వారిపుడు మానవుని ఛాలెంజి చేసి ఇలా చెప్తున్నారు.

ఆ వికారి మత్తు పానీయాలు త్రాగకండి

ఆ వికారి మత్తు పానీయాలు త్రాగకండి

మీరు జ్ఞానామృతమును త్రాగుతూ ఉండాలి,

మీరు విషయ వికారముల విషము ఎప్పుడూ త్రాగకండి

ఆత్మిక పానీయము జ్ఞానామృతమును

త్రాగుటవలన అపారమైన ఆనందము కలుగుతుంది

నందలాలునికి సమానంగా అవుతావు

కిరీటము కుండలాలు కలిగిన వాడివవుతావు.

అమృతము త్రాగి చిరంజీవిగా ఉండు,

మానస సరోవరము నుండి ప్రవహిస్తుంది,

అంతేకాక సాంగత్య దోషములోకి రాకు

విషయ వికారములకు 3 క్రోసుల దూరముగా ఉండు.

ఈ విధముగా వారి సంబంధీకుల ద్వారా అత్యాచారములను అనుభవించిన ప్రతి మాతకు కన్యకు వేరు వేరు కథలున్నాయి. కాని మాయ వారి కనులలో ఎటువంటి ధూళి చల్లిందంటే, ఈ కన్యల మాతల ఇటువంటి

జ్ఞాన నిష్ఠ స్థితిని చూచి స్వయంను సౌభాగ్యశాలురుగా తలుచుటకు బదులు వారి పై అత్యాచారములు జరిపేవారు.

ఈ విధముగా వికారి మనుష్యుల అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతూ పోయాయి. ఎవరి శరీరమునైనా బంధించినందున వారి మనసుని ఎవరైనా బంధించగలరా? బంధించలేము. కనుక మాతల కన్యల మనసును కూడా ఎవరూ బంధించలేరు. బుద్ధుని అనగా గౌతముని అతని తండ్రి, రాజ మాహళ్లలో బంధించుటకు ప్రయత్నించాడు. అయితే దాని పరిణామమేమయింది? గౌతముడు ఇల్లువదలి పారిపోయాడు. దయానందుని లేక మూల శంకరుని ఇంటి హద్దులలోనే ఉంచుటకు అతని తండ్రి ప్రయత్నించాడు, కాని జ్ఞానపిపాస కలిగిన దయానందుని, ఆ పిపాసను తీర్చుకోకుండా అతని తండ్రి ఆపగలిగాడా? శంకరాచార్యుల తల్లి వారిని అనేకసార్లు ఇంటిలో ఉంచుటకు అనగా వైవాహిక జీవితము గడుపుట కొరకు అతనిని తయారు చేయడానికి ప్రయత్నించింది. కాని అతడు నదిలో మొసలి పట్టుకున్నదను నెపముతో, ఇల్లు వదలుటకు తల్లి నుండి అనుమతి పొందుకున్నాడు. గోవింద సింగ్ వారి పిల్లలను జీవ సమాధి చేస్తామని భయపెట్టి ధర్మమును మార్చుకోమన్నారు. వారేమైనా తమ ధర్మమార్గము నుండి లేశమైనా కదిలారా? లేదు. అత్యాచారమును సహించేకొలది వారి ధర్మనిష్ఠ పెరుగుతూ పోయింది.

అదే విధముగా ఇప్పుడే కన్యలు-మాతల పై ఏ అత్యాచారములైతే జరిగాయో దాని పరిణామముగా వారికి వారి సంబంధీలకు పై గల మోహము తెగిపోయింది, వారి పై ప్రేమలోని బోలుతనము, వారి స్వార్థమును బాగా అర్థము చేసుకున్నారు. పతి ద్వారా లభించిన అసహనీయ బాధల ద్వారా పత్ని మనసులో - ఓహో! ఏ పతినైతే పరమేశ్వరుడని, గురువని భావిస్తూ వచ్చానో అదంతా కేవలము వారి కామవాసన కొరకే నన్ను ప్రేమిస్తూ వచ్చాడు. ఈ పతికి కూడా నా పై సత్యమైన ప్రేమ లేదు. నన్ను విషయ వికారాలకై ఒక ఆటబొమ్మగా భావించే తన ఇంటికి తెచ్చుకున్నాడు. అందుకే ఈ రోజు అతని కామవాసన తృప్తి చెందనందున నన్నింత కష్టపెడుతున్నాడు. ఇవన్నియు అసత్య సంబంధాలు! నేను సినిమాకెళ్లి, ఇతని కామవికార ఆకలిని తీరుస్తే, ఇతని పశువృత్తిని తీరుస్తే, అతని మాట ప్రకారము మాంసము భుజించి, మద్యము త్రాగుతూ ఉంటే అతని ఇంటిలో ఉండవచ్చు, కాని నేను మంచి మార్గములో నడుచుకొని ప్రభువు ఆజ్ఞ పాటిస్తే ఇతను, నాకు శత్రువుగా అవుతాడు. నన్ను అతడు జ్ఞానామృతమును త్రాగుటకు సత్సంగమునకు కూడా పోనివ్వడు. అందుకు కూడా వీరు ఆటంకము కలిగించి తమ స్వార్థమును ఋజువు చేసుకుంటున్నారు. ఆఖరుకు నా తల్లిదండ్రులు కూడా లౌకిక మర్యాదల సంకెళ్లలో చిక్కుకొన్నందున, నా కొరకు ఏమియు చేయలేని అసమర్థులై ఉన్నారు. అరే రే ధర్మ పెద్దలు ఎవరైతే గ్రంథాల నుండి మీరాబాయి, శీతలాదేవి, సరస్వతి మొదలైన కథలు చదివి వినిపించి బ్రహ్మచర్య గుణమును ఎడతెగకుండా పొగిడేవారో ఈ రోజు బంధుమిత్రులు సోదరుల ముందు ఆ పండితులు ఒక మాట కూడా మాట్లాడరు. ఆ కథల నుండి ఒక శబ్ధము పలుకుటకు కూడా వారి నాలుక కదలదు. దీనికి బదులు సమాజములోకి భ్రష్టాచార తత్వాలకు వారు కూడా సాథీలుగా అయిపోయారు! సరే అంతా మంచిదే. ఈ రోజు మా కనులు తెరవబడ్డాయి. ఈ అత్యాచారము, కష్టాల వలన మాకు నిజానికి లాభమే జరిగింది. అదెలాగంటే దీని వలన మా రక్తసంబంధీకుల, బంధువుల నిజస్వరూపమును బాగా తెలుసుకోగలిగాము. ఓ ప్రభూ! మీరొక్కరే మా సత్యమైన ఆధారము. ఈ ప్రపంచములో మాకు మీరు తప్ప వేరెవ్వరు లేరు. మా ప్రాణము పోయినా మేము మా ధర్మమైన పవిత్రతను వదలిపెట్టము". కనుక తమ అనాగరిక, పశు వ్యవహారము వలన జనులు కన్యల- మాతలను ఇంకను దృఢప్రతిజ్ఞ చేయువారిగా చేసేశారు. వారు వారి పట్ల స్నేహపూర్వకముగా మాట్లాడి, వారి మాటలు విని ఉంటే ఇంత దూరము వచ్చేది కాదు. కాని ఇప్పుడు రెండు వైపుల నుండి మానసిక సంబంధము తెగిపోయింది, ఏ స్త్రీనైతే నేను విషయవాసనల సుఖము కొరకు తెచ్చుకున్నానో, ఇప్పుడు నాకు ఆ సుఖము లభించదని తెలుసుకున్నపుడు ఆ పతి చాలా అనాగరికముగా తన పత్నిని ఇంటి నుండి తరిమేశాడు, ఇక తల్లిదండ్రులు తమ కూతుర్లు లేక కోడళ్లు విషయ వికారములను అసహ్యించుకుంటున్నారని గమనించారో, వారు పంచాయితివారి ఒత్తిళ్లవలన, లేక లౌకిక మర్యాదల వలన, భయపడుట వలన వారు కూడా, వారిని వదిలి రావలసి వచ్చింది. చివరికి పరమపిత పరమాత్మ ఒక్కరే అందరికి రక్షకులు ఆధారమయ్యారు, ఆ సమర్థులే వారిని కాపాడారు, వారికి స్వాంతన కలిగించారు. ఆధారము లేనివారికి ఆశ్రయము, అభయమిచ్చారు. ఈ ప్రపంచములో దిక్కులేనివారికి దేవుడే

దిక్కు అను సామెత కూడా ఉంది. అప్పుడా సమయములో ఆ కన్యల - మాతల మనసులో ఈ పాట పలికింది -

ఇల్లు వాకిలి వదలి ఎక్కడకు పోయిందని అందరూ అడుగుతారు

ఈ ధనము, ఈ గౌరవము, ఈ ప్రేమను వదలి

ప్రపంచములోని వారు వేసే ఈ ప్రశ్నకు మేము జవాబిస్తున్నాము–

మేము ప్రభువు పిల్లలము, మేము మా ఇంటికి వెళ్తున్నాము,

ఈ నాలుగుదినాల ప్రపంచములో మా మనసు తగుల్కోదు

పగిలి ముక్కలైన జీవితములో చివరకేమి లభిస్తుంది,

నవ్వుతూ నవ్వుతూ సంతోషములో తేలుతూ మేము పాడుచున్నాము

ప్రభువు పిల్లలము, మేము మా ఇంటికి వెళ్తున్నాము

దారిలో పరచి ఉన్న ముళ్ల పై మేము నడిచినపుడు, అవి పుష్పాలుగా మారిపోయాయి

కల్మమంతా విడిపోయి ఉండినాము, ఇప్పుడు వారిని పొందుకుంటున్నాము

మేము ప్రభువు పిల్లలము, ప్రభువు ఇంటికి వెళ్తున్నాము.

## లాఖా భవనమును దహించుట

ఇన్ని అత్యాచారములు జరిపినా, జనులు వదిలి పెట్టలేదు. క్రోధము ఎటువంటి అగ్ని అనగా అది ప్రజ్వరిల్లినప్పుడు తమకు సుఖమునిచ్చే సంపదను, సంస్థలను కూడా కాల్చివేయుటకు వెనుకాడదు. ఈ కన్యలు, మాతలు సత్సంగమునకు వెళ్లకుండా ఉండరని గమనించినప్పుడు వారు ఏ భవనములోకి వెళ్లి జ్ఞానామృతమును త్రాగుచున్నారో, ఆ భవనమునే బూడిద చేయాలని జనులు ఆలోచించారు. వారు ఆ భవనమును ఆక్రమించారు. ఆ గుంపులో చాలా పోగురుబోతులుండినారు. వారు ఆ భవనమును నలువైపులా చుట్టుముట్టి, కిటికీలు, వాకిళ్లు మొదలైనవి పగులగొట్టసాగారు. వారు లోపలకు దూసుకొని వచ్చుటకు కూడా ప్రయత్నించారు. కాని శివుని శక్తిసైన్యము నిలబడి ఒక్కరిని కూడా లోపలకు పోనీయకుండా అడ్డుకున్నారు. వారు భవనానికి నిప్పు అంటించారు. క్రోధవశమైన వారి బుద్ధి ఎంత మరణించిందంటే, " అరే ! మా కన్యలు, మాతలు, కూతుర్లు, కోడళ్లు భవనము లోపల ఉన్నారే, భవనానికి అగ్ని తగులుకుంటే వారు కాలిపోతారే అన్న నిజము కూడా బుద్ధికి తోచలేదు. ఏ ముఖీలైతే జనులను రెచ్చగొట్టారో వారు ఆ ఉపద్రవాలను అదుపు చేయలేకపోయారు, దాని పరిణామము గురించి కూడా ఆలోచించలేకపోయారు. కాని విధి ఎట్లున్నదనగా ఇది చూచిన ఎవరో ఒక వ్యక్తి పోలీసులకు ఫోన్‌లో తెలిపారు. పోలీసులు వచ్చి అందరినీ తరిమేశారు. అగ్ని మాపకదళము వచ్చి అగ్నిని ఆర్పివేశారు. ప్రభువు ఎవరికి రక్షకులుగా ఉంటారో వారినెవ్వరూ చంపలేరు. ఈ ప్రపంచములో వంద మంది శత్రువులుండినా వారి తలవెంట్రుకను కూడా తగలలేరు. లోకులు వేలాది ప్రయత్నములు చేసినా వారికి ఏ నష్టము కలిగించలేకపోయారు. లాఖాభవనమును కాల్చే వృత్తాంతము మహాభారత గ్రంథములో కౌరవులు లక్క భవనమును కాల్చివేసినట్లు వర్ణించారు. ఆంటీ ఓంమండలివారు ఉపద్రవములు చేసినందుకు కారణము ఈ పాటకు సరిపోతుంది.

దేహాభిమానులు ఎటువంటి కష్టముల పాలయ్యారని ఆశ్చర్యము

తమ స్వధర్మమును మరచి మాయావి చక్రములో చిక్కుకుంటారు

ఈ మాయా మోహము చాలా ప్రబలమైనది, మోహ సంకెళ్లలో బంధీలుగా ఉన్నారు

స్వధర్మమును మరచి అమూల్యమైన జన్మను ఈ రీతిగా పోగొట్టుకున్నారు

ప్రకృతికి మాలికులై, విషయ వికారాలకు బానిసలైపోయారు

విచిత్రమైన తమాషా విచిత్రమైన లీల పురుషుని ప్రకృతి ఆడిస్తున్నది

దేహీ –అభిమానమునకు వీడ్కోలునిచ్చి దేహాభిమానములో ఆడుకుంటున్నారు

వికారములను ఇచ్చి–పుచ్చుకొను వ్యాపారములో

ఆత్మహత్యతో మరణించి ఉన్నారు,

బాహర్ముఖత ఎంత మూర్ఖమైనదో

ఆ ప్రభువు మనకు తెలిపిస్తున్నారు

ఇన్ని ఘటనలు జరిగినను బాబా సదా నిశ్చింత స్థితిలో స్థిరముగా సాక్షి స్థితిలో ఉండేవారు. "మనము పరమపిత పరమాత్ముని సేవకులము, వారే అన్ని పరిస్థితులను సరి చేస్తారు. ధర్మమార్గములో ఈ పరీక్షలు తప్పక వస్తాయి, కాని సత్యమైన నావ ఊగుతుంది కాని మునగదు(సచ్ కీ బేడీ డోలతీ హై, డూబ్‌తీ నహీ హై) అనే నిశ్చయములో ఉండాలి" అని బాబా పిల్లలకు చెప్పేవారు. బాబాగారి ఈ శాంత, నిశ్చింత జీవితము ద్వారా ప్రేరితులై సత్యత ఆధారంపై స్థిరముగా ఉండి ఇతర మాతలు, సోదరీలు, సోదరులు కూడా ఈశ్వరీయ మస్తీలో ఆనందముగా ఉండేవారు. వారు సాక్షిగా ఉండి ఈ నాటకమును చూస్తూ ఉండినారు. జనులు లఖీరాజు భవనము పై రాళ్లు రువ్వారు, అద్దాలు పగలగొట్టారు, ద్వార బంధనములను పెకిళించి వేశారు, చాలా గలాటాలు కూడా చేశారు. కాని మాతలు, సోదరీలు భయపడలేదు, పైగా ఈ సంఘటనల ఫలితముగా వారికి ఈ ప్రపంచము పై ఉన్న కొద్దో గొప్పో అనురాగము కూడా తొలుగుతూ పోయింది. ఈ నిరంకుశత్వమును చూచి ఈ జనుల వలన మేము మా ధారణలలో ఇంకా ముందుకు వెళ్ళాము, లోకమర్యాదలను, భయమును జయించుటకు మాకు ప్రాక్టికల్ శిక్షణ లభిస్తూ ఉన్నదని వారు ఇంకా సంతోషించారు. అంతేకాక లోకులలో కలిగిన అశాంతి స్థితిని చూసి వారి హృదయాలలో కరుణ కూడా జాగృతమైంది. ఆ కరుణ ప్రవాహములో వారి హృదయాంతరాళము నుండి ఈ స్వరాలు వెలువడినాయి.

వినండి వినండి ఓ భారతీయులారా !

మీ పై మీరు దయ చూపుకోండి

పరమపితను గుర్తించండి, సత్యమైన వారసులుగా కండి

అశ్రద్ధను, అమాయకత్వమును వదలండి

మనిషి మాట్లాడే, నడిచే(చైతన్య) మందిరము

వ్యర్థముగా, కామీ కోతులుగా ఎందుకవుతారు

మిమ్ములను మీరు నష్టపరచుకోకండి

ఆత్మఘాతకులుగా ఎందుకవుతారు

బ్రహ్మ జ్ఞానమునెందుకు తీసుకోరు

యోగులుగా కండి. ఈ ప్రపంచమొక నాటకరంగం

దేహాభిమానము ఉంచుకోకండి

దేహీ అభిమానులుగా నిత్యము కండి

నడుస్తూ- తిరుగుతూ ధ్యానులుగా కండి.

## <u>ఓంనివాస్ బయట పికెటింగ్</u>:-

తర్వాత కన్యలు, మాతలు, సోదరులందరు లఖీ భవనము నుండి ఓంనివాస్ అను భవనములోకి వెళ్లిపోయారు. ఓంమండలివారి సత్సంగము మొదలైన కార్యములన్నియు అక్కడ జరుగుచుండేవి. బాలబాలికలకు కూడా లౌకిక, అలౌకిక శిక్షణలు అక్కడే లభించసాగాయి. ఇప్పుడు యాంటీ ఓంమండలివారు ఓంనివాస్‌కు బయట ఆందోళనను ప్రారంభించారు. బ్రహ్మాకుమారి శాంతమణిగారు ఈ విషయమును గురించి(లక్నోలో ఈశ్వరీయ విశ్వవిద్యాలయమునకు ఇన్‌ఛార్జిగా, శాంతివనము ఇన్‌ఛార్జిగా ఉండేవారు) ఇలా తెలిపారు. వర్తమానము వారు అవ్యక్తమయ్యారు.

ఒకరోజు తెల్లవారుఝామున 5-30 గంటలకు ఓంనివాస్‌లో నివసించే చిన్న చిన్న కన్యలు కూడా యూనిఫామ్ ధరించి తమ టీచర్లతో బస్సులో తిరుగుటకు వెళ్లారు. అప్పుడు చాలా నిశ్శబ్ధముగా ఉండినది. కొంత సేపటికి పంచాయితిలోని నాయకులు (గ్రామ పెత్తందారులు)తో పాటు ఇతర ఆందోళనకారులు కలిసి పికెటింగ్ చేయుటకు వచ్చారు. అందులో కొంతమంది మహిళలు కూడా ఉన్నారు. వారు ఓంనివాస్‌ను నలువైపులా చుట్టుముట్టి ముఖద్వారమునకు అడ్డముగా పది పదిహేను మంది పడుకున్నారు. ఉదయము ఏడు గంటలకు కన్యలు, మాతలు, సోదరులు జ్ఞానామృతమును త్రాగుటకై వచ్చినపుడు ఆందోళనకారులు వారిని లోపలికి పోకుండా అడ్డుకున్నారు. ఇది చూచి వారు కూడా ఒకవైపు లైనులో శాంతిపూర్వకముగా నిలబడిపోయారు. ఇంతలో ఓంనివాస్ నుండి బయట తిరుగుటకు వెళ్లిన చిన్న చిన్న కన్యలు కూడా వచ్చేశారు. వారు అకస్మాత్తుగా జరుగుతున్న పికెటింగ్‌ను చూశారు. వారు కూడా జ్ఞానామృతమును త్రాగుటకు వచ్చి లైనులో నిలబడి ఉన్న సోదరీ సోదరులతో పాటు నిలబడిపోయారు. ఒకవైపు లైనులో కామవికారము కొరకు ఆగ్రహించిన బాహుబలము గల ఆందోళనకారులు మరొకవైపు వారి ముందే మరో లైనులో ధర్మము, పవిత్రత, గీతా జ్ఞానము ఆధారముపై జీవించే అహింసక మాతలు, సోదరులు, బంధువులు. మరొక విధంగా చెప్పాలంటే ఒకవైపు అన్యాయకారులు, ధర్మవిముఖులు, ఈశ్వరవిముఖులు, కౌరవసేన లేక అసురసేన. రెండోవైపు పాండవ సైన్యము లేక శివశక్తి సైన్యము నిలబడి ఉండినది. కౌరవ సైన్యము చక్రవ్యూహమును రచించి ఉండినది. వారు సంఖ్యలో కూడా చాలా ఎక్కువమంది. వారికి పోలిస్తే రెండవ వైపు గల పాండవ సంఖ్య చాలా తక్కువ అనగా 5 మంది అనగా శక్తిదళములో లెక్కించదగ్గ కన్యలు, మాతలు కొంతమంది మాత్రమే ఉండినారు. ఓంనివాస్‌లో లోపల కూర్చొని ఉన్న కొంతమంది మాతలు, కన్యలు ఈ విధముగా పాడుతూ ఉండినారు.

ఓ బాబూ ఏ దేశమునుండి వచ్చాము, ఏ దేశానికి పోవాలి !

ఏ దేశానికి పోవాలి ఏ దేశమునుండి వచ్చాము

బాల్యము, యవ్వనము, వృద్ధాప్యము ఆయువు తరవాత ఎక్కడికి పోవాలి

ఓ బాబూ ఎక్కడకు వెళ్లాలి, ఎక్కడి నుండి వచ్చావు

నిల్చొని ఏమి ఆలోచిస్తున్నావు, సత్యము కొద్దిగా కూడా తెలుసుకోలేదు

బాబూ ఎక్కడి నుండి వచ్చావు ఎక్కడకు పోవాలి

నేను సేఠును, స్వామిని అను అహంకారములో ఉన్నావు, ఓం అర్థాన్ని తెలుసుకోలేదు

ప్రభువు లేకపోతే మార్గము ఎప్పటికి గోచరించదు, అర్థము చేసుకొని అడుగు వేయి

శుభప్రదమైన సమయము గడచిపోతున్నది, ఓ బాబూ ఏ దేశానికి వెళ్లాలి

హంసో సోహం అను అనాది పాట సదా మ్రోగుతూ ఉంది

కొంతమంది తెలివిగల వారు మాత్రమే అర్థము చేసుకుంటారు

శరీరమును వదిలితే ప్రభువు లభించరు, జనన మరణ చక్రములో నలుగుట

వృధాగా ఈ జన్మను పోగొట్టుకొనుట

జీవించి ఉండే మరజీవులై అన్ని నెపాలు వదిలేయి

'నేను ఆత్మను' అని నిశ్చయము చేసుకొని ప్రభువుతో యోగము జోడించు

తరగని ఖజానాను పొందుకో

ఓ మూర్ఖ మనసా అన్ని సాకులు వదలి ఆలోచించు, ఆలోచించు

ఇప్పుడీ ప్రపంచము ఉండబోదు

ఇప్పుడు పట్టణమంతా ఈ రోజు ఎవరు గెలుస్తారో, ఏ నిర్ణయము జరుగుతుందో చూడాలనే విషయమే చర్చనీయాంశముగా ఉండినది. ఇంటింటిలో ఓంనివాస్‌లో పికెటింగ్ జరుగుతున్నదనే విషయంపై చర్చ జరుగుతూ

ఉన్నందున వారి వారి ఇళ్లలో పది పన్నెండు తాళాలతో బంధింపబడి ఉన్న కన్యలు, మాతలు కూడా ఈ ఉదంతము విని ఏదో ఒక యుక్తితో ఓంనివాస్‌కు వచ్చేశారు. వారిలో ఒక కన్య పేరు గోపి. ఆమె పట్టణములో చాలా ప్రసిద్ధి చెందిన చౌదరీ మనుమరాలు. ఆ చౌదరి లేక సేఠ్‌గారు "నేను నా కుమార్తెలను, కోడళ్లను ఇంటిలోనే బంధించి ఉంచాను" అని చాలా గర్వముగా అందరికి చెప్పుకుంటూ ఉండినారు. ఆ సేఠ్‌గారికి తన మనుమరాళ్లను పదమూడు తాళాలున్న గదిలో బంధించి ఉంచానని, లక్ష ప్రయత్నాలు చేసినా బయటకు రాలేరని చాలా గర్వముండేది. ఆ సేఠ్‌గారు ఈ పికెటింగ్ కార్యక్రమములో కూడా ఒక నాయకుడిగా ఉండినాడు. అకస్మాత్తుగా అతని మనుమరాలు కూడా అక్కడ పాండవసేనలో ఒకరిగా కనిపించేసరికి అతనికి చాలా ఆశ్చర్యమే కాక సంతాపము కూడా కలిగింది. ఈ సేఠ్ యాంటీ ఓంమండలికి చాలా ధనము కూడా ఇచ్చేవాడు. ఈ విషయము ఇంతకు ముందు కూడా తెలుపబడింది.

ఇటువైపు ఆందోళనకారులు అప్పుడప్పుడు సోడాలు, టీలు త్రాగుతూ అప్పుడప్పుడు ఇంకేదైనా తీసుకుంటూ ఉండినారు, వారు ఈ కన్యలకు కూడా తెచ్చి ఇవ్వబోయారు. ముందు వరుసలో చిన్న చిన్న కన్యలు అందులో చాలా మంది 12 సంవత్సరాల వయస్సు కంటే చిన్నవారు, ఆ వికారీ మనుష్యుల చేతినుండి తీసుకొనుటకు అంగీకరించలేదు. ఈ విధముగా నిల్చొని నిల్చొని పగలంతా గడిచిపోయింది. కాని వారు ఏ మాత్రము కదలలేదు. పికెటింగ్ చేయువారు ఆ కన్యలతో "మీరు భలే లోపలికి వెళ్లండి" అని చెప్పారు. కాని వారు అందరిని లోపలికి పంపితే మేము కూడా లోపలికి వెళ్తాము, లేకుంటే మేము కూడా ఆకలి దప్పులతో ఈ ఎండలో నిలబడే ఉంటాము, అలసిపోయి క్రింద పడిపోయినా ధర్మమును వదలిపెట్టము అని చెప్పారు. చివరకు పికెటింగ్ చేయువారు ఈ పికెటింగ్ ఎలాంటి ప్రభావము చూపడములేదని వారి అభిప్రాయము పై స్థిరముగా ఉన్నారని గ్రహించారు. పాపం ఆందోళనకారులు అక్కడనే ఎంతసేపని కూర్చుంటారు! మెల్లమెల్లగా వారి సంఖ్య తక్కువవుతూ పోయింది. చివరికి వారి డేరాను ఎత్తివేశారు. ధర్మపరాయణులైన పాండవ సైన్యము విజయము పొందుకున్నారు ఎందుకనగా ఏ వైపు శ్రీహరి అనగా పరమపిత పరమాత్మ ఉంటారో ఆ వైపు విజయము నిశ్చితమై ఉండనే ఉంటుంది.

రెండవరోజు కూడా వారు మరలా ధర్నా మొదలుపెట్టారు. ఏమి జరిగినా ఈ రోజు వారిని లోనికి వెళ్లనీయరాదని మనస్సులో దృఢనిశ్చయము చేసుకున్నారు. కనుక ఆ రోజు పట్టణములోని వేలాదిమంది ఈ దృశ్యమును చూచుటకు అక్కడకు వచ్చి చేరారు. ఒకవైపు ఆందోళనకారులు, మరోవైపు శ్వేత వస్త్రధారులైన పాండవులు, శివశక్తి సైన్యము నిల్చుకున్నారు. కాని ఆ రోజు కూడా ఏమియూ జరగలేదు. చివరికి ఆ రోజు కూడా సాయంకాలము 7 గంటల వరకు నిలబడి వాపసు వెళ్లిపోయారు. మూడవరోజు వారు కొంతమంది గూండాలను కూడా వెంట తీసుకొని వచ్చారు, ఈ సారి సింధ్ పట్టణ ప్రభుత్వము (కలెక్టరు) కల్పించుకొని ధర్నాను ఆపు చేయించారు. చాలా మంది తెలివిగల వారు కూడా ఈ పంచాయితీ నాయకులు చేసిన ఈ పని మంచిది కాదని, వారు అనవసరంగా చిన్న చిన్న కన్యలను బాధించుచున్నారని అనసాగారు. కొంతమంది పేరుప్రతిష్టలు కలవారు వార్తా పత్రికలలో యాంటి ఓంమండలి వారు చేసినది మంచి పని కాదని, సత్సంగము జరుపుకోకుండా నిలిపేసారని వారికి విరుద్ధముగా కూడా వ్రాసారు.

జిల్లా మెజిస్ట్రేటుగారు సెక్షన్ 112, సెక్షన్ 107 ప్రకారము ఆందోళనకారులకు విరుద్ధముగా నోటీసులు జారీ చేశారు. కాని ఇదే సెక్షన్లను అనుసరించి ఓంమండలిలోని 5 మంది వ్యక్తులకు కూడా నోటీసులిచ్చారు. ఈ ఐదుగురి వ్యక్తులలో దాదా కూడా ఒకరు. శాంతిని భంగపరచారని ఆ అయిదుగురికి విరుద్ధముగా ఆరోపించబడింది. ఎటువంటి అన్యాయమో చూడండి! ఈ ఉద్యమాలన్నీ చేపట్టింది యాంటీ ఓంమండలివారు. ఇంటిని ధ్వంసము చేసింది కూడా వారే. అంతేకాక ఊరేగింపు లేవదీసి రాళ్లు రువ్వింది కూడా వారే. కనుక శాంతిని భంగపరచిన అపరాధము చేసినందుకు వారు దండనార్హులు. ఇది న్యాయసమ్మతమైన విషయము. కాని ఎవరికి విరుద్ధముగా ఇదంతా చేశారో, ఎవరికి హాని కలుగజేశారో వారికి విరుద్ధముగా నోటీసులివ్వడం ఎంత అన్యాయం! కనుక ఓంమండలి వారు వెంటనే ఈ కేసును హైకోర్టులో దాఖలు చేశారు. హైకోర్టులో జుడిషియల్ కమీషనర్, మరొక న్యాయాధీశులు, జిల్లా మెజిస్ట్రేటు ద్వారా చేయబడిన విచారమును నిశితంగా

సమీక్షించి కలెక్టరును తప్పుపట్టారు. ఈ వ్యవహారములో జిల్లా కలెక్టరు చట్టమును తప్పు మార్గములో ప్రయోగించారని అన్నారు. ఎందుకనగా వాస్తవానికి ఓంమండలి వారు శాంతిపూర్వకముగా ధార్మిక అభిప్రాయముల అనుసారము పని చేస్తూ ఉండినారు. శాంతిని భంగపరచిన వారు ఇతరులు. అంతేకాక గౌరవనీయులైన న్యాయాధీశులు ఇది కూడా వ్రాతలో తెలిపారు - ఈ విషయములో చేసిన విధంగానే జిల్లా మెజిస్ట్రేటు గారు ఇక మీదట కూడా చేస్తే పాతకాలపు ఛాందస పండితులు, అవకాశవాదులు సమాజ ఉద్ధారకులకు ఆటంకముగా తయారవుతారు. కనుక ఓంమండలి వారి అపరాధమేమియూ లేదు. వారిపై అనుచితమైన, హానికరమైన వ్యవహారము జరిగినదని వివరంగా వ్రాసారు. (హైకోర్టు జుడిషియల్ కమీషనర్ గార్ఫ్ డేవిడ్, మరొక జడ్జి ఐరిక్ బాబ్స్టన్ ఈ నిర్ణయాన్ని 21 నవంబరు 1938 సంవత్సరములో వినిపించారు, పికెటింగ్ జరిగిన తేది 07-08-1938).

## విఘ్నవినాశకులైన ప్రభువు విఘ్నములనెలా దాటించారు?

ఇప్పుడు శాంతి వాతావరణమును నెలకొల్పుటకు పితాశ్రీ లేక బ్రహ్మబాబా తరచుగా కరాచీలో నివసించసాగారు. ఎవరైతే వారి మాతా - పితలు లేక గార్డియన్ వద్ద నుండి అనుమతి పత్రము తెచ్చుకుంటారో వారు మాత్రము కరాచీకి రాగలరని ఓంమండలి అందరికి స్పష్టముగా తెలియజేసింది. కనుక ఏ మాతలకు, సోదరీలకు వారి కుటుంబసభ్యుల నుండి అనుమతి పత్రము లభించిందో వారు కూడా కరాచీలో నివసించసాగారు.

ఇప్పుడు కరాచీలో ఓంబాబా అందరూ నివసించుటకు ఏర్పాట్లు చేశారు. అచ్చట ఛావనీలో శాంతి వాతావరణములో 5 మంచి మంచి బంగళాలు ఏర్పాటు చేయబడ్డాయి. అందులో ఒకటి 'ఓంనివాస్' రెండవది 'బేబి నివాస్(బేబి భవన్)' మూడవది 'బాలుర నివాస్(బాయ్స్ భవన్)' నాల్గవది 'ప్రేమ భవనము' ఐదవది 'రాధా భవనము' అని పిలువబడేవి. చాలా చిన్న వయస్సుగల పిల్లలను బేబి నివాస్‌లో ఉంచి లౌకిక విద్యతోపాటు ఈశ్వరీయ జ్ఞానము కూడా సులభపద్ధతిలో ఇచ్చేవారు. పురుషులు, స్త్రీలు నివసించుటకు వేరు వేరు భవనాలలో ఏర్పాట్లు చేయబడ్డాయి.

**<u>కరాచీలో ఓంమండలి ప్రభావము</u>** :-

కరాచీలో కూడా దినచర్య మునుపటి వలననే నడుస్తూ ఉండేది. అప్పటివలె ప్రాతఃకాలములో 3-30 గంటలకు నిదుర మేల్కొనుట, అప్పటివలనే శాంతి సమాధిలో కూర్చొనుట, జ్ఞాన మురళి వినుట మొదలైన కార్యక్రమాలు జరుగుతూ ఉండేవి. ఒక రోజు చాలా మంది కన్యలు మొదలైనవారు బస్సులో ప్రయాణించునపుడు దారిలో ఒక దుర్ఘటన జరిగింది. బస్సు పల్టీ కొట్టింది. చాలా మందికి దెబ్బలు తగిలాయి. కొంతమందికి గాయముల నుండి రక్తము కూడా వచ్చింది. అక్కడున్న కొంతమంది ఈ దృశ్యము చూశారు, కాని అంతమందిలో చిన్న చిన్న కన్యలు కూడా ఏడ్వకుండా ఉండుట అందరిని ఆశ్చర్యపరచింది. ఎవరి ముఖములో కూడా దుఃఖ చిహ్నములు కనిపించలేదు. బస్సులో ఇంకెవరైనా ఉండివుంటే అరుపులు, ఏడ్పులతో వాతావరణమంతా భయభీతమైపోయేది. కాని ఇచ్చట అందరూ - 'నేను ఆత్మను, శాంతి స్వరూపమును' అని అంటూ ఉండినారు. అందరిని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అచ్చట అందరికి కట్లుకట్టినారు. ఎక్కువగా దెబ్బలు తగిలిన వారిని ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లు, నర్సులు మొదలైనవారంతా కన్యల మానసిక స్థితిని చూచి ఆశ్చర్యచకితులయ్యారు ఎందుకనగా వారు కొద్దిగా కూడా ఏడ్వలేదు, దుఃఖపడలేదు.

బాబాకు సమాచారమందించుటకు ఒక కన్య వెళ్లింది. సమాచారము విన్నపుడు కూడా బాబా ముఖములో చింత లేక దుఃఖ చిహ్నములు ఏమాత్రము కనిపించలేదు. అంతా విన్న బాబా డ్రామాలో ఏమున్నదో అది జరిగింది. పద నేను ఆసుపత్రికి వస్తున్నాను అని అన్నారు. మొదట బాబా దుర్ఘటన జరిగిన స్థలము వద్దకు వెళ్లారు. తరువాత ఆసుపత్రికి చేరుకున్నారు. చిరునవ్వుతో, మధుర దృష్టితో, మధుర వచనాలతో వారు అందరిని సంతోషపరిచారు. అందరూ శాంతిపూర్వకముగా, సహనముతో, ఆత్మిక స్థితిలో ఉండుట బాబా గమనించారు. ఈ సమాచారము వార్తాపత్రికలలో కూడా ప్రచురింపబడింది. జనులు కూడా ఈ విషయమును వింతగా

చర్చించారు - చిన్న చిన్న పిల్లలు కూడా ఆత్మిక స్థితిలో స్థితమై సహనముతో ఉన్నారు అనగా వీరి ధారణ చాలా ఉన్నతమైనదని అందరికి తెలిసింది.

ఇప్పుడు బాబా హైదరాబాదులో నివసించసాగారు. జ్ఞానపిపాసతో ఉన్న మాతలు, కన్యలు బాబా నుండి దూరముగా ఉండుట సహించలేకపోయారు. వారు జ్ఞానమును, జ్ఞానదాతను గుర్తు చేసుకొని విలపిస్తూ ఉండినారు. ఇంటివారి బంధనలలో బంధింపబడిన శ్రీమత్ భాగవతములో ప్రసిద్ధి చెందిన గోపగోపికల వలె పరస్పరము కలుసుకున్నప్పుడు పరమపిత పరమాత్మ కొరకు, జ్ఞానామృతము కొరకు విరహ వేదనకు గురి అయ్యారు. వారు రోదిస్తూ - రోదిస్తూ ఒకరోజు ఒకరు “ఓ జమునా, ఓ యశోదా, ఓ రాధా నా ఘనశ్యాముడెక్కడకు వెళ్లాడో చెప్పవా? ఓ సఖీ నేనెక్కడ వెతకాలి, ఎక్కడ వెతకాలి. నా ఘనశ్యాముడు ఎక్కడకు వెళ్లాడు! ఓ తల్లీ, ఓం రాధా నా తండ్రి ఎక్కడకు వెళ్లాడో తెలుసా. ఒకరోజు 15 మంది కన్యలు కలుసుకొని తమ బంధనాలను తెంచుకొని కరాచీకి చేరుకున్నారు. ఆ సమయములో వారి మనస్సులో పవిత్రతకు సంబంధించిన ఈ పాఠము మెదులుతూ ఉండవచ్చు.

మేము నూతన యవ్వనములో ఉన్న భిన్నమైన బ్రహ్మచారీ కన్యలము

నిర్లక్ష్య బాల్యమునకు భిన్నముగా ఉన్న బ్రహ్మచారీ కన్యలము

మాకు కామము లేదు, క్రోధము లేదు, మేము సరళ – సహజ నషాలో ఉన్నాము

మాకు లోభము లేదు, ఎవరి పై మోహము లేదు హంసో సోహం అను నషాలో ఉన్నాము

ప్రతి నిత్యము బ్రహ్మ జ్ఞాన మాటలే మాట్లాడతాము

విజ్ఞానవంతులమై అవినాశీ జ్ఞానమును తెరిచాము

మేము గోకులములోని అనసూయలము, అమ్మీ నీవు పంజరములోని పక్షివి


మేము మధువనములోని గోపికలము, నీవు నగలు, ఆభరణాలలో చిక్కుకున్నావు

నగలు, నగలు, నగలు అంటున్న నీవు పంజరంలోని మైనా (పక్షి)వి



కరాచీ "ఓంనివాస్"లో సర్వ స్నేహీ బాబా

హైదరాబాదు వదలిన తర్వాత అందరూ ఈ భవనములో ‘ ఓం ’ అర్థ స్వరూపములో స్థితమయ్యే శిక్షణ పొందేవారు. ఓం బాబా కూడా ఈ భవనములోనే ఉండేవారు. అందుకే దీనికి ఓంనివాస్ అన్న పేరు పడింది. ఇది చాలా విశాలమైన భవనము.



**కరాచీలో రాధా భవనము**

ఇది కరాచీలోని రాధా భవనమనబడు చరిత్రాత్మక భవనము. ఈ భవనములో ఓం రాధ లేక జగదంబ సరస్వతిగారు ఆ రోజులలో జ్ఞానవీణను మీటుతూ అనేక మానవ హృదయాలకు ఆత్మిక సుఖమునిచ్చి వారి దివ్య వివేకమును జాగృతము చేశారు. చిన్న పిల్లలకు ఈ భవనములోనే ఆధ్యాత్మిక శిక్షణ లభిస్తూ ఉండినది. ఇది చాలా పెద్ద భవనము. అచ్చటి శాంతియుత, స్వచ్ఛమైన దివ్య వాతావరణములో ప్రారంభ రోజులలో ఈశ్వరీయ జ్ఞానమును అధ్యయనము చేయుట, అభ్యాసము చేయుట చాలా శ్రేయస్కరముగా ఉండినది.

కరాచీలో ఉన్న ఓంమండలి, ఆ 15 మంది కన్యలు సురక్షితముగా చేరుకున్నారని వారిని గురించి చింత వలదని వారి సంబంధీకులకు తెలియజేసింది.

ఇన్ని ప్రయత్నములు చేసినా జ్ఞానాభిలాషులైన కన్యలు - మాతలు ఆ బంధనములను త్రెంచుకుని ముక్తులైపోయారని యాంటి ఓంమండలి సభ్యులు మరియు ఇతరులు గమనించారు. ఒకదాని తర్వాత మరొకటి వివిధ రకాల ఆందోళనలు చేసినా ఏమియు జరగలేదు. కనుక ముఖియాలు (గ్రామనాయకులు) సింధ్ మంత్రిమండలి పై వత్తిడి తీసుకుని వచ్చుట ప్రారంభించారు. అప్పటి అల్లాబక్ష్ మంత్రిమండళి కొన్ని హిందూ మంత్రులకు బాధ్యతను అప్పగించారు. ఓంమండలికి ప్రతిబంధము కలిగించి మూయించకుంటే మంత్రి పదవులకు రాజీనామా చేస్తామని, దానితో మంత్రిమండలి విచ్ఛిన్నమైపోతుందని హిందూ మంత్రులు ముఖ్యమంత్రిని బెదిరించారు.

ముఖ్యమంత్రి, ప్రణాళికా మంత్రులపై వత్తిడి తెచ్చి కొంతమంది మేజర్లైన మాతలను, మేజరు కాని కన్యలందరిని తీసుకుని వెళ్ళి వారి పై మొదటికంటే అనేక రెట్లు అధికముగా అత్యాచారములు చేయసాగారు. ఎంత బాధించారంటే ఒక కన్య ఆంతరిక వియోగములో ఉంటూ ఉంటూ అత్యాచారాలు సహిస్తూ సహిస్తూ శరీరమును కూడా త్యజించింది. మరో వైపు వార్తాపత్రికల సంపాదకులను రెచ్చగొట్టి వారి పై ధనము, పదవుల పలుకుబడిని ఉపయోగించి వారితో ముఖ్యమైన లేఖలను, సంపాదకీయాలను వ్రాయించారు. మూడవ వైపు ఓంమండలి కన్యలు, మాతలు ఎక్కడ కనిపించినా,వారిని అల్లరిపెట్టి అవమానపరచవలసినదిగా వారికి విరుద్ధముగా గలభా చేయమని రౌడీలను, తుంటరివాళ్ళను ఉసిగొల్పారు. నాలుగవవైపు కొంతమందితో కోర్టులో సహవాస(మైథునత్వ) అధికారము కొరకు కేసులు వేయించారు. ఒకసారి ఓంమండలి ఆ సమయపు ముఖ్య ప్రశాసకురాలు ఓంరాధను కోర్టులో సాక్ష్యము చెప్పుటకు పిలిపించారు. మాతలను, కన్యలను, ఈ ఈశ్వరీయ జ్ఞానయజ్ఞమును రక్షించుటకు దివ్యగుణమూర్తి అయిన ఓంరాధ నిమిత్తమైనందున ఆమెను(ఓంరాధ) కోర్టు... వంకరటింకర ప్రశ్నలు వేసి దాని ద్వారా ఈ సంస్థను అవమానపరచాలని జనులు అనుకున్నారు కాని వారు ఆశించిన దానికి విరుద్ధముగా జరిగింది, ఆ సమయములో కోర్టులో జరిగిన దృశ్యమును, మెజిస్ట్రేట్‌తో జరిగిన ప్రశ్నోత్తరాలను ప్రస్తుతము బ్రహ్మాకుమారీల ముఖ్యప్రశాసకురాలు (ప్రకాశమణిదాదిగారు ముఖ్య ప్రశాసికగా ఉండి 2008 సం.. ఆగస్టు 25న భౌతిక శరీరమును త్యాగము చేశారు).

## కోర్టులో కౌతుకము

ఓంరాధాగారితో పాటు మాలో 5 మంది కన్యలకు కూడా కోర్టులో ప్రవేశించుటకు ప్రవేశ పత్రములు (పాసులు) లభించాయి. మేమంతా కరాచి నుండి హైదరాబాద్‌లోని ఆ న్యాయాలయమునకు వచ్చాము. కోర్టు

హాలు జనముతో కిటకిటలాడుతూ ఉండినది. అందులో ముస్లిములు కూడా ఎక్కువ సంఖ్యలో ఉండినారు. పోలీసుఇన్స్‌పెక్టరు మొదలైనవారు కూడా హాజరయ్యారు. మా కారు కోర్టు వెలుపల ఆగినపుడు అక్కడ కూడా గుంపును అదుపు చేయుటకు పోలీసులను ఏర్పాటు చేసి ఉండినారు. ఓంరాధగారితో పాటు మేము 5 మంది ఈశ్వరీయ సోదరీలు కోర్టు గదిలో ప్రవేశించినపుడు అందరూ ఉత్సుకతతో మా వైపు చూస్తూ ఉండినారు. అక్కడి దృశ్యము ఎలా ఉండినదంటే పట్టణములోని జనాభా అంతా కోర్టులోనే ఉన్నారా ! అన్నట్లు ఉండినది. మేము పూర్తి నిర్భయావస్థలో ఉండినాము. ఎందుకనగా ఈ ప్రపంచము గెలుపు - ఓటముల ఆట అని అందులో ఒకరు గెలుస్తారు, మరొకరు ఓడిపోతారను జ్ఞానము మాకు లభించింది. అందువలన మా స్థితి ఒక ఆట చూచుటకు వచ్చినట్లుండినది. బాబా ద్వారా ఇంత ఉన్నతమైన జ్ఞానము లభించిన తర్వాత కూడా మేమెందుకు భయపడాలి. అంతేకాక మా మనస్సులో ఎలాంటి కల్మషము లేదు కనుక మాకు ఏ విషయములో సంకోచము లేక భయము ఎందుకు కలుగుతుంది? కోర్టులో నిశ్శబ్ధము అలుముకున్నది. జడ్జిగారు కుర్చీలో కూర్చొని ఉండినారు. మా 5 మంది సోదరీలు కూర్చొనుటకు కూడా కుర్చీలు ఇప్పించారు. ఓంరాధగారిని విచారణ జరుపు బోనులోకి రమ్మని పిలిచారు. ఆ సమయములో ఓంరాధగారి వ్యక్తిత్వము ఒక శక్తిస్వరూపిణిగా కనిపిస్తూ ఉండినది. శ్వేత వస్త్రాలలో సౌమ్య స్వభావము గల ఓంరాధ దివి నుండి భువికి దిగి వచ్చిన దేవి వలె కనిపిస్తూ ఉండినది. ఓంరాధగారు బోనులోకి ప్రవేశించిన పిదప జడ్జిగారికి, ఓంరాధగారికి మధ్య జరిగిన సంభాషణ

**జడ్జి** :- భగవద్గీత చేతిలోకి తీసుకొని దానిపై ప్రమాణము చేసి మీరు సత్యము చెప్పండి.

ఓంరాధ :- ఏమని ప్రమాణము చేయాలి ? ఏమి మాట్లాడాలి?

**జడ్జి :-** మీరు గీతను చేతిలో ఉంచుకొని భగవంతుని సమక్షంలో చూస్తూ నేను చెప్పేదంతా సత్యమే చెప్తాను అని చెప్పండి.

ఓంరాధ :- జడ్జిగారు, నేను నా సమక్షంలో నా కనులతో మిమ్ములనే చూస్తున్నాను. నేను భగవంతుని ఈ కనులతో చూడలేను. కనుక నేను భగవంతుని చూస్తున్నాను అని అసత్య ప్రమాణమును ఎలా చేస్తాను? నేను ఆత్మ అయిన మిమ్ములను జడ్జి రూపములో చూస్తున్నాను. కనుక మీరు అంగీకరిస్తే నేను ఆత్మ అయిన మిమ్ములను జడ్జిగారి రూపములో ప్రత్యక్షముగా చూస్తూ నేను చెప్పేదంతా సత్యమే చెప్తానని ప్రమాణము చేస్తాను. ఈ వింత సమాధానము విని కోర్టులో కూర్చొన్న జనులకు చాలా ఆశ్చర్యము కలిగింది. కొంతమంది నవ్వసాగారు. కొంతమంది చప్పట్లు కూడా కొట్టారు. మరి కొంతమంది ఓంరాధ సత్యమే చెప్పిందని అన్నారు. జడ్జిగారు కొంత కోపగించుకొని - 'ఆర్డర్ - ఆర్డర్' అని అందరిని మాట్లాడకుండా అదుపు చేశారు.

**జడ్జిగారు**:- (ఓంరాధగారి వైపు చూస్తూ) "నేనేమైనా భగవంతుడినా నాపై ప్రమాణము చేయుటకు"? భగవంతుని పేరు పై ప్రమాణము చేయండి. ఇది కోర్టు నియమము, విధానము. నేను ఈ విధానమును అతిక్రమించలేను.

ఓంరాధ **:-** నమ్రతాపూర్వకముగా జడ్జిగారు మీరే స్వయంగా సత్యము చెప్పమని చెప్తున్నారు. మీరే ఆలోచించండి. ఈశ్వరుడు నా సమక్షములో లేనపుడు, అందుకు విరుద్ధముగా ఈరోజు ప్రతి ఒక్కరి మనస్సులో కామక్రోధాది వికారాలే నిండి ఉన్నప్పుడు నేను అసత్య ప్రమాణమును ఎలా చేస్తాను?

జడ్జిగారు **:-** కొంచెము ఆవేశముతో - "ఇది కోర్టు, మీరు నాకు జ్ఞానమిచ్చుటకు ఇది సత్సంగము కాదు. ఇచ్చట చట్టప్రకారము నడుచుకోవాలి. మీరు చట్టమును అవమానిస్తే కోర్టు ధిక్కార నేరము పై మిమ్ములను అరెస్టు చేయవలసి వస్తుంది". ఓంరాధ **:-** (శక్తిస్వరూపముతో నిర్భయముగా) - "ఎలాగైతే మీరు కోర్టును అవమానపరచరాదనుకుంటున్నారో అలాగే నేను మనందరికి పరమపిత అయిన ఈశ్వరుని ఎలా అవమానపరుస్తాను? గీతలో కూడా ధర్మగ్లాని జరిగినపుడు నేను వస్తానని భగవంతుని మహావాక్యము ఉన్నది. కనుక భగవంతుడు ఈ ప్రపంచములో ఎలా హాజరుగా ఉన్నాడు? పరమాత్మ జ్ఞానస్వరూపులు, ఆనందస్వరూపులు, ప్రేమస్వరూపులు, నిర్వికారులు. కాని ఈరోజు ప్రతి ఒక్కరి మనస్సులో కామ క్రోధాది వికారములు, అశాంతి నిండి ఉన్నాయి. అలాంటప్పుడు పరమపవిత్ర పరమాత్మ అందరిలో ఎలా ఉంటారు ? " ఆ సమయములో ఓంరాధగారి

వయస్సు సుమారు 21 సంవత్సరాలు. నిర్భయముగా వారి నోటి నుండి వెలువడిన ఇటువంటి వివేకముతో కూడిన జవాబును విని లోకులు.............(దాంతోం తలే అంగులియా దబానే లగే). అచ్చట ఉండిన యాంటీ ఓంమండలివారి మనస్సును కూడా ఈ సత్యమైన మాటలు స్పర్శిస్తున్నట్లు అనిపిస్తూ ఉండినది. ఈరోజు ఇటువంటి కౌతుకము(వినోదము) జరుగుతుందని ఎవ్వరూ ఊహించలేదు.

చట్టమునకు కట్టుబడి ఉన్న జడ్జిగారు తన కర్తవ్యమును నిర్వర్తించవలసి ఉండినది. కనుక ఓంరాధగారి జవాబు వారి అభిప్రాయమును కదిలించేదిగా ఉన్నప్పటికి వారు బలహీన స్వరముతో - ఏమైనా కోర్టు నియమాలను పాటించి తీరవలసిందే అని అన్నారు.

అప్పుడు శక్తి స్వరూపముతో ఓంరాధ - జడ్జిగారు, నేను ఎట్టి పరిస్థితులలోనూ అసత్య ప్రమాణము చేయనని అన్నారు.

**జడ్జిగారు :-** మరలా ఇప్పుడు కూడా నేను మరొక అవకాశము ఇస్తున్నాను. ఆలోచించుకోండి. ఇప్పుడు కూడా మీరు మొదట ప్రమాణము చేయండి, అప్పుడే నేను సాక్ష్యము కొరకు ప్రశ్నలు అడుగుతాను అని అన్నారు.

**ఓంరాధగారు :-** జడ్జిగారు, నేను బాగా ఆలోచించే చెప్తున్నాను అని అన్నారు.

ఇప్పుడు ఏమి చేయాలి అని జడ్జిగారు ఆలోచనలో పడ్డారు. ఓంరాధను భయపెట్టాలనే ఆలోచనతో అచ్చట ఉన్న పోలీసుఆఫీసర్‌ను ఆమెకు సంకెళ్ళు వేయమని ఆజ్ఞాపించారు. పోలీసుఆఫీసరు బేడీలు తీసుకొని ముందుకు రాసాగాడు. కాని ఓంరాధగారు నిర్భయముగా మందహాసము చేస్తూ నిలబడి ఉండినది. ఇప్పుడేమి జరుగుతుందో అని అందరూ చాలా ఉత్సుకతతో చూస్తూ ఉండినారు. బహుశా బేడీలు వేస్తారని వారు అనుకున్నారు. ఇంతలో జడ్జిగారు పోలీసువారిని ఆగండి, ఆగండి అని ఆజ్ఞాపించారు. పోలీసులు బేడీలు తీసుకొని వెనుకకు తగ్గారు. అక్కడున్న జనులలో చాలా మంది మరలా చప్పట్లు కొట్టారు. చివరికి జడ్జిగారు అటువంటి ప్రమాణము చేయమను పట్టుదలను వదిలేశారు. పరమపిత పరమాత్మ కౌరవ సభలో ద్రౌపది గౌరవమును కాపాడారు. జడ్జిగారు మరొక ప్రశ్న అడుగుట ప్రారంభించారు.

**జడ్జిగారు :-** మీరంతా ఇంతగా ఆపినప్పటికి ఇల్లు - వాకిళ్ళు వదలి దాదా వద్దకు ఎందుకు వెళ్లారో చెప్పండి?

**ఓంరాధ:-** జడ్జిగారు మీరు ఎప్పుడైనా శ్రీమత్ భాగవతమును చదివారా? భగవంతుడు మురళిని వాయించినపుడు గోపికలందరు ఆ మురళి వెనుక ఎందుకు పరిగెత్తారు? అప్పుడు వారిపై ఎందుకు కోర్టు కేసు వేయలేదు. ఇప్పుడు మ్రోగుచున్నది అదే జ్ఞానమురళియే. ఇప్పుడు కూడా మేము ఆ జ్ఞాన మురళిని సదా వింటూ ఉండాలనే అభిలాషలుగా ఉన్నాము. జడ్జిగారు, ఎవరైనా పురుషులు సన్యసించి ఇల్లు - వాకిళ్ళు వదిలేస్తే వారిపై ఎవరూ కేసు ఎందుకు పెట్టడము లేదు? వారిని ఈ ప్రశ్న ఎందుకు అడగరు? భగవంతుని దృష్టిలో స్త్రీ - పురుషులందరూ సమానమే. ఇప్పుడు భగవంతుడు మాతలైన మాకు జ్ఞానకలశమును ఇచ్చారు. కనుక మాతలైన మాకు పవిత్రముగా ఉండుటకు, ఈశ్వరీయ జ్ఞానము తీసుకొనుటకు అవకాశము లభించినపుడు పవిత్ర జీవితము ప్రాప్తి చేసుకొనుటకు ఈశ్వరీయ సత్సంగమునకు వెళ్తూ ఉంటే మమ్ములను ఎందుకు ప్రశ్నిస్తున్నారు ? జడ్జిగారు, జ్ఞానామృతము సేవించు కార్యములో సంబంధీకుల తరపు నుండి మా మార్గములో ఏర్పడిన ఆటంకములు, మాతలపై జరిపిన అత్యాచారముల పరిణామమే ఇలా జరిగినది.

ఈ విధముగా జడ్జిగారు ఇంకా చాలా ప్రశ్నలు అడిగారు. ఉదాహరణకు

**జడ్జి :-** "సరే బాగుంది. దాదా మీకందరికి కంటికి పెట్టుకొనుటకు ఏ కాటుకను లేక అంజనమును ఇస్తారు?

**ఓంరాధ :-** జడ్జిగారు మీరు శాస్త్రాలేవైనా చదివారా?

**జడ్జి :-** కొన్ని శాస్త్రాలు చదివాను.

**ఓంరాధ :-** అయితే మీరు చదివే ఉంటారు, ఈశ్వరీయ జ్ఞానమును శాస్త్రాలలో అంజనమని కూడా అన్నారు. జ్ఞానాంజనము గురువు ఇస్తూనే అజ్ఞానాంధకారము వినాశనమయినదని (జ్ఞాన్ అంజన్ సద్గురు దియా, అజ్ఞాన్

అంధేరా వినాశ్..................)ఒక వాక్యమున్నది. సద్గురువైన పరమపిత పరమాత్మ జ్ఞానమిచ్చినపుడు ఆత్మలలోని అజ్ఞాన అంధకారము నశిస్తుంది. మాకిప్పుడు పరమపిత పరమాత్మ అదే జ్ఞానాంజమును ఇస్తున్నారు. మేము ఆ జ్ఞానమునే ఇతరులకు కూడా ఇస్తున్నాము.

**జడ్జి :-** దాదాగారికి ఎంతమంది పిల్లలు?

**ఓంరాధ :-** జడ్జిగారు మేము దాదాగారి శరీరమును చూచుట లేదు. మాకు దివ్యచక్షువుల ద్వారా వారి శరీరములో ప్రవేశించిన పరమపిత పరమాత్మగారి అనుభవము లేక దివ్యసాక్షాత్కారము జరుగుచున్నది. భగవంతునికెంత మంది పిల్లలో మీరే చెప్పండి. ఏ మనుష్యుడైనా లెక్కపెట్టగలడా? భగవంతుడు త్రిలోకనాథుడు. అందరూ వారి పిల్లలే. కేవలము మేము మాత్రమే కాదు మీరు కూడా భగవంతుని పిల్లలే. జడ్జిగారు ఈ జవాబులన్ని వింటూ వ్రాసుకుంటూ ఉండినారు. ఓంరాధ బోను దిగి మా వైపు వచ్చింది, అక్కడున్న జనులందరు మరొకసారి చప్పట్లుకొట్టారు. సమాచార పత్రికల రిపోర్టర్లు, సంపాదకులు కూడా కోర్టులో కూర్చొని ఈ ప్రశ్నోత్తరాలను వ్రాసుకుంటూ ఉండినారు. మేము జడ్జి నుండి సెలవు తీసుకొని వచ్చేశాము. మరుసటి రోజు ఉదయము మేము కరాచికి వచ్చి బాబాకు జరిగిన సమాచారమంతా వినిపించాము. కాని బాబాకు సమాచార పత్రికల ద్వారా విషయమంతా ముందే తెలిసిపోయింది. బాబా శాంతిగా, సాక్షిగా నిశ్చింత స్థితిలో ఉండినారు.

ఇప్పుడు కరాచీలో కన్యలు-మాతలు, పరివారమువారు జ్ఞానామృతము ద్వారా తమ జీవితాలను శ్రేష్ఠంగా తయారు చేసుకుంటూ ఉండినారు. కాని అక్కడకు వెళ్లిన తర్వాత కూడా జనులు విరోధమును వదల లేదు. వారు అక్కడున్న సాధువు టి.యల్. వాస్వానిని కూడా రెచ్చగొట్టి తమతో కలుపుకున్నారు. ఈ వృత్తాంతము గురించి బ్రహ్మాకుమారి చంద్రమణిగారు ఇలా వ్రాస్తున్నారు.

## మరొక పరీక్ష [చంద్రమణి దాది]

కరాచిలో సాధు టి.యల్.వాస్వాని కన్యల కొరకు 'మీరా సాక్షి' అను స్కూలును నడుపుచుండినాడు. సత్సంగము కూడా జరిపెడివాడు. ఒకరోజు బాబా మమ్ములను పిలిచి - 'పిల్లలూ మీరు వెళ్లి సాధు వాస్వాని గారికి ఈశ్వరీయ సందేశమునిచ్చి జ్ఞాన వార్తాలాపము కూడా చేసి రండి' అని చెప్పారు. ఆ రోజులలో సాధువాస్వానిగారు ఓంమండలికి విరుద్ధముగా పికెటింగ్ చేయాలని ఆలోచిస్తున్నారని బాబాకు తెలిసింది. కనుక బాబా వాస్వానిగారితో ఇలా చెప్పమన్నారు - "ఒకసారి మీరు స్వయంగా వచ్చి ఓంమండలిని చూసి, అక్కడ సత్సంగమునకు వచ్చువారి అనుభవములను వినండి, అంతేకాని కేవలము ఇతరులు చెప్పిన మాటలు విని నిర్ణయము తీసుకోకండి. సత్యము తెలుసుకోకుండా ఆందోళన చేయకండి". బాబా ఆజ్ఞానుసారము మేము కొంతమంది కన్యలము వారి వద్దకెళ్లాము. ఈశ్వరీయ సందేశమును తెలుపు ఒక గ్రామఫోను రికార్డు కూడా మాతో తీసుకొనిపోయాము. వారితో కొంతసేపు జ్ఞానవార్తాలాపము జరిగింది. మేము వారికి మా అనుభవాలను కూడా వినిపించాము. అంతేకాక ఇప్పుడు పరమపిత పరమాత్మ మాకు ఏ జ్ఞానమిస్తున్నారో, దాని లక్ష్యమేమిటో, దానివలన ఏ ప్రాప్తి జరిగినదో, మా జీవితములో ఏ పరివర్తన వచ్చిందో వారికి వినిపించాము. విషయమంతా విని వాస్వానిగారు చాలా సంతోషించారు. మేము బాబా తరపున, ఓంమండలి తరపున , ఓంనివాస్‌కు రమ్మని కూడా ఆహ్వానించాము. చివరికాయన "మంచిది, నేను మీ జతలోనే వస్తానని కారులో మాతో పాటు కూర్చున్నారు. ఆయన కారులో కూర్చుంటూనే అతని సత్సంగములోకి వచ్చువారు, వారిని ప్రశంసించు స్త్రీ - పురుషులందరు మేము మిమ్ములను పోనివ్వమని కారును ఘెరావ్ చేసి చుట్టూ నిలబడిపోయారు. అప్పుడు వాస్వానిగారు వారితో భయపడకండి, నేను ఒక గంటలో తిరిగి వస్తానని చెప్పారు. కాని ఆ స్వామిగారు ఓంమండలికి వస్తే వారిపై కూడా దాని ప్రభావము పడి అందులోకి వెళ్ళిపోతే మేమంతా ఏమైపోవాలి ! అని వారు భయపడ్డారు. అందువలన వారు వాస్వానిగారిని మాతో రానివ్వలేదు. చివరికి వాస్వానిగారు కారు దిగి "దాదాతో కలవాలని చాలా ఇష్టముండినది కాని ఇప్పుడు రాలేను తర్వాత ఎప్పుడైనా వస్తాను" అని అన్నారు.

ఇప్పుడు సాధు వాస్వానిగారి శిష్యులు, ముఖియాలు(గ్రామ పెద్దలు) వాస్వానిగారిని చాలా రెచ్చగొట్టి

పెడదారి పట్టించారు. ఒక రోజు సాధు వాస్వాని వారందరితో కలిసి 'ఓంనివాస్' వెలుపల పికెటింగ్ చేశారు. అక్కడకు వేలాది మంది జనులు చేరుకున్నారు. అందరూ చాలా బలప్రయోగము చేసి ఆక్రమణ చేశారు. గోడ పడగొట్టి లోపలికి కూడా చొరబడ్డారు. కాని పోలీసువారు శీఘ్రముగా వచ్చి అందరిని తరిమివేశారు. వాస్వానిగారిని పోలీసులు తీసుకెళ్లారు.

సాధు వాస్వాని గారు శ్రీకృష్ణుని భక్తులు. గీత అంటే వారికి చాలా శ్రద్ధాభక్తులుండేవి. జనులు వారిని రెచ్చగొట్టకుంటే, దాదాతో ఒకసారి సన్ముఖములో జ్ఞానవార్తాలాపము చేసిఉంటే వారు పికెటింగ్‌లో పాల్గొనేవారు కాదు. పైగా చాలా సంతోషించేవారు. కాని పికెటింగ్ వలన వాతావరణము ఇంకా పాడైపోయినది. ముఖియాలు వాస్వానిగారిని కూడా కలుపుకొని సింధు ప్రభుత్వముపై ఓంమండలికి ఆటంకము కలిగించుటకు ఒత్తిడి చేయసాగారు. చివరికి హిందూ సదస్యులు, మంత్రులు, ముఖ్యమంత్రి, కార్యనిర్వహణ మంత్రులపై ఒత్తిడి చేసి వారిని బెదిరించారు. ఈ వ్యవహారములో ముఖ్యమంత్రి, విధిమంత్రులు సింధు విధానసభ(అసెంబ్లీ)లో 24మార్చి 1939లో చేసిన ప్రసంగము చాలా సత్యమైనది. "మంత్రిమండలిలోని హిందూ మంత్రులు రాజీనామా చేస్తామని బెదిరించారు, అయితే మేము ఎవరి బెదిరింపులకు భయపడము. ప్రతి ఒక్కరికి వారి వారి ధర్మములననుసరించి సత్సంగము లేక సాధన చేసుకొనుటకు చట్టపరమైన అధికారము గలదు. ఓంమండలిపై మేము ఏ చట్టములోని ఏ సెక్షను ప్రకారము ప్రతిబంధన వేయాలి? మహమ్మద్‌ప్రవక్త, ఇతర సంస్కర్తల ఉదాహరణలనిస్తూ, ప్రారంభములో వారి సంఖ్య తక్కువగా ఉండినందున వారిపై కూడా జనులు అత్యాచారములు జరిపారని కూడా ఆ మంత్రులు అసెంబ్లీలో తెలిపారు. అంతేకాక దాదాగారు అన్ని ఒప్పందాలను పూర్తి చేశారని, వాస్తవానికి యాంటిఓంమండలివారు అత్యాచారము జరిపారని కూడా స్పష్టముగా తెలిపారు".

కాని అంత్యములో వారు ఈ కారణంగా మంత్రి మండలి విభిన్నమవుతుందని గ్రహించి కొంచెము వారికి లొంగిపోయారు. ప్రభుత్వము వారు ఒక ట్రిబ్యునల్‌ను నియమించారు. కాని ట్రిబ్యునల్‌లో కూడా సింధీ సోదరులు, బంధువులు, ముఖియాల బంధువులే ఆ ట్రిబ్యునల్‌లో నియమించబడ్డారు. దీని పై ఓం మండలి తరపున ప్రభుత్వమునకు స్పష్టముగా - " ట్రిబ్యునల్‌లోని ఒక సభ్యుడు సింధ్ అబ్జర్వర్ అను వార్తాపత్రిక బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల చేర్‌మెన్. ఆ పత్రిక ప్రారంభము నుండి ఆంటీ ఓంమండలి సభ్యుల బంధువులే కనుక ఈ ఆంటీ ఓం మండలి పక్షమే వహిస్తున్నదని అంతేకాక ట్రిబ్యునల్‌లోని ఇతర సభ్యులు కూడా ఆంటీ ఓం మండలి సభ్యుల బంధువులే కనుక ఈ సభ్యులు నిష్పక్షముగా ఉండలేరు. అదే విధముగా ట్రిబ్యునల్‌లోని ఇతర సభ్యులు కూడా ఆంటీ ఓంమండలి పక్షమువారేనని, ట్రిబ్యునల్‌లో ఎవరైనా నిష్పక్షపాతులైన వ్యక్తులను లేక ఆంగ్లేయులను గాని లేక నిష్పక్షపాతులైన హిందువులను గాని నియమించమని ప్రభుత్వము వారికి ఒక ఆవేదన పత్రము (అర్జీ) ఇవ్వబడింది." అంతేకాక పికెటింగ్ వలన చెడిపోయిన వాతావరణమును శాంతింపజేయమని, అమలులో ఉన్న 144 సెక్షన్‌ను ఎత్తివేయాలని, అందువలన ఓంమండలి ప్రతినిధులు పరస్పరము కలుసుకోగలరని, వారి వకీలుతో సలహాలు కూడా తీసుకోగలరని తెలిపారు. అంతేగాక ఓంమండలి మేనేజింగ్ కటిమి వారికి చట్ట ప్రకారము విషయాలను తెలిపే విధము పరిచితులు కారని అందువలన ట్రిబ్యునల్ ముందుకు ఒక వకీలును తెచ్చుకొనుటకు కూడా అనుమతినివ్వాలని కోరారు. ట్రిబ్యునల్‌కు సాక్ష్యము కొరకు ఏ వ్యక్తులనైనా పిలిపించుకునే అధికారముండాలని కూడా తెలపబడింది. ట్రిబ్యునల్ పని చేయు విధానమును కూడా తెలపమని, ఏ విషయాలను శోధించాలో వాటి సూచికను కూడా తెలియజేయాలని ప్రభుత్వమును కోరారు. కాని ఓంమండలి తరపున ప్రభుత్వమునకు వ్రాయబడిన ఈ విషయాలను ఎవ్వరూ విచారించలేదు, పట్టించుకోలేదు. ప్రతినిధులకు వకీలును పెట్టుకొనుటకు కూడా అనుమతినివ్వలేదు, వారు పరస్పరము ఓపన్‌గా కలుసుకొనుటకు ఉచిత వాతావరణమును కూడా కలుగజేయలేదు. కనుక ఓంమండలి వారు ట్రిబ్యునల్‌తో కలిసి కూర్చొనుటకు తిరస్కరించారు. ఓం మండలిలోని చాలామంది సభ్యులు వ్యక్తిగతంగా ట్రిబ్యునల్ ముందు హాజరై ఓంమండలి పద్ధతులను గురించి, కర్తవ్యమును గురించి స్పష్టపరచాలని కోరుచున్నామని అనేక లేఖలు కూడా వ్రాశారు. అలా వ్రాసిన వారు ఉన్నత కులమునకు చెందిన స్త్రీ - పురుషులు. అయినా వారిలో ఒక్కరిని కూడా సాక్ష్యము కొరకు పిలువలేదు. చివరికి ట్రిబ్యునల్ ఓంమండలి ప్రతినిధులను

విచారణ చేయకనే  మిక్స్ - పార్టీ జడ్జిమెంట్ ఇచ్చేశారు. అందులో వారు ఓంమండలి సదస్యులు వేరు వేరుగా ఉండాలని సిఫారస్ చేశారు. ఇది చాలా విచిత్రమైన నిర్ణయము. ఎందుకనగా ఓంమండలి సదస్యులందరూ పరివారముల వారే. పతి పత్ని నుండి, తండ్రి పుత్రుల నుండి వేరుగా ఉండాలా? చాలామంది కుటుంబములు కుటుంబములే ఓంమండలి సభ్యులుగా ఉండినారు. ట్రిబ్యునల్‌లో వారు ఈ విషయము పై గమనమివ్వలేదు. కనుక ఈ నిర్ణయమును కొన్ని వార్తాపత్రికలు ‘ సింధ్ గజట్ ’ వంటివి కఠినముగా విమర్శించాయి. చాలామంది విద్యావంతులు ఇది అన్యాయమని కూడా ఎలుగెత్తారు. ప్రతి ఒక్కరికి తమ ధార్మిక సిద్ధాంతాలను అనుసరించుటకు పూర్తి రాజ్యాంగ బద్ధమైన స్వతంత్రమున్నది, అలాగే ఉండాలి. ఓంమండలి తరపున కూడా గవర్నరు గారికి ఒక లేఖ వ్రాయబడింది. సమాచార పత్రికలలో ఈ విషయము చాలా చర్చింపబడింది. ఏ చట్టమనుసారము ఓంమండలి సదస్యులను వేరుగా ఉండమని చెప్పారు? ఆ చట్టము ఈ వ్యాజ్యములో వర్తించదు. ఏదైనా ఉపద్రవములు కలిగించు సంస్థల పై ఈ ఆంక్షలు విధించవచ్చు. కాని ఓంమండలి విషయములో ఇంతకుముందు హైకోర్టు కూడా  వీరు శాంతిప్రియులు, సమాజ సుధారకులని తీర్పు ఇచ్చి ఉన్నారు. కాని ఈ ప్రపంచములో ఎంత అన్యాయముంది! హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పును కూడా లెక్క చేయక మంత్రిమండలిని రక్షించుకొనుటకు న్యాయమును ఖూని చేసేశారు. అంతేకాక, ఓంమండలికి వ్యతిరేకముగా సాక్ష్యము ఎవరు చెప్పారో, ఏమేమి చెప్పారో, ఓంమండలికి విరుద్ధముగా ఏమి ఆరోపించబడింది? దానికి ఆధారమేమి? అను విషయములు చివరి వరకు ఎవ్వరికీ తెలియదు.

చివరికి సింధ్ ముఖ్యమంత్రి ప్రణాళికా మంత్రులు అనుచిత రూపములో ఓంమండలి వారు 5 - 6 దగ్గర, దగ్గరగా ఉండు బంగళాలు తీసుకొని కొంతకాలము వరకు వారు వేరు వేరుగా ఉండాలని ఒక సూచననిచ్చారు. వారు నోటి పూర్వకముగా కొంత సమయమిలా చేసినచో లోకుల అత్యాచారములు, ఆందోళనలు సమాప్తమవుతాయని ప్రభుత్వము ఓంమండలికి విరుద్ధముగా ఏ చర్య తీసుకోదని కూడా ఓదార్చారు. తండ్రి తన పిల్లలను సంతోషపెట్టుటకు ప్రయత్నిస్తారు. బాబా కూడా అలాగే చేశారు. ఒక బంగళాలలో బాబా, వారితో పాటు వారి లౌకిక బంధువుల కుటుంబాలు ఉండేవారు. మరొక బంగాళాలో లౌకిక విద్యతో పాటు ఈశ్వరీయ జ్ఞానము కూడా తీసుకునే చిన్న చిన్న పిల్లలుండినారు. ఇంకొక బంగాళాలో ఓం రాధాతో పాటు యుక్త వయస్సులోని కన్యలుండేవారు. నాల్గవ బంగళాలలో సోదరులుండేవారు. ఈ విధంగా ఈశ్వరీయ యజ్ఞ కార్యమేమో పూర్వము వలెనే నడుస్తూ ఉండినది. విద్యార్థి జీవితము ఈశ్వరీయ చదువు కూడా పూర్వము వలెనే చక్కగా నడుస్తూ ఉండినది. వారి - వారి బస్సులలో అదే విధముగా ప్రతి రోజూ క్లిఫ్టన్ టవర్ వద్దకు సముద్ర తీరములో విహరించుటకు వెళ్లేవారు. కొంత సమయము వరకు మాత్రమే జనులు జగడాలాడుటకు ఇబ్బందులు కలిగించుటకు ప్రయత్నించారు. చివరికి జనులు వీరు ఏమి చేసినా, చలించేవారు కాదని, వీరు పక్కాగా ఈశ్వరీయ లగ్నములో లగ్నమై ఉన్నారని గమనించి అలసిపోయి తిరిగి హైదరాబాదుకు వెళ్లిపోయారు. వారికి పరమపిత పరమాత్మతో వైరము పెట్టుకొని తమ ధనమును, సమయమును వ్యర్థముగా పోగొట్టుకొనుట తప్ప ఏమియు లభించలేదు. ఒక రోజు దాదా వద్ద గల పైకము ఖర్చవుతూ ఖర్చు అవుతూ సమాప్తమైపోతుందని అప్పుడు ఈ మాతలు, సోదరులు, సోదరీలంతా వాపస్ వచ్చేస్తారని వారు భావించారు. ఇది సర్వశక్తివంతులైన పరమపిత పరమాత్ముని ద్వారా స్థాపించబడిన ఈశ్వరీయ విద్యాలయము. ఇది ఏ ఇతర మనుష్యుల ద్వారా స్థాపించబడిన సాధారణ జ్ఞాన యజ్ఞము, ఈశ్వరీయ విద్యాలయము కాదని వారికేమి తెలుసు! వారి వార్తాపత్రికలలో ఎవ్వరూ ఓంమండలికి ధన సహాయము చేయకండని, అలా చేసినందున ఆ సంస్థ వద్ద గల ధనము సమాప్తమై మూత పడుతుందని భావించారు. కాని ఓంమండలి యొక్క త్యాగము, తపస్సు, ఈశ్వరీయ నిష్ఠ ఆధారము. దానిని జనులు ఎలా అంతము చేయగలరు! ఇప్పుడు ఓంమండలి కార్యము శాంతిపూర్వకముగా, చక్కగా జరుగసాగింది.

ఏ కన్యలనైతే యుక్త వయస్సు రాని కారణముగా కోర్టు ద్వారా వారి బంధువులు తీసుకెళ్లారో, వారు కూడా ఇప్పుడు వాపస్ ఓంమండలికి వచ్చుట ప్రారంభించారు. ఎందుకనగా వారి మాతా - పితలు పిల్లల లగ్నము ఏ మాత్రము తెగకుండా ఈశ్వరునితో జోడింపబడి ఉండుట గమనించారు. అంతేకాని వారు సినిమా, ఫ్యాషన్‌లు, మాంసాహారము, వికారీ వివాహము మొదలైన ప్రస్తావములను అంగీకరించకుండ గమనించారు. కనుక వారినెందుకు ఓంమండలికి పోనివ్వరాదని, వారి జీవితములను శ్రేష్ఠముగా తయారుచేసుకొను శిక్షణ ఎందుకు

ఇప్పించరాదని ఆలోచించారు.

వయస్సులో ఉన్న మాతలు, వృద్ధ మాతలు మొదట నుండే అక్కడే ఉండినారు. వాపస్ వెళ్లమని వారినెవ్వరూ ఆజ్ఞాపించలేరు. ఎందుకనగా వాస్తవానికి వారికి వారి పతులు లేక మామలు ముందే వారు ఓంమండలిలో ఓం రాధ వద్ద ఉండి జ్ఞానామృతమును త్రాగి త్రాగించవచ్చని అనుమతి పత్రమును వ్రాసి ఇచ్చి ఉన్నారు.

## యుక్త వయస్సులోని కన్యలకు మరో పరీక్ష

కొంతమంది యుక్త వయస్సు వచ్చిన కన్యలను కూడా వారి తల్లిదండ్రులు కొంతమంది పలుకుబడి గల వ్యక్తుల ద్వారా ఒత్తిడి చేయించి మధ్యవర్తుల ద్వారా వాపసు తమ ఇళ్లకు తీసుకెళ్లిపోయి ఉండినారు. ఇప్పుడు వారు కూడా వాపసు వచ్చేశారు. ఎందుకనగా వారి ఈశ్వరీయ లగ్నము, నిష్ఠ త్యాగము, స్వచ్ఛతల ద్వారా మధ్యవర్తులు, వారిని విడదీసిన వ్యక్తులు, వారి తల్లిదండ్రులు కూడా ప్రభావితులైపోయారు. ఈ విషయములో బ్రహ్మాకుమారి మనోహర్ ఇంద్ర (శరీరమును వదిలేశారు)గారు వ్రాసిన విషయాలు ఇక్కడ వ్రాయదగినవి. బ్రహ్మాకుమారి మనోహర్ ఇంద్ర గారు ఇలా వ్రాస్తున్నారు -

ఒక రోజు జరిగిన విషయము - కొంతమంది కన్యల మాతలను యాంటి ఓంమండలి వారు ఆశ చూపించి, భ్రమ పెట్టి మీ కన్యలను ఓంమండలి నుండి వాపసు తీసుకొని రండి అని చెప్పారు. అందుకు వారు మేము మా పిల్లలకు అంగీకార పత్రము వ్రాసి ఇచ్చాము. కనుక వారు కోర్టులో ఆ లెటరును దాఖలు చేస్తారని చెప్పారు. ఇది విని యాంటి ఓంమండలి వారు వారితో అలాగైతే మేము మీకు మరో ఉపాయము చెప్తాము. మీరు మా సలహానుసరించకపోతే మేము మిమ్ములను మా జాతి నుండి వెలివేసి మీకు హాని కలిగిస్తామని వారిని భయపెట్టి ఆ మాతలను కరాచికి తీసుకొని వచ్చారు, అక్కడ వారు చేయవలసినదంతా చెప్పి అచ్చట ధనవంతుడైన ప్రసిద్ధులైన శివరత్నా మెహతా గారి ఇంటి ముందు కూర్చొబెట్టి నిరాహార దీక్ష చేయమని చెప్పారు. శివరత్న మెహతాగారికి ఈ విషయము తెలిసి ఆ మాతలను లోపలికి పిలిచి నిరాహార దీక్ష చేయుటకు కారణమడిగారు. అప్పుడు ఆ మాతలు చాలా అనునయ - వినయములతో దాదాకు చెప్పి మా కన్యలను వాపసు పంపించండి అని చెప్పారు. శివరత్నగారు దాదాగారితో మాట్లాడి మమ్ములను తమ ఇంటికి పిలిపించుకున్నారు. మేము అక్కడకెళ్లి చూస్తే వారి ఇల్లు ఒక పెద్ద మహలు వలె ఉండినది. కోపముతో వారి కనులు ఎర్రబడుతూ ఉండినవి. వారి వ్యక్తిత్వము చాలా భయంకరముగా ఉండినది. అతడు మమ్ములను ఏమీ అడగలేదు, మేము అతనికి ఏమీ చెప్పలేదు. కాని ఈ కుమారీలను వారి తల్లిదండ్రులకు అప్పగించమని ఆజ్ఞాపించారు. పైగా ఈ కుమారీలు తమ మాతలను చాలా వేధించారని కూడా అన్నారు. ఆ మాటలకు మాకు కంసుడు మమ్ములను పెద్ద బండరాయి పై వేసి బాది చంపుతున్నట్లనిపించింది. అతనికి భయపడి మేము ఆ మాతలతో బయట ఉన్న కారులో కూర్చున్నాము. కాని ఆ సమయములో మా అంతరాత్మలో ఒక శబ్ధము వినిపించింది - ఓ శక్తులారా! మీరు వారికి భయపడకండి. వారికి ఈశ్వరీయ సందేశమిస్తూ పోండి. వారిని ఉద్ధరించుటకు మీరే నిమిత్తమై ఉన్నారు. మేము కారు దిగి మరలా లోపలికి వెళ్లి - " మేము మీతో ఒక మాట మాట్లాడాలి " అందుకతడు ఆశ్చర్యపడి అసహనంగా ఏమి మాట్లాడాలి? అన్నాడు.

మేము అతనితో - బాబుగారు, మీరు మమ్ములను ఎక్కడకు పంపుచున్నారు? ఇక్కడ మేము ఎలా మా జీవితాలను బాగు చేసుకుంటున్నామో, ఈ మాతలతో వెళ్లుటకు ఎందుకు ఇష్టపడుట లేదో కూడా తెలుపుతాము. మేము మిమ్ములను కేవలము ఒక్క కోరిక మాత్రము అడుగుతున్నాము. మీరు దానిని తీర్చవలసి ఉంటుంది. మేమేమి బంగారు, వెండి అడగడము లేదు. ఈ ప్రపంచములోని ఏ ఇతర వైభవాలను గాని, ఏ సౌకర్యములను, సుఖమును కోరడం లేదు. జ్ఞానామృతమును తాగుటకు మమ్ములను ఓంమండలికి వెళ్లుటకు నిరాకరిస్తున్నారు. పవిత్రమైన బ్రహ్మచర్య వ్రతమునాచరించు ఉత్తమ జీవితమును గడుపుటకు అనుమతించడం లేదు. బాబూగారు, వీరు మా ప్రార్థనను స్వీకరించుటకు బదులు మమ్ములను చాలా క్రూరంగా కొట్టి హింసిస్తున్నారు. ఇప్పుడు కూడా మమ్ములను ఇంటికి తీసుకెళ్లి మమ్ములను బాగా కొట్టారు, కొట్టిస్తారు. అప్పుడు మీరు మీ చేతులతో అప్పగించిన ఈ కన్యల స్థితి ఇలా అగుట మీరు సహించగలరా? అంతేకాక వీరు మా పై నిందలు మోపి అత్యాచారము చేసి మా నోట్లో అశుద్ధమైన అనగా తామసిక భోజనమును, కుక్క హేయమైన (నీచమైన) పని కూడా చేస్తారు.

మమ్ములను నిర్బంధించి సినిమాలకు తీసుకెళ్తారు. మేము శాంతిగా కొంత సమయము ప్రభువు స్మృతిలో కూర్చున్నప్పుడు వీరు వెనుక నుండి మమ్ములను ఒక తోపు తోస్తారు మా సంబంధీకులు మా జుట్టు పట్టుకొని ఈడుస్తారు,........మా బాధాకరమైన జీవిత వృత్తాంతమును విని మెహతాగారి మనసులో దయా భావన జాగృతమైంది.

కొద్దిగా మృదువైన స్వరముతో మెహతాగారు ఇలా అన్నారు - మంచిది. నేను మిమ్ములను ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నాను. మీరు వివాహము చేసుకొనుటకు తిరస్కరిస్తున్నారని విన్నాను.

అందుకు నేను - బాబూగారు, అలాంటిదేమియు లేదు. మేము వివాహము చేసుకొనుటకు తిరస్కరించుటకు వీలు లేదు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు అందరూ కూడా వివాహము చేసుకున్నారు. బాబూగారు, అసలు విషయమేమంటే - మేము వికారీ మనుష్యులతో వివాహము వద్దు అని అంటున్నాము. మాలో ప్రతి ఒక్కరికీ ఒక కోరిక ఉంది. మేము పురుషులైతే ఆత్మ సాక్షాత్కారమనే ధనస్సును విరచి మనోవికారముల పై విజయమును ప్రాప్తి చేసుకుంటాడో అటువంటి వానితో మా వివాహము జరగాలని మా కోరిక.

మెహతాగారు " ఏమన్నావు? " ఆత్మ సాక్షాత్కారమనే ధనస్సా? అని అడిగారు. అందుకు మేము అవును అని అన్నాము.

ఈ మాట విని మెహతాగారికి చాలా సంతోషము కలిగింది. ముందు చింతలో ముడుచుకొని ఉన్నట్లు కనబడిన వారి ముఖము మార్పు చెందుతూ - చెందుతూ సంతోషముతో వికసించింది.

మెహతాగారు ఇలా అన్నారు - చిన్న చిన్న కన్యలైన మీ మాటలు విని మీలోని పట్టుదలను, ఉత్సాహమును చూసి నాకు చాలా ప్రసన్నత కలిగింది. మీరు సాక్షాత్ దేవతలు. మీ సంస్కారములు మెరుగు పెట్టబడి ఉన్నవి. మీ మనసులు నిర్మలముగా ఉన్నాయి. నేను అంతా అర్థము చేసుకున్నాను. మీ పై ఇంత అత్యాచారమా? బిడ్డా, మీరు నిశ్చింతగా ఉండండి.

వారు మాతల వైపుకు తిరిగి - " మీరు సౌభాగ్యశాలులు. మీ ఇంట ఇటువంటి తపస్వీ కన్యలను పెంచారు. అరే, మీరు వారిని కొడతారా ? " వారికి వారి కోరికకు విరుద్ధముగా, బలవంతముగా అశుద్ధ భోజనమును తినిపిస్తారా? వీరు పావన పుత్రికలు, సాక్షాత్ దేవతలు. ఖబర్‌దార్(భద్రం). ఇక వీరి పై ఎప్పుడూ ఎటువంటి అత్యాచారాలు జరగరాదు. మీరు ఇప్పుడు వారిని భలే మీతో తీసుకొని వెళ్లండి కాని వారు పోవాలని ఎప్పుడు ఇష్టపడితే అప్పుడు వారికి సంతోషముగా అనుమతినివ్వండి. అలా చెప్పి వారు మమ్ములను పంపించారు.

మా తల్లుల మనసులో వారి అసత్యము ఎక్కడ బయపడతుందోనని భయపడుతూ ఉండినారు. వారు మెహతాగారికి మా కన్యలు ఇంటి నుండి పారిపోయారని చెప్పి ఉండినారు. కాని వాస్తవానికి అలా జరగనే లేదు. మేము వారి అనుమతి పత్రము తీసుకునే వెళ్లాము. ఆ మాతలు జనుల భయము వలన, వారి బెదిరింపుల వలన భయభీతులైనందునే మెహతా వారి ఇంటి వద్ద నిరాహార దీక్ష చేశారు.

జరిగిందేదో జరిగిపోయింది. అందులో కూడా మా కళ్యాణమే ఇమిడి ఉండినది. మేము కరాచీ నుండి హైదరాబాదుకు వెళ్లినప్పుడు మాకు బాబా ఇచ్చిన ఈశ్వరీయ జ్ఞానమును వీరందరికీ ఇచ్చి ఈ మాతల కళ్యాణము కూడా ఎందుకు చేయరాదని మేము ఆలోచించాము. సేవ చేయుటకు ఇది చాలా మంచి అవకాశం. ఈ శుభ సంకల్పము చేసి మేము అక్కడ ఉన్న రోజుల్లో మేము వారికి ప్రతి రోజూ ఏదో కొంత జ్ఞానము వినిపిస్తూ ఉండినాము. ఇండ్లలో ఇతర అన్ని పనులలో మేము వారికి పూర్తి సహయోగమిస్తూ ఉండినాము. చివరికి ఆ మాతలు మా ప్రాక్టికల్ జీవితము ద్వారా ఎంత ప్రభావితులయ్యారంటే వారు మాకు సంతోషముగా అనుమతినిచ్చి - మీరు భలే బ్రహ్మ విద్య లేక అవినాశి జ్ఞానమును ప్రాప్తి చేసుకొని మీ భవిష్యత్తును ఉజ్వలము చేసుకోండి అని చెప్పారు. మేము వారి శుభ ఆశీస్సులను తీసుకొని వాపస్ కరాచీకి జ్ఞాన యజ్ఞములోనికి అనగా ఈశ్వరీయ విశ్వ విద్యాలయమునకు తిరిగి వచ్చి బోర్డింగ్‌లో ఉండినాము. ఇప్పుడు మేము నిశ్చింతులమై ఈశ్వరీయ చదువును చదువుకోసాగాము. ఇప్పుడు లోకుల వైపు నుండి మాకు బెడద లేదు. మేము లోక మర్యాదలను, నింద, భయము, అసురీ మర్యాదల పరీక్షలను దాటుకొని వచ్చేశాము.

అప్పుడు ఎక్కువ సంఖ్యలో హిందీ, ఇంగ్లీష్ మొదలగు భాషలలో ఈశ్వరీయ సాహిత్యమును అచ్చు వేయించి జనులకు ఇస్తూ ఉండినారు. దేశములో వేలాది మంది విశిష్ట వ్యక్తులకు కూడా పంపేవారు. ఈజ్ దిస్ జస్టిస్? (Is

This Justice ?/ఇది న్యాయమా?) అన్న పేరుతో కూడా ఒక పుస్తకమును అచ్చు వేయించి విశిష్ట వ్యక్తులందరి వద్దకు పంపబడింది. ఒత్తిళ్లు, బెదరింపులు, పక్షపాతముతో ఓంమండలికి ఎలా అన్యాయము జరిగిందో అందరికీ తెలియజేయుటకు ఆ పుస్తకమును పంపించారు. ఈ రోజు ప్రపంచములో అన్యాయము జరుగుతుండుట వలననే ఎవరో ఇట్లు పాడినారు.

ఆకాశ సింహాసనమును వదిలి ఈ భూమి పైకి వచ్చేయి,....
భూమి గజ గజ వణుకుతూ ఉంది, ఇంటింటా అగ్ని మేఘాలు వర్షిస్తున్నాయి
పాపమనే వేడి పెరిగిపోతున్నది, ప్రతి రాయి వేడికి కరిగిపోతున్నది
అంధకారమే అంధకారముంది, వచ్చి జ్యోతి వెలిగించి పో,......
ఆకాశ సింహాసనమును వదిలి ఈ భూమి పైకి వచ్చేయి,........
నిర్దోషుల రక్తము ప్రవహిస్తూ ఉంది, ఈ తల్లి హృదయము రోధిస్తూ – రోధిస్తూ చెప్తున్నది
పాపులు కూర్చుని ఆనందిస్తున్నారు, ధర్మమునకు కట్టుబడినవారు అత్యాచారములను సహిస్తున్నారు,.....
నీవు వచ్చి ప్రపంచములో మరలా దయాధర్మాల తీగను నాటి పో రా,......
ఆకాశ సింహాసనమును వదిలి ఈ భూమి పైకి వచ్చేయ్, వచ్చేయ్.....
యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారతా,...
అభ్యుత్థానమ్ అధర్మస్య తదాత్మానం సృజామ్యహం

కాని ఈ రోజు జనులకు భగవంతుడే అవతరించి ధర్మమును మరలా స్థాపన చేయిస్తున్నారని తెలియనే తెలియదు.

## అలౌకిక మాత - పిత ద్వారా అపారమైన సుఖమును, పరమ శిక్షకులు, పరమ సద్గురువు పరమాత్మ ద్వారా శ్రేష్ఠ శిక్షణలు

ఇప్పుడు జ్ఞానాభిలాషులు, పవిత్రతా ప్రేమికులైన మాతలు-కన్యలు-సోదరులు శాంతి వాతావరణములో పూర్తిగా ఈశ్వరీయ జ్ఞానమును అధ్యయనము చేయుటలో లగ్నమైపోయారు. వారికి తమ జీవితములో అపారమైన ఆత్మిక సుఖము అనుభవమయింది. ఇప్పుడు వారి మనసులు ఆ పాట పాడుతూ ఉండవచ్చు.

నేడు మా అందరికీ అంతులేని ప్రకాశము (మెరుపు)
నేడు మా మనసు హర్షితముగా ఉన్నది
జ్ఞానము ద్వారా అతిసుందరమైన మూడు లోకాలు చూచాము
జ్ఞానము ద్వారా అతిసుందరమైన లీల చూచాము
ఎంత ఆనందము! ఆహా! ఎంత ఆనందము ఆహా!
ఓహో! నాకు ఈనాడు అనంతమైన ప్రకాశము

ఈ ప్రకారముగా ముందు కంటే చాలా శాంతిగా పూర్వకముగా అలౌకిక కార్యములు జరగసాగాయి. లోక మర్యాదల పరీక్షలను దాటి, కఠిన సమస్యలను సహించిన తర్వాత ఇప్పుడు ఆధ్యాత్మికతలోని ఇతర విషయాలలో మంచి శిక్షణ లభించసాగింది. ఈ చదువును వర్ణించుట ప్రారంభిస్తే చాలా విస్తారమైనందున దానిని లెక్కించుట చాలా కష్టము. కాని సార రూపములో చెప్పవచ్చు. స్వయము సంబంధీకుల అత్యాచారముల పరిణామ స్వరూపమేమంటే మా దేహ సంబంధములను సన్యసించిన తర్వాత ఇప్పుడు బాబా మమ్ములను వివిధ రకములైన శ్రేష్ఠమైన త్యాగము చేయుట కొరకు తయారు చేశారు. మా మనస్సును, వాచా, కర్మణాలోను పూర్తిగా నిర్వికారముగా తయారు చేయుటకు ప్రతి నిత్యము సత్య జ్ఞానములోని అమూల్యమైన రహస్యములను అర్థము చేయించారు.

## లౌకిక చదువు (అధ్యయనము) మొదలైనది

బాబా మాకు మొదట ఈ పాఠమును చదివించారు - మీరందరూ మరజీవా జన్మ తీసుకున్నారు. మీ లౌకిక సంబంధీకులు మీతో సంబంధమును తెంచుకున్నారు అనగా మీరు వారికి మరణించినట్లే. ఎవరైనా మనిషి చనిపోతే మరో జన్మ తీసుకుంటారు. వారికి వెనుక జన్మలోని మిత్ర సంబంధీకులు, వారి గత జన్మ వృత్తాంతమేదియు గుర్తుండదు. అలాగే మీరు లౌకిక సంబంధీకుల నుండి జీవించి ఉండే మరణించాలి. ఇప్పుడిక్కడ మీరు నూతన జన్మ అనగా మరుజీవా జన్మ తీసుకున్నారు. కనుక ఇప్పుడు మీకు కూడా పాత జీవితము, పాత సంబంధములు గుర్తు రాకూడదు. మీరిప్పుడు పరమపిత పరమాత్మని ఒడి తీసుకున్నారు అనగా మీరు వారి పిల్లలుగా అయ్యారు అనగా ఇప్పుడు మీరు ద్విజులు లేక బ్రాహ్మణులుగా అయ్యారు. బ్రహ్మా ముఖవంశావళి బ్రాహ్మణులుగా అయ్యారు కనుక పిల్లలైన మీ బుద్ధి యోగము ఒక్క పరమపిత పరమాత్మతోనే ఉండాలి. ఒకవేళ మీ బుద్ధిలో దేహసంబంధీకుల స్మృతి వస్తూ మనసులో ఈశ్వరీయ సంబంధము విస్మృతి కలుగుతూ ఉంటే మీరు ఈశ్వరీయ జన్మ సిద్ధ అధికారమును అనగా స్వర్గ స్వరాజ్యము ప్రాప్తి చేసుకోలేరు.

భలే కొన్ని కుటుంబాలు పూర్తిగా ఈశ్వరీయ యజ్ఞములో ఆత్మ సమర్పణ చేసుకున్నారు. కాని ఇప్పుడు బాబా వారికి మీరు ఆత్మిక సంబంధముతో వ్యవహరించండి అని చెప్పారు. ఇప్పుడు మీరందరూ ప్రభు వత్సలు లేక యజ్ఞ వత్సలు. కనుక ఇక్కడ ఎవరైతే మాతా - పితలున్నారో వారికి తమ లౌకిక పిల్లలను గురించి చింత చేయనవసరము లేదు. ఎందుకనగా ఇక్కడ వారికి ఆహార-పానీయాలు, బట్టలు మొదలైనవి సరిగా లభిస్తున్నవా లేదా అని చింతించే అవసరము లేదు. అందరి పాలన, రక్షణ యజ్ఞ మాత - పితల కర్తవ్యము. అందరి సంబంధము వారితోనే ఉండాలి. ఈ విధమైన శిక్షణ లభించినందున, ఈ నియమానుసారము నడిచినందు వలన యజ్ఞ వత్సలలో మిగిలి ఉన్న మోహము, మమత, దేహ సంబంధీకులతో ఉన్న కొద్ది ఆకర్షణ కూడా సమాప్తమౌతూ పోయింది. ఇప్పుడు అందరి మధ్య పరస్పర ఆత్మ - ఆత్మ భాయి - భాయి లేక సోదరీ - సోదర పవిత్రమైన శుద్ధమైన స్నేహయుక్త సంబంధముండినది, మిగిలిన అన్ని సంబంధాలు పరమపిత పరమాత్మతోనే జోడింపబడినది. వారు యజ్ఞ మాతా - పితల ఆదేశ, నిర్దేశములు, ఈశ్వరీయ నియమాల అనుసారమే నడవసాగారు.

మరోవైపు బాబా మాకు కర్మేంద్రియాల విషయములో చింతన, వాటి పై గల ఆసక్తిని త్యాగము చేయు శిక్షణనిచ్చారు. పిల్లలూ, ఇప్పుడు మీరు కర్మేంద్రియాల పై కూడా అధికారము సంపాదించుకోవాలి. పాత సంస్కారాల వలన మీ మనసులో చాలా సార్లు అశుద్ధ సంకల్పాలు ఉత్పన్నమౌతాయి. వాటిని మీరు యోగ బలము, జ్ఞాన బలముల ద్వారా శుద్ధము చేసుకుంటూ పోతారు. కాని ఇప్పటి నుండి మీ కర్మేంద్రియముల ద్వారా ఎలాంటి వికర్మలు జరగరాదు. కర్మేంద్రియాల ద్వారా మీరు ఏదైనా జ్ఞాన విరుద్ధమైన కర్మలాచరిస్తే మీకిప్పుడు 100 రెట్ల దండన లభిస్తుంది. ఎందుకనగా మొదట మీరు అజ్ఞానులుగా ఉండేవారు, అజ్ఞాన వశమయ్యే ఆ కర్మలు చేస్తూ ఉండేవారు. కాని ఇప్పుడు మీకు మీ స్వరూపము, స్వధర్మము, లక్ష్యము, పురుషార్థముల స్పష్టమైన జ్ఞానము లభించినది. స్వయమును ఈశ్వరుని సంతానమని నిశ్చయము చేసుకున్న తర్వాత, జ్ఞానము లభించిన తర్వాత ఎవరైనా వికర్మలు చేస్తే వారికి అనేక రెట్ల శిక్షలు లభించుట నిశ్చితము. కనుల ద్వారా చెడు దృష్టితో చూడరాదు, నోటి ద్వారా చెడు మాటలు మాట్లాడరాదు, చెవుల ద్వారా చెడు మాటలు వినరాదు. పరమపిత పరమాత్మ స్మృతిలో స్థితమై అనాసక్త భావముతో శుద్ధ భోజనమే స్వీకరించాలి, సదా హర్షిత ముఖము, ప్రసన్న వదనమునే కలిగి ఉండాలి - ఈ శిక్షణలన్నియు బాబా మాకు తమ ప్రాక్టికల్ జీవితమును ఆదర్శముగా మా ముందుంచి స్పష్టముగా తెలిపారు. రాజకులోచితముగా వ్యవహరించుటకు, సభ్యతగా నడుచుకొనుటకు కూడా చాలా మధురముగా ప్రేరణదాయకమైన రీతిలో శిక్షణనిచ్చారు.

## నిద్రావస్థను సతోగుణిగా తయారు చేసుకొనుటకై గమనముంచుట

నిద్రావస్థను కూడా సతోగుణిగా తయారు చేసుకొను యుక్తులను బాబా తెలిపించారు. నిదురించుటకు ముందు యజ్ఞవత్సలు ప్రతి ఒక్కరు కొంత సమయము ఈశ్వరీయ స్మృతిలో తప్పక కూర్చోవాలనే నియమమును నిర్ధారించారు. చాలా సార్లు బాబా రాత్రి రెండు గంటలకు యజ్ఞవత్సలు నిదురించే చోటుకు వచ్చి తనతో వచ్చిన

పిల్లలకు నిదురించే పిల్లలను చూపి - చూడండి, వీరి ముఖమును చూస్తేనే వీరు ఈశ్వరీయ స్మృతిని అభ్యాసము చేస్తూ సతోగుణి నిద్రలో నిదురిస్తున్నారని అనగా సుఖపూర్వకముగా విశ్రమిస్తున్నారని అర్థమౌతుంది, కాని ఈ పిల్లలను చూడండి వీరు తమోగుణి నిద్రలో అచేతనావస్థలో పడుకొని ఉన్నారని చెప్పేవారు.

ఈ ప్రకారము కర్మేంద్రియాల విషయములో, పదార్థములందు ఆసక్తిని త్యాగము చేయు, కర్మేంద్రియాల ద్వారా వికర్మలను త్యాగము చేయు పాఠమును ప్రాక్టికల్ జీవితములో పక్కా చేయిస్తూ - చేయిస్తూ కొన్ని సంవత్సరములలోనే మానసిక శుద్ధి కొరకు చాలా శిక్షణలనిచ్చారు. పిల్లలూ, సంకల్పాలు శుద్ధముగా లేకుంటే కర్మేంద్రియాలతో చెడు కర్మలే జరిగిపోతాయి. కనుక ఇప్పుడు మనసును పూర్తిగా శుద్ధము చేయండి. మీరు ఎంతెంత ఆత్మిక స్మృతిలో, ఈశ్వరీయ స్మృతిలో ఖుషీగా ఉంటారో అంత మనసు శుద్ధమవుతుంది. రానున్న మహా వినాశనమునకు ముందే మీరు మీ మనసును శుద్ధముగా చేసుకోకుంటే మీకు సత్యయుగ సృష్టిలో జీవన్ముక్తి పదవి, దేవ పదవి లభించదు. మీరు త్రేతాయుగములో క్షత్రియులుగా జన్మించవలసి వస్తుంది కనుక హెచ్చరికగా ఉండండి లేకుంటే చాలా నష్టపోతారు. ఇప్పుడే పురుషోత్తమ సంగమయుగములో జ్ఞానమను స్వదర్శన చక్రమును ధరించుట వలన మీ మనసులోని ఆసురీ సంకల్పాలు నిర్మూలమవుతూ పోతాయి......

### దివ్యగుణ ధారణపై గమనము

బాబా అంతర్ముఖత, గంభీరత, సహనశీలత, నమ్రత మొదలైన దివ్య గుణములను ధారణ చేయుటకు కూడా జ్ఞానములోని నిగూఢమైన రహస్యాలను తెలిపించారు. దాని ద్వారా యజ్ఞ వత్సల జీవితములో దివ్యత, సంతోషము రోజురోజుకు వృద్ధి చెందుతూ పోయాయి.

### యజ్ఞ మాత – పితల ద్వారా అలౌకిక శిక్షణ, పాలన

బాబా, ఓంరాధలను ఎవరినైతే మనము యజ్ఞ మాతా - పితలని అలౌకిక పేరుతో స్మృతి చేస్తామో, వారు యజ్ఞ వత్సలకు ఆహార - పానీయాలు మొదలైన సౌకర్యములన్నిటినీ చేకూర్చారు. యజ్ఞ వత్సలు ఎంత సుఖమును అనుభవించారంటే, వారికి యజ్ఞ మాతా - పితల నుండి ఎంత స్నేహము లభించిందంటే వారికి స్వర్గ సుఖములో కూడా హేయమనిపించేవి. అంతేకాక వారు ఈ ప్రాపంచిక అనగా దేహసంబంధాల జ్ఞాపకాలు కూడా మరచిపోయారు. ఓహో! ఈ పురుషోత్తమ సంగమయుగములో ఈ ధర్మ మాతా - పితల ద్వారా లభించిన నిష్కామ, శుద్ధమైన ఆత్మిక ప్రేమను వర్ణించుట అసాధ్యము, అసంభవము. ఈ ప్రేమ కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా లభించదు. ఈ పృథ్వి పై ఈశ్వరుని పాలన తీసుకొను సువర్ణావకాశము కల్పమంతటిలో ఇప్పుడు మాత్రమే ఆత్మలకు లభిస్తుంది. ఈ పాలనను అనుభవము చేసిన గోప-గోపికలకు మాత్రమే ఈ సుఖము తెలుసు. ఇతరులెవ్వరికీ తెలియదు. ఈ రాజఋషి కులములో బాబా కేవలము తండ్రి, శిక్షకులు, ధర్మ- జ్ఞాన దాతల పాత్ర చేయుటే కాక వారు తమ వత్సలను అతి ప్రేమతో విహరించుటకు కూడా సాగర తీరమునకు తీసుకెళ్ళేవారు, పిక్నిక్ కూడా చేయించారు. వారి ఆట పాటలకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయించారు. వారిలో ఎవరికైనా అనారోగ్యముగా ఉంటే వారికి తగిన చికిత్స చేయించుటకు, వారి సేవ కొరకు అన్ని విధములైన ఏర్పాట్లు కూడా చేయించారు. ఏ వస్తువుకు కూడా లోపము చేయలేదు. ఎంత మంచి లౌకిక మాతా - పితలైన ఇటువంటి సుఖము, ఇటువంటి గొప్ప ప్రేమ, ఇటువంటి లాలన, పాలన ఎప్పుడు కూడా ఇవ్వలేరు. బాబాయే తల్లి పాత్ర కూడా చేశారు. భక్తి మార్గములో ఓ ప్రభూ! తల్లివి నీవే, తండ్రివి నీవే, నీ కృపతో అపారమైన సుఖము లభిస్తుంది అని భగవంతుని ద్వారా ఏ శుభ కోరికను వ్యక్తపరుస్తున్నారో దానిని ప్రాక్టికల్‌గా యజ్ఞవత్సలు ఈ జ్ఞానమార్గమందు పరమపిత పరమాత్మ శివుడు ప్రజాపిత బ్రహ్మ శరీరములో దివ్య ప్రవేశము గావించినపుడు అనుభవము చేశారు. వారు మాత - పితల రూపములో ఆత్మలకిచ్చిన ప్రేమ ఎటువంటిదనగా యజ్ఞ వత్సలు మనసు - చిత్తములో కూడా ఎప్పుడూ అటువంటి ప్రేమ లభిస్తుందని సంకల్పము కూడా చేయలేదు. అందువలన వారి మనసు హర్షోల్లాసముతో ఇలా పాడసాగింది.

**నేను ఓంమండలికి వచ్చినప్పటి నుండి నాకు సుఖఘడియలు వచ్చేశాయి**

**ప్రభువుతో ప్రీతి జోడింపబడినది, సుఖముగా ఉన్నాను నాకు సుఖఘడియలు వచ్చేశాయి**

**మనసును వశపరచుకొనే మంత్రము లభించింది, ఒక్క క్షణములో**

దివ్య దృష్టి లభించింది, క్షణములో వైకుంఠము కనిపించింది
ఓ సఖీ నేను కృష్ణునితో రాస్ చేశాను.......ఓ సఖీ
సుఖ దు:ఖముల అగ్నికి అతీతమై సుఖప్రదమైన సమాధిని పొందాను
సుఖ ఘడియలు వచ్చాయి, నాకు ఒక్క క్షణము కూడా పట్టలేదు ఓ సఖీ......
జ్ఞానమృతము లేక తల్లడిల్లాను, ఇక ఒక్క ఘడియ కూడా విడనాడను
నేనిప్పుడు ప్రభువు చేతిలో ఉన్నాను, తనువు – మనసుల తలంపు మరిచాను
సుఖ ఘడియలు వచ్చేశాయి, నేను జీవించే మరణించాను,
ఓం మండలికి వెళ్ళినప్పటి నుండి......

## రాజసూయ అశ్వమేధ అవినాశి జ్ఞాన యజ్ఞము

ఇప్పుడీ జ్ఞాన యజ్ఞమును దేనినైతే అశ్వమేధ అవినాశి జ్ఞానయజ్ఞమని కూడా పిలిచేవారో దానిని ముఖ్యముగా ఓంరాధగారే సంభాళిస్తూ ఉండినారు. ఆమె ఒక బాలబ్రహ్మచారిణి లేక ఒక కన్య అయినా యజ్ఞపిత లేక పితాశ్రీ వారినే ఉత్తరాధికారిగా నిలబెట్టారు. ఎందుకనగా ఆమె ఈశ్వరీయ జ్ఞానమును, దివ్యగుణాలను ధారణ చేయుటలో మిగిలినవారందరికంటే ముందుండేది. వారి జీవితము, పురుషార్థము మిగిలిన యజ్ఞవత్సలందరికంటే అధికముగా ఉన్నతంగా ఉండేవి. వారిని చూస్తూనే సర్వ దివ్యగుణాలమూర్తి వలె కనిపించేవారు. జ్ఞానవీణావాదనలో అందరికంటే నేర్పరి, వారికెవరూ సాటిలేకుండిరి. కనుక వారిని యజ్ఞమాత రూపములో యజ్ఞవత్సలందరూ, శారీరిక వయసులో ఆమెకంటే ఎంత పెద్దవారిగా ఉన్నా గౌరవించేవారు. ఎంత గౌరవించేవారంటే వారి లౌకిక తల్లి కూడా వారిని 'మమ్మా' అని సంబోధించేవారు. ఎందుకనగా ఇప్పుడామె జగదంబ, అంతేకాక వారితో అందరికీ ఆత్మిక సంబంధము లేక జ్ఞాన సంబంధము ఏర్పడింది. బాబాకు ఆమె కూడా యజ్ఞ వత్సనే అనగా పుత్రిక, కాని బాబా కూడా వారిని మమ్మా లేక అమ్మా(మా) అని మధురముగా పిలిచేవారు. అప్పుడప్పుడూ 'బేటీ'(కూతురా) అని కూడా పిలిచేవారు. ఆమె ఈ శివశక్తి దళమునకు నేర్పరి అయిన సేనాధిపతి. శివశక్తులను జ్ఞానరూపి అస్త్రశస్త్రాలతో, దివ్య గుణాలతో అలంకరిస్తూ ఉండేవారు. ఎలాగైతే ఓం రాధగారిని యజ్ఞ వత్సలంతా మమ్మా, అమ్మా, మాతేశ్వరీ లేక యజ్ఞ మాత అని పిలిచేవారు. అలా ఓం బాబాను వారందరూ బాబా, పితాశ్రీ లేక యజ్ఞ పిత అని పిలిచేవారు. చివరికి వారి లౌకిక పత్ని, సోదరి కూడా వారినెప్పుడూ ఆత్మిక సంబంధముతో బాబా అనే పిలిచేవారు. బాబా కూడా వారిని బేటీ లేక బచ్చీ(అమ్మాయి) అని పిలిచేవారు. యజ్ఞ మాత కూడా వారిని సదా బాబా లేక పితాశ్రీ అని మధురముగా సంబోధిస్తూ ఉండేవారు.

## ప్రజాపిత బ్రహ్మా – జగదంబ సరస్వతి అను పేర్ల సార్థకత

ఆ రోజులలోనే పరమపిత పరమాత్మ శివుడు బాబా శరీరమును ఆధారముగా తీసుకుని ఈ దాదా లేక బాబాయే ప్రజాపిత బ్రహ్మ అని వారి పరిచయమును కూడా ఇచ్చారు. ఎందుకనగా వారి నోటి ద్వారా పరమపిత శివుడు శూద్రులను అనగా వికారీ స్త్రీ - పురుషులను మరుజీవా జన్మనిచ్చి సత్యమైన బ్రాహ్మణులు(పవిత్రులు)గా లేక ద్విజులుగా చేస్తున్నారు, సత్యయుగ పావన సృష్టిని స్థాపన చేస్తున్నారు. అంతేకాక ఓం రాధ లేక మమ్మాయే యజ్ఞమాత సరస్వతి అని, వారే బ్రహ్మకు సర్వోత్తమ జ్ఞాన - నిష్ఠ పుత్రికగా గాయనము చేయబడినదని కూడా శివుడు తెలిపించాడు.

## దీని పేరు రాజసూయ అశ్వమేధ అవినాశి జ్ఞాన యజ్ఞము – ఎందుకు?

ఈ యజ్ఞమును 5 వేల సంవత్సరములకు పూర్వమునకు కూడా రాజసూయ అశ్వమేధ అవినాశి జ్ఞానయజ్ఞమని అంటూ వచ్చారు. ఎందుకనగా ఇక్కడ మనస్సనే గుర్రమును యోగాగ్నిలో స్వాహా చేసి సత్యయుగములో విశ్వ స్వరాజ్యమును ప్రాప్తి చేసుకొనుటకే జ్ఞానమును జీవితములో ధారణ చేస్తారు. 5 వేల సంవత్సరముల క్రితము కూడా గీతా యుగములో భగవంతుడు పాండవులతో ఈ యజ్ఞమును చేయించారు, ఇప్పుడు మరలా వారే దీనిని స్థాపన చేశారు. ఈ యజ్ఞమే ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయము

అను పేరుతో కూడా ప్రసిద్ధమైనది. ఎందుకనగా పరమపిత పరమాత్మ శివుడు సహజ జ్ఞానము, సహజ రాజయోగముల ద్వారా మనుష్యులను దేవతలుగా లేక నరుని శ్రీనారాయణ పదవికి, నారిని శ్రీలక్ష్మీ పదవికి యోగ్యులుగా తయారు చేయుటకై ప్రజాపిత బ్రహ్మ సాకార మాధ్యమము ద్వారా దీనిని స్థాపన చేశారు. జ్యోతి స్వరూపుడైన పరమపిత పరమాత్మ శివుడే ప్రతి రోజు పరంధామము నుండి బ్రహ్మ శరీరములో ప్రవేశించి వారి నోటిని ఆధారముగా లేక అప్పుగా తీసుకుని మనుష్యాత్మలను పతితుల నుండి పావనులుగా చేయుటకై సహజ గీతాజ్ఞానమునిచ్చి సహజ రాజయోగమును నేర్పుచుండేవారు. కాని అతి ప్రసిద్ధులైన పరమపిత ఆ గుప్త సాధారణ వేషము(శరీరము)లో ఉన్నందున జనులు భ్రాంతితో పితాశ్రీ అనగా బ్రహ్మబాబానే యజ్ఞ స్థాపకులుగా లేక బ్రహ్మకుమారీ సోదరీ - సోదరుల గురువుగా అనుకుంటూ వచ్చారు. అజ్ఞాన వశమై వారి పై నిందలనే జిల్లెడు పూలను చల్లుతూ వచ్చారు! కాని పరమపిత శివుడు, ప్రజాపిత బ్రహ్మ, మాతేశ్వరి సరస్వతి ముగ్గురూ పతితుల నుండి పావనముగా చేయు కర్తవ్యమును యధారీతిగా చేస్తూనే ఉండినారు.

### యజ్ఞవత్సలకు ఆత్మిక కళ్యాణము, విశ్వ సేవ కొరకు శిక్షణ

ఈ విధముగా శివబాబా, బ్రహ్మబాబా, జగదంబ సరస్వతి ముగ్గురు జ్ఞానవత్సలందరికీ జ్ఞానశృంగారముతో చక్కగా శృంగారిస్తూ ఉండినారు. వారు పిల్లలకు యోగ తపస్సులో అత్యధికముగా అభ్యాసము చేయించి విశ్వములో అధ్యాత్మిక సేవ చేయుటకు తయారు చేస్తూ ఉండినారు. వకీళ్లు, డాక్టర్లు, వ్యాపారులు, టీచర్లు, గృహస్థులు, సాధువులు ప్రతి ఒక్కరికీ ఈ సర్వోత్తమ ఈశ్వరీయ జ్ఞానమును ఏ విధముగా తెలిపించి వారి కళ్యాణము చేయాలో అందుకొరకు వారు యజ్ఞ వత్సలకు శిక్షణనిస్తూ ఉండినారు. ప్రపంచ దృష్టి నుండి, శబ్దముల నుండి దూరమై అందరూ తమ యోగజ్వాలలో ఆత్మను శుద్ధము చేసుకుంటూ ఉండినారు, స్వయములో శక్తిని కూడా నింపుకుంటూ ఉండినారు.

## అపకారము చేయువారికి కూడా ఉపకారము –

## సేవాకార్యము కొరకు నియమాలు

అయిదారు సంవత్సరముల తర్వాత ఒకరోజు శివబాబా బ్రహ్మబాబా మాధ్యమము ద్వారా కొంతమంది జ్ఞాననిష్ఠలో ఉండు కన్యలకు "ఇప్పుడు మీ స్థితి పరిపక్వమైనది, ఇప్పుడు మీరు మీ లౌకిక తల్లిదండ్రుల వద్దకు, పరివారము వద్దకు ఇంటికి వెళ్లాలి. ఎవరైతే మీకు అపకారము చేశారో వారికి కూడా ఉపకారము చేయాలి. వారు ఆ సమయములో మిమ్ములను గుర్తించనందున మీ పై అత్యాచారాలు చేశారు. ఇప్పుడు మీరు వారి వద్దకు వెళ్లి వారి కళ్యాణము కూడా చేయండి. మొదట ఇంటివారికి మేలు చేయాలి అను సామెత కూడా ఉంది (ఛారిటీ బిగిన్స్ అట్ హోమ్\Charity Begins at Home). ఏ యజ్ఞవత్సలను లేక బ్రహ్మకుమారీలను వారి లౌకిక తల్లిగారింటికి జ్ఞానమిచ్చుటకు పంపినారో వారిలో మనోహరఇంద్రగారు కూడా ఒకరు. ఈ విషయములో వారు వ్రాసిన క్రింది విషయములు చదవదగినవి.

### సేవాకార్యము కొరకు బాబాగారి ద్వారా తెలిపించబడిన నియమాలు

బాబా మమ్ములను మా లౌకిక ఇంటికి వెళ్లి జ్ఞాన సేవ చేయుటకు ఆజ్ఞాపించినప్పుడు వారు దానితో పాటు 6 విశేషమైన విషయముల గురించి జాగరూకులై ఉండమని శిక్షణనిచ్చారు. బాబా ఇలా చెప్పారు - బిడ్డా, మీరు మీ లౌకిక సంబంధీకుల వద్దకు వెళ్లి నిల్చున్నప్పుడు మొదటిది - మీ స్థితి ఎంత ఆత్మనిష్ఠలో ఉండాలంటే వారికి మీ నుండి లేశ మాత్రము కూడా దేహ సంబంధముల వాసన కనిపించరాదు. మిమ్ములను చూస్తూనే వారికి ఈమె నా కూతురు, సోదరి అను భావములు రాకూడదు. వారి మనస్సులో మోహము జాగృతము కారాదు. మిమ్ములను చూస్తూనే వారికి మీరు శక్తి రూపములోనే కనిపించాలి. రెండవది - వారిపై మీరు ఆత్మిక ప్రభావము ఎంతగా చూపాలంటే వారు మిమ్ములను చూస్తూనే మోహవశమై ఆలింగనము చేసుకోరాదు. మూడవది - మీరు వారి వద్ద పాలు, పండ్లు మొదలైన శుద్ధమైన ఆహారము మాత్రమే స్వీకరించాలి. ఇంకే ఇతర ఆహార పదార్థములు తీసుకోరాదు. నాలుగవది - మీ కొరకు వారి ధనము ఒక్క పైస కూడా ఖర్చు చేయరాదు ఎందుకనగా ఇప్పుడు మీరు ఈశ్వరీయ కులమునకు చెందినవారు. మీరు యోగ భట్టీలో ఉన్నట్లుగా భావించండి. బిడ్డా, ఇతరుల ధన

ప్రభావము, అన్న ప్రభావము మనస్సు పై చాలా పడుతుంది. అందువలన మీరు వారి ధనమును కాని, వారి చేతులతో వండిన భోజనమును కాని స్వీకరించరాదు ఎందుకనగా వారు మనోవికారములపై విజయము ప్రాప్తి చేసుకొను పురుషార్థము చేయడము లేదు. ఐదవది, మీరు వారికి ఈశ్వరీయ జ్ఞానమిచ్చి వారి దృష్టికోణమును పరివర్తన చేయాలి. మీరు ఈ జ్ఞానము ద్వారా మీ జీవితాలను ఎలాగైతే శ్రేష్ఠముగా చేసుకున్నారో వారికి వివరించి వారి జీవితాలను కూడా శ్రేష్ఠముగా తయారు చేసుకొనుటకు బలమైన ప్రేరణను కలుగజేయాలి. ఆరవది - మీరు వారికి ఈశ్వరీయ జ్ఞానమునిచ్చుటలో ఎంత లగ్నముతో, ఎంత నిష్ఠతో, ఎంత శ్రమకూర్చి కార్యము చేయాలంటే వారు కూడా దానితో ప్రభావితులై లాభాన్వితులై ఉత్సుకతతో, జిజ్ఞాసతో అలౌకిక అనుభవము చేయుటకై మీ వెంటనే ఈ సత్సంగములోకి వచ్చేయాలి.

## కొన్ని సంవత్సరములు యజ్ఞములో ఉన్న తర్వాత లౌకిక ఇంటివైపు ప్రయాణము

ఈ విధముగా ఈశ్వరీయ ఆదేశములను, సందేశములను తీసుకొని ఐదారు సంవత్సరములు నిరంతరము యజ్ఞములో తపస్సులో ఉండిన తర్వాత మేము కరాచి నుండి హైదరాబాదుకు వెళ్లాము. ప్రయాణము చేయునపుడు మేము మంచి అంతర్ముఖతను ధారణ చేశాము. ఈశ్వరీయ జ్ఞానములోని అలౌకిక విషయాల గురించి మననచింతనను రసాస్వాదన చేయు ఆనందములోనే ఉండినాము. చివరికి నేను నా లౌకిక ఇంటికి చేరుకున్నాను. ఇతర సోదరీలు కూడా వారి వారి లౌకిక నివాసముల వైపు వెళ్లిపోయారు.

గత 5,6 సంవత్సరముల నుండి మేము లౌకిక సంబంధీకులతో కలిసి ఉండలేదు. కాని యజ్ఞమాత, యజ్ఞపిత ఆదేశ నిర్దేశములనుసారము మేము వారికి అప్పుడప్పుడు జాబులు వ్రాస్తూ ఉండినాము. అందులో కేవలము ఈశ్వరీయ జ్ఞానము మాత్రమే వర్ణించబడి ఉండేది. ఈశ్వరీయ జ్ఞానము ద్వారా వారి కళ్యాణము కూడా జరగాలనే ఆశయముతోనే జాబులు వ్రాసేవారము. మేము మా లౌకిక ఇంటికి ప్రయాణమై పోవుటకు ముందు, మా ఇంటి వారికి జాబు ద్వారా గాని, టెలిగ్రాము ద్వారా గాని మేము వస్తున్నామని తెలుపలేదు. వారు మరలా మా అంతకు మేము ఇంటికి వస్తామని ఆలోచించి కూడా ఉండరు. అందువలన అకస్మాత్తుగా నేను వచ్చుట చూచి వారు చాలా ఆశ్చర్యపడినారు. ఇంటిని సమీపించుటకు ముందే వీధిలో ఉన్న నా లౌకిక సోదరుని కుమార్తె , నేను వచ్చుట చూచి పరుగెత్తి ఇంట్లోకి వెళ్లి - " మన ఇంట్లో ఇంతకుముందు ఉండి ఓంమండలికి పోతూ ఉండి, ఇక్కడి నుండి వెళ్లిపోయిందే, ఆమె వస్తూ ఉంది " అని చెప్పింది. ఆమెకు నా పేరు గుర్తు లేదు ఎందుకంటే నేను హైదరాబాదు నుండి వెళ్లిపోయినపుడు ఆమె చిన్నపిల్ల. నేను వచ్చే సమాచారము విని మా ఇంటివారు చాలా ఆశ్చర్యపడినారు. వారికి ఆమె చెప్పిన మాట పై నమ్మకము కూడా కలుగలేదు. ఆమె మాటలు విని వారు గందరగోళముగా అటూ ఇటూ పరుగెత్తుతూ నన్ను చూచుటకు ఉత్సుకతతో ఉండినారు. వంట ఇంటిలో ఉన్న మా లౌకిక తల్లికీ సమాచారము వినిపించిన వెంటనే ఆమె చేతిలో ఉన్న పనినంతా అలాగే వదిలేసి ఏదైనా పెద్ద లాటరీ లభించినట్లు పరుగెత్తుకొని వచ్చింది.

నా లౌకిక తల్లి ఉన్న ఆ గది వద్దకు వెళ్ళుటకు కొన్ని మెట్లు ఎక్కి పోవలసి ఉండినది. నేను మెట్లన్నీ ఎక్కి ఇంటి తలుపు వద్దకు చేరుకునేసరికి నా లౌకిక తల్లి పరుగెత్తుకొని వంట ఇంటి నుండి ఆ వాకిలి వరకు వచ్చేసింది. ఆ వాకిలి బైట నేను, లోపల ఆమె నిలబడిపోయాము. తల్లి హృదయములో నిద్రించి ఉన్న మాతృ ప్రేమ బహుశా జాగృతమై ఉంటుంది. కనులు విశాలముగా తెరుచుకొని ఉండినవి. ఆమె చాలా సంతోషముగా ఆశ్చర్యచకితురాలై నన్ను ఒక్క కుదుపుతో తన బాహువులలో ఆలింగనము చేసుకోవాలన్నట్లు ఆమె హావభావాలుండినవి.

కాని........ నేను ఆ మెట్లలో చివరి మెట్టు పై నిలబడిపోయాను. అనుకోకుండానే నా చేయి వరదహస్తమై నిలబడిపోయింది. నా లౌకిక తల్లి కనుల నుండి కొన్ని అశ్రువులు రాలాయి. మొదట నేను ఆత్మిక దృష్టితో ఆమె వైపు చూస్తూ మౌనమూర్తి వలె నిలబడి తదేకంగా చూడసాగాను. అంతటితో ఆమె కూడా ఆగిపోయింది. ఒక్క నిముషము గడచి ఉండవచ్చు. నా నోటి నుండి ఆకాశవాణి వలె స్వతహాగా కొన్ని జ్ఞాన మాటలు అవ్యక్త స్థితిలో వెలువడినాయి.

## ఒక అపూర్వమైన సంభాషణ, సాటిలేని కలయిక

నేనిలా అన్నాను - మీ ఇంటి ద్వారము వద్ద ఎవరు నిలబడి ఉన్నారో చూడు. మేమెవరో గుర్తించావా? మేము శివశక్తులము. దూరదేశము నుండి వచ్చాము. మీ కొరకు ఈశ్వరీయ సందేశమును తెచ్చాము. ఇప్పుడు

నేను మీ లౌకిక పుత్రిక కాదు, నేనిప్పుడు ప్రభువు పుత్రికను. ఆ ప్రభువు, సర్వాత్మల తండ్రే స్వయముగా ఇతర ఆత్మలకు తెలుపుటకు మాకీ సందేశమిచ్చి పంపారు - " కొన్ని సంవత్సరాల తర్వాత ఈ కలియుగ మృత్యులోకము వినాశనము కానున్నది తర్వాత ఈ పృథ్వి పైన స్వర్గస్థాపన జరుగుతుంది అనగా సత్యయుగము రానున్నది. ఈ దు:ఖధామములో నివసిస్తున్న మనుష్యులు తమ వికర్మలు, అపవిత్ర సంస్కారముల వలన అనేక విధములైన దు:ఖములను అనుభవిస్తున్నారు. ఇప్పుడు మీరు సుఖధామమునకు వచ్చుటకు పురుషార్థము చేయండి. అచ్చట మీకు సంపూర్ణ సుఖము లభిస్తుంది! " చెప్పండి, మీరు వైకుంఠమునకు వస్తారా ? మీరిప్పుడు ఈ దు:ఖధామము నుండి ముఖాన్ని తిప్పుకుంటారా? జ్ఞానామృతమును త్రాగుతారా? అమర పదవిని ప్రాప్తి చేసుకొనుటకు పురుషార్థము చేస్తారా ? మా లౌకిక తల్లిగారు ఆశ్చర్యచకితులై ఏకాగ్రచిత్తులై ఈ మాటలు వింటూ లీనమై అలాగే నిలబడిపోయింది. ఇతరులు కూడా అలాగే నిలబడిపోయారు. ఆమె నన్ను ఆలింగనము చేసుకోలేదు. జ్ఞానము విన్న తర్వాత ఆమెకు నేను ఒక జ్ఞానగంగగా, ప్రభువు పుత్రికగా, యోగిని లేక శక్తిరూపముగా కనిపించాను. నా మాటలు విన్న వారి ముఖములో సంతోషచిహ్నాలు కనిపిస్తూ ఉండినవి. నిద్రించిన ఆత్మ మేల్కొని ఒడలు విరుచుకున్నట్లనిపించింది.

ఆమె ఇలా అన్నది - " నేను తప్పక స్వర్గమునకు వస్తాను. మీరు మమ్ములను వదిలి ఒంటరిగా ఎందుకు వెళ్ళిపోయారు ? మమ్ములను కూడా మీ జతలో తీసుకెళ్ళండి. ఈ మాటలంటూ ఆమె కనుల నుండి ప్రేమభాష్పాలు రాలసాగాయి. ఆమె సంతోషానికి అవధులే లేవు. ఆమె నన్ను మెల్లగా ఇంటి లోపలికి తీసుకెళ్తూ ఉండినది. ముందు ఆమె, వెనుక నేను. ఆమె పదే పదే వెనుకకు తిరిగి నా నడకను చూస్తూ ఆశ్చర్యపడుతూ ఉండినది. నేను కూర్చొనుటకు సరియైన స్థానమును వెతుకుతూ ఉండినది. ఒకసారి మంచముపై దుప్పటి పరచి ఇక్కడి కూర్చోండి అని, ఒకసారి కుర్చీ పై గద్దె నుంచి ఇక్కడ కూర్చోండి అని తిరగసాగింది. కాని అక్కడ కూర్చోబెట్టుటకు ఆమే ఇష్టపడలేదు. నేను క్రింద నేల పైననే నా ఆసనము ఏర్పాటు చేసుకున్నాను.

కొన్ని నిముషాలలోనే ఆమె ఆ పేటలోని జనులను, పరివార సభ్యులను ప్రోగు చేసుకొని వచ్చింది. నేను అరగంట సేపు వారిపై జ్ఞానవర్షము కురిపించాను. జ్ఞానము విన్న తర్వాత వారి భావములు పూర్తిగా మారిపోయాయి. అందరూ నా నుండి ఈశ్వరీయ జ్ఞానము వినాలని అభిలషించారు. నా జీవతము పూర్తిగా మారిపోయిందని అందరూ అనుభవము చేశారు.

నేను వారి వద్ద 7 రోజులుండినాను. చాలా మంది లౌకిక బంధువులు, ఇరుగు - పొరుగు వారు జ్ఞానము వినుటకు వచ్చేవారు. వాతావరణము ఒక సత్సంగము వలె తయారౌతూ ఉండినది. దాని వలన శ్రోతల మనసు పరివర్తనయింది. ఈశ్వరీయ జ్ఞానము పట్ల వారికున్న భ్రాంతులన్నియు తొలగిపోయాయి. చాలా మంది వ్యక్తిగతంగా కలుసుకొనుటకు కూడా వచ్చి మంచి అనుభవము చేసి వెళ్ళేవారు. నేనేమో జ్ఞాన-యోగ స్థితిలోనే స్థితమై ఉండేదానిని. ఈ విధంగా జ్ఞానము ద్వారా వారిని ప్రభావితము చేసి లాభాన్వితము గావించి, ప్రేరేపించాలనే షరతును పూర్తి చేశాను.

నేను కేవలము ఫలాహారమే తీసుకుంటూ వచ్చాను. అందుకు కూడా యజ్ఞ ధనమునే వినియోగించి శరీర నిర్వహణ చేసుకుంటూ వచ్చాను.

## లౌకిక తల్లి సత్సంగమునకు వచ్చుట

7 రోజులు పూర్తి అవుతూనే మా లౌకిక తల్లిగారు తమంతకు తామే నాతో - " నేను కూడా మీతో కరాచీకి వచ్చి మీ ఆశ్రమమును చూడాలనుకుంటున్నాను, అంతేకాక జ్ఞానము విని అలౌకిక అనుభవమును ప్రాప్తి చేసుకోవాలనుకుంటున్నాను" అని అన్నారు. వారి మాటలు నాకు ఆశ్చర్యమును, సంతోషమును కలిగించాయి. ఆశ్చర్యము ఎందుకంటే ఒకప్పుడు ఈ విషయములో నన్ను పూర్తిగా విరోధించిన మా తల్లి ఈ రోజు నాతో వచ్చి ఆ జ్ఞానమే వినాలనుకుంటున్నారు. ఇక సంతోషమెందుకంటే నా కర్తవ్యాన్ని పూర్తి చేయుటలో సఫలమయ్యాను, నాకు లభించిన ఈశ్వరీయ సందేశమును, నిర్దేశమును పూర్తి చేశాను.

## నాకు పరమపిత పరమాత్ముని సాక్షాత్కారమవుతుందా !

దారిలో మా తల్లిగారు నా ముందు తన కోరికను ఇలా వెలిబుచ్చారు - " నేను చాలా భక్తి చేశాను, కాని

నాకు సాక్షాత్కారము కాలేదు, మీరు నాకు భగవంతుని దర్శనము చేయించండి" మీరు ఏ సంస్థలో ఉన్నారో ఆ సంస్థ భగవంతుని చాలా త్వరగా సాక్షాత్కారము చేయిస్తుందని నేను విన్నాను. అయితే స్వయం నాకు దివ్య సాక్షాత్కారమైనప్పుడే నాకు విశ్వాసము కలుగుతుంది".

అందుకే నేను - " ఏ ఆత్మకు కూడా పరమాత్ముని సాక్షాత్కారము చేయించే సామర్థ్యము లేదు. ఈ శక్తి ఒక్క పరమాత్ముని వద్దనే ఉన్నది. వారే దివ్యదృష్టిదాత, దివ్యచక్షు విధాత. వారికి అందరి కర్మ కథలు కూడా తెలుసు. మీ అదృష్టములో సాక్షాత్కారము జరిగేది ఉంటే అవుతుంది, మీరు పూర్వ జన్మలలో శ్రేష్ఠమైన భక్తి చేసి ఉంటే, అటువంటి కర్మలేవైనా చేసి ఉంటే, లేక ఇప్పటి మీ స్వభావము అందుకు అనుకూలంగా ఉంటే మీకు సాక్షాత్కారమవుతుంది" అని చెప్పాను.

నేను పరీక్షలు దాటుకొని, లౌకిక తల్లితో యజ్ఞములోకి తిరిగి వచ్చాను. మా లౌకిక తల్లిగారికి అక్కడ ఇంకా అధికంగా జ్ఞానము స్పష్టము చేయబడింది. వారు వచ్చిన రెండు రోజులకే ఆమెకు ఒక అనుభవము జరిగినందున వారు చాలా సంతోషించారు. విషయమేమంటే యజ్ఞములో ధ్యానేశ్వరి లేక ధ్యాని అను మాత ఉండినారు. (ఇప్పుడు ఆమె అంబాలాలోని ఈశ్వరీయ విశ్వ విద్యాలయాల ఇన్‌ఛార్జి) వారు చాలా యోగయుక్తముగా ఉండేవారు. వారు మా లౌకిక తల్లిని కూర్చోబెట్టుకొని ఈశ్వరీయ జ్ఞానమును వినిపించారు. మొదట పాఠము చెప్పినప్పుడే వారు - " నీవు ఒక అనాది అవినాశి ఆత్మవు, శరీరము కాదు, నీ దేహాన్ని మరచిపో, దేహములోకి వచ్చినందున నిన్ను మనోవికారాలు చుట్టుముట్టాయి. ఇప్పుడు నీవు వికారాలను వదలి నిర్వికారిగా అయితే సత్యయుగ సుఖధామములోకి వెళ్లగలవు......" ఈ విధంగా చెప్తూ చెప్తూ వారు మా లౌకిక తల్లిని " మీ శరీరము పేరేమి? అని అడిగారు. అందుకామె - " నా శరీరము పేరు లక్ష్మి" అని చెప్పింది.

ధ్యానిగారు - " ఓ నీ పేరు లక్ష్మినా? ఇంతకుముందు నీవు సాక్షాత్ లక్ష్మిగానే ఉండినావు. కాని ఇప్పుడు నీవు నీ స్వరూపాన్ని మరచిపోయావు. నీ పేరు విన్ననూ నీకు నీ అప్పటి స్థితి గుర్తు రాలేదా? నీవు లక్ష్మి నుండి కులక్ష్మిగా ఎందుకయ్యావు? ఇప్పుడు మరలా సత్యసత్యమైన లక్ష్మిగా తయారు కండి, మొదట నీవు నిర్వికారిగా ఉండినావు, ఇప్పుడు ఆత్మనైన నీవు వికారిగా అయ్యావు. ఇప్పుడు మరలా మొదటి లక్ష్మిగా తయారవ్వు. మేలుకో, మేలుకో, నీ స్వరూపాన్ని గుర్తించి మరలా లక్ష్మిగా తయారుకండి"

**విదేహ స్థితి అనుభవము, లక్ష్మీ-నారాయణుల సాక్షాత్కారము**

ఈ మాటలు వింటూ వింటూ మా లౌకిక తల్లిగారు విదేహి స్థితిని అనుభవము చేశారు. ఆ స్థితిలో స్థితమౌతూ - అవుతూ వెంటనే వారికి దివ్యసాక్షాత్కారము జరిగింది. ఇది వారు పూర్వ జన్మలలో చేసిన భక్తికి ఫలమనుకోండి. ఆమె క్షీరసాగరము మధ్యలో ఒక బంగారు రాజమహలును చూచింది. అందులో ఒక సభ, ఆ సభలో సర్వాంగ సుందరి శ్రీలక్ష్మి, సర్వాంగ సుందరుడైన శ్రీ నారాయణ విరాజమానమై ఉండినారు, మా లౌకికతల్లిగారు మాకు ఈ అనుభవమును వినిపించి - నా మనస్సు ఆ దర్బారులోకి వెళ్లాలనుకొన్నది, కాని లోపలికి వెళ్లుటకు ధైర్యము చాల లేదు ఎందుకంటే నేను అపవిత్రము, వికారిని కదా అను సంకల్పము వస్తూ ఉండినది."

ఈ సాక్షాత్కారము వలన వారికి ఈశ్వరీయ విశ్వ విద్యాలయము పై నమ్మకము కుదిరింది. అప్పటికి ఆమె వచ్చి 7 రోజులయింది. జీవితాంతము అక్కడే ఉండాలనే కోరిక వెలిబుచ్చింది. ఆమె - " నేనిక్కడే ఉంటాను, ఇక్కడి వాతావరణము చాలా సాత్వికముగా ఉంది, ఆత్మకు చాలా శాంతి లభిస్తూ ఉంది". కాని అచ్చటే ఉండుటకు అనుమతి లభించలేదు, ఎందుకనగా పితాశ్రీ నాతో - " మీ పై అత్యాచారములు జరిగి మిమ్ములను ఇంటి నుండి తరిమేశారు, లేకుంటే మీరు ఇల్లు విడిచిపెట్టే అవసరమేముండినది? మీరు చిన్న వారైనందున వీరిపైనే ఆధారపడి ఉండినారు. కాని వీరు మీకు సహయోగమివ్వలేదు. అందుకే కదా మీరు ఇక్కడకు రావలసి వచ్చింది. కాని ఈమె ఇంటి పెద్ద. ఇంటిలో ఈమె మాట జరుగుతుంది, అందువలన ఈమె అచ్చటకు వెళ్లి ఇతరులకు కూడా జ్ఞానమిచ్చి, ఇంటిని ఆశ్రమంగా తయారుచేయాలి. బాబా మాటలు విని ఇంటిలో మంచి వాతావరణమును నెలకొల్పే లక్ష్యముంచుకొని వెళ్లిపోయారు.

### మరొక అనుభవము

ఈ విషయములో బ్రహ్మకుమారి హృదయపుష్పగారు వ్యక్తీకరించిన అనుభవమును సారరూపములో ఇచ్చట తెలుపుచున్నాము -

నేను హైదరాబాదుకు చేరునప్పటికి నాకు ఇలా అనుభవమవుతూ ఉండినది - "పరమపిత పరమాత్ముని సందేశమిచ్చుటకు పై నుండి ఈ పరాయి దేశములో అవతరించాను, అనగా ఆకాశవాణి వినిపించుటకు వచ్చాను".

నేను మా లౌకిక సంబంధీకులతో ఛాలెంజి చేసి - "ఇప్పుడు మేము వైకుంఠానికి వెళ్ళుచున్నాము. మా కొరకు పరమపిత పరమాత్మ విమానము పంపించారు. మేమా విమానములో ఎగిరి పోవునపుడు మీరు మమ్ములను చూస్తూ అలాగే ఉండిపోతారు, చాలా పశ్చాత్తాపపడతారు. తర్వాత ఏమీ చేయలేరు కనుక మేము శక్తులము ఆకాశవాణిగా చెప్తున్నాము - కొన్ని సంవత్సరముల తర్వాత ఈ కలియుగ సృష్టి నాశనమవుతుంది. అందరి మృత్యువు ఎదురులోనే ఉన్నది, కనుక ఇప్పుడు మీరు కూడా వైకుంఠమునకు వచ్చుటకు తయారు కండి. మేము మీకు పరమపిత పరమాత్ముని సందేశమిస్తున్నాము"

ఈ మాటలు విని మా లౌకిక తల్లిదండ్రులు, ఇతరులు చాలా ప్రభావితులయ్యారు. అందులో కొందరికి ధ్యానావస్థలో సాక్షాత్కారములు కూడా జరిగాయి. వారు మమ్ములను దేవీలు లేక శక్తి స్వరూపముగా భావించి మా మాటల పై గమనమిచ్చేవారు......

### దివ్యదృష్టిద్వారా సాటిలేని అనుభవము

#### యోగభట్టి దినచర్య – ఈశ్వరీయ కచ్చేరి

ఈ విధంగా మా లౌకిక సంబంధీకులకు కూడా ఈశ్వరీయ సందేశమిచ్చి, సుమారు మూడు వందల మంది యజ్ఞవత్సలు చాలా సంవత్సరములు ఆ 5 భవనాలలో సకల సదుపాయాలతో ఉండి, నియమపూర్వకముగా ఈశ్వరీయ విద్య నేర్చుకుంటూ ఉండినాము. వేరువేరు కుటుంబాలు, వేరువేరు సంస్కారాలు, అభిప్రాయాలు, వేరు వేరు వయస్సులో ఉన్నవారు, వేరు వేరు ఆర్థిక దశలలోని వారు, ఇంతమంది వ్యక్తులు, పరస్పర స్నేహముతో కలిసి ఉండుట - చిన్న విషయము కాదు. ఈ ఘోర కలియుగములో 4-6 మంది అన్నదమ్ములు(పిల్లలు) కూడా చాలా కాలము శాంతియుతంగా, స్నేహముతో కలిసి ఉండలేకున్నారు, కాని పరమపిత శివుడు, ఎవరైతే ప్రజాపిత బ్రహ్మ ద్వారా ఈ జ్ఞాన యజ్ఞమును రచించారో, వారి ప్రభావము వలన ఇన్ని సంవత్సరముల వరకు వందల మంది వ్యక్తులు యజ్ఞమాత-పితల అలౌకిక శిక్షణలను ధారణ చేస్తూ పరస్పరము స్నేహపూర్వకముగా కలిసి ఉండినారు, కలిసి పురుషార్థము చేస్తూ అందరూ తమ తమ సంస్కారములను శుద్ధము చేసుకొనుటకు ప్రయత్నిస్తూ ఉండినారు రకరకాలైన విఘ్నములు వచ్చాయి, యాత్రకు స్టీమరులో పోవునపుడు, స్టీమరుకు సముద్ర తుఫానులు, పెనుగాలులు, వేల్ అను పెద్ద పెద్ద చేపలు, సముద్రములోని రాతి బండలు, తిమింగలాలు మొదలైనవి వస్తాయో అలా ఈ జ్ఞాన-స్టీమరుకు కూడా చాలా విఘ్నాలు వచ్చాయి, వ్యక్తిగతంగా కూడా ప్రతి ఒక్కరికి ప్రతి నిత్యము అనేక విధములైన పరీక్షలొచ్చాయి. కాని పరమపిత పరమాత్మ అన్ని విధములుగా మార్గదర్శనము గావించి, సహాయమునందించి, బలమిచ్చి ఆ తుఫాన్లను పరీక్షలను దాటిస్తూ ఉండినారు. బాబా (ప్రజాపిత బ్రహ్మ) మమ్మా (జగదంబసరస్వతి)ల ఆదర్శ జీవితాల ద్వారా అందరికి అజేయమైన ఉత్సాహము, ప్రబల ప్రేరణ మార్గదర్శనము ప్రాప్తిస్తూ ఉండినాయి.

### సందేశ పుత్రికల ద్వారా దివ్యదృష్టినిప్పించు పాత్ర

ఏ యజ్ఞవత్సలకైతే దివ్యదృష్టి ప్రాప్తి అయి ఉండినదో అనగా ఏ పిల్లలైతే ధ్యానావస్థలో దివ్య సాక్షాత్కారాలు చేసుకుంటూ ఉండినారో, వారి ద్వారా కూడా శివబాబా చాలా అమూల్య సందేశాలను యజ్ఞనివాసులందరి కొరకు ఇస్తూ ఉండినారు అనగా ఈ కన్యలు, మాతలు సందేశపుత్రికలు అను పేరుతో పరిచితులుగా ఉండసాగారు. శివబాబా వారికి రాబోయే సత్యయుగ పావన దైవీ సృష్టిలోని ఆచార-వ్యవహారాలు, వారి జీవన పద్ధతి, రాజ్యభాగ్యము, వారి క్రీడా విశేషాలు - ఆనందము, వినోదము, మొదలైన దృశ్యాలు చూపించారు, అంతేకాక యజ్ఞవత్సలందరికి

అటువంటి వేషభూషణలు ధరింపజేసి అన్ని ప్రాక్టికల్‌గా చేసి చూపించమని ఆదేశించి, నిర్దేశించారు. ఈ విధముగా యజ్ఞవత్సలకు జ్ఞాన వికాసము కలుగుటే కాక వారికి మనోరంజనము కూడా జరుగుతూ ఉండినది. వారి నిశ్చయమనే పునాది కూడా అధికాధికంగా గట్టి పడుతూ ఉండినది. ఇది చూచి ఇప్పుడు మేము ఇటువంటి పావన సుఖమయ సృష్టిలో రాజ్యభాగ్యము ప్రాప్తి చేసుకుంటామని వారి సంతోషము కూడా పెరుగుతూ ఉండినది.

ఈ సందేశ పుత్రికలకు త్రికాలదర్శులు, దివ్యదృష్టిదాత అయిన పరమపిత పరమాత్మ శివుడు కొంతమంది యజ్ఞవత్సలు తమ సంస్కారాలలో పరివర్తన కానందున చేసిన ఏవైనా అకర్తవ్యాలు చేసి యజ్ఞమాతకు తెలుపకుండా దాచిపెట్టిన కర్మల గురించి కూడా ధ్యానావస్థలో సాక్షాత్కారము చేయించేవారు. మమ్మలనెవ్వరూ చూడలేదని, లేక మా మనసులోని సంకల్ప-వికల్పాల గురించి ఎవరికీ తెలియని భావించేవారు. సందేశపుత్రికలు వారి రహస్యాలను తెలిపినపుడు వారు దిగ్భ్రమ చెంది, భయపడి భవిష్యత్తులో అటువంటి తప్పులు చేయకుండా, శివబాబాకు వారు చేయు అన్ని కర్మలు తెలుసని జాగ్రత్తపడేవారు. సందేశ పుత్రికలు ధ్యానావస్థలో ధర్మరాజు పురములో వికర్మల పరిణామ స్వరూపంగా లభించే కఠినమైన శిక్షలను కూడా సాక్షాత్కారములో చూచేవారు. వారు ఆ దృశ్యాలను కూడా ఇక్కడ వర్ణించేవారు, అభినయించి చూపించేవారు. ధర్మరాజుపురములో వికర్మలకు శిక్షలెలా లభిస్తాయో యజ్ఞవత్సలందరికి తెలిపి అభినయించి చూపించేవారు. దానివలన యజ్ఞవత్సలు చెడు కర్మలు చేయకుండా, అటువంటి భయంకర శిక్షలకు అర్హులు కాకుండా రక్షింపబడేవారు. ఈ విధముగా ఇతర దివ్యసాక్షాత్కారములు కూడా జరుగుతూ ఉండినవి. వాటి ద్వారా చాలా శిక్షణలు లభించేవి. సందేశ పుత్రికలకు పరమపిత పరమాత్మ శివుడు పితాశ్రీగారి అనేక జన్మలను కూడా సాక్షాత్కారము చేయించేవారు. అంతేకాక సూక్ష్మలోకము, దేవపురము(స్వర్గము) సంపూర్ణ బ్రహ్మ లేక అవ్యక్త బ్రహ్మల సాక్షాత్కారము చేయిస్తూ, ఈ 'బాబా', మమ్మా' లే ప్రజాపిత బ్రహ్మ, జగదంబ సరస్వతులని, వీరు సర్వస్వము త్యాగము చేసి, అలసిపోకుండా నిరంతరము విశ్వసేవ, దివ్యగుణములను ధారణచేసి, నిర్వికార జీవితము, రాజయోగ విశేష అభ్యాసము చేసినందున ఈ అవ్యక్త స్థితిని ధారణ చేస్తారని కూడా తెలిపించారు.

ఈ విషయములో క్రింద లభించిన సందేశపుత్రి బ్రహ్మకుమారి హృదయమోహినిగారి (గుల్జార్ దాది) అలౌకిక అనుభవము కూడా చదివి తెలుసుకోదగినది.

### దివ్యదృష్టిని అనుభవము చేయుట

ఒకనాటి విషయము - పితాశ్రీ (బాబా)గారు పిల్లలైన మా అందరి కళ్యాణము కొరకు బాహ్య మౌనము,ఆంతరికమౌనము (లోపల అనగా మనసా వ్యర్థసంకల్పాల మౌనము, బాహ్యమనగా నోటి ద్వారా మాట్లాడకుండా శబ్దమునకు అతీతంగా పోవు అభ్యాసము చేయుట) ఉండుటకు ఒక వారము రోజుల కార్యక్రమమునిచ్చారు. మేము 300 మంది యజ్ఞవత్సలముండేవారము. యజ్ఞములో ప్రతి కార్యము పూర్వము వలెనే జరుగుతూ ఉండినది. కాని మౌనము, అంతర్ముఖతల కారణంగా వాతావరణము, ఆ దృశ్యము ఎంత అవ్యక్తముగా, ఆకర్షణీయంగా ఉండినదంటే యజ్ఞవత్సలందరూ నడుస్తూ-తిరుగుతూ ఉన్న సూక్ష్మఫరిస్తాలుగా కనిపిస్తూ ఉండినారు. ఇప్పుడు అంతర్ముఖత దినచర్య ప్రారంభించి రెండు మూడు రోజులై ఉంటుంది, ఒకరోజు సాయంకాలము నేను ఒక సోదరితో కూర్చొని, ఏకాంతము (ఒక్కరి స్మృతిలో) ఆత్మిక స్థితిలో స్థితమయ్యే అభ్యాసము చేస్తూ ఉండినాను, అకస్మాత్తుగా ప్రియమైన తండ్రి ఆ ప్రభువు ద్వారా నాకు దివ్యదృష్టి వరదానము లభించింది. నేను ఈ ప్రపంచము, దేహముల ఎరుక (తెలివి) నుండి దూరమైపోయాను. నేను దివ్యదృష్టి ద్వారా - " ఈ పితాశ్రీయే అవ్యక్త, సూక్ష్మ ప్రకాశమయ శరీరధారి రూపములో ఉండుట చూచాను. ఈ చర్మచక్షువుల ద్వారా పితాశ్రీని వ్యక్తరూపములో ఎలా చూస్తున్నానో అచ్చట అలాంటి ఆకృతే సూక్ష్మప్రకాశమయ శరీరధారి రూపములో అవ్యక్తబ్రహ్మను చూస్తూ ఉండినాను. చాలా మధురమైన చిరునవ్వుతో ఆ అవ్యక్త ఆకర్షణమూర్తి నా వైపు చూస్తూ ఉండినారు. ఇంత మాత్రము చూచిన వెంటనే నేను ధ్యానావస్థ నుండి క్రిందికి దిగి వచ్చాను. ఇప్పుడు నాకీ స్థూల ప్రపంచము అనుభవమవుతూ ఉండినది. బ్రహ్మబాబాగారి ఈ నూతన ప్రకాశమయ అవ్యక్త రూపమును చూచి నాకు చాలా ఆశ్చర్యము, దానితో పాటు సంతోషము కూడా కలుగుతూ ఉండినది. నాకు ఆశ్చర్యమెందుకు కలిగిందంటే, ఇంతవరకు సోదరీ సోదరులకు అనేక మంది దేవీదేవతలు, ఉదాహరణానికి రాధాకృష్ణులు, శ్రీలక్ష్మీ-శ్రీనారాయణ,

శ్రీసీత-శ్రీరాముడు మొదలైనవారు సాక్షాత్కారమయ్యేవారు. ఈ రోజు ఈ వింత సాక్షాత్కారమైనందున, నాకీ విషయము అర్థము కాలేదు - "ప్రత్యక్షంగా అనగా సాకార రూపములో పితాశ్రీ లేక బ్రహ్మ యజ్ఞములో విరాజమానమై ఉండగా, సూక్ష్మరూపములో బ్రహ్మబాబా కనిపించుటలో రహస్యమేమి? నా వయస్సు, నాకున్న బుద్ధి అనుసారము నేనీ ప్రశ్నకు సమాధానము కొరకు ప్రయత్నించాను కాని సమాధానము దొరక లేదు. అందువలన నేను మాతేశ్వరిగారి ముందు ఈ ప్రశ్ననుంచాను.

మాతేశ్వరి (యజ్ఞమాత) స్పష్టముగా అర్థము చేసుకొనుటకు, నా ప్రశ్నకు సమాధానమిచ్చుటకు నన్ను మరి కొన్ని ప్రశ్నలడిగారు. కాని చివరికి వారు నా అనుభవమును వినిపించినపుడు వారు కూడా దీనిని మననము చేయసాగారు. వారి హావభావాలు చూస్తే - "ఈమె ఏమి చెప్తున్నది' అని ఆలోచిస్తున్నట్లనిపించింది. చివరికి వారు "బిడ్డా ! శివబాబా ఏదో రహస్యాన్ని స్పష్టము చేయవలసి ఉంది, అందుకే నీకీ సాక్షాత్కారము చేయించి ఉంటారు. దీని రహస్యమును స్వయం శివబాబాయే పిల్లలైన మీకు ధ్యానావస్థలోనైనా తెలుపుతారు లేక నా శరీరములో ప్రవేశించైనా స్పష్టము చేస్తారు. ఒకవేళ నీవు మరలా ధ్యానావస్థలోకి వెళ్లి మరలా వారు కనిపిస్తే, నీవే వారి పరిచయమును తిరిగి తెలుసుకో " అని చెప్పారు.

ఆ రోజు గడచిపోయింది. మరుసటిరోజు సాయంకాలము నేను మరలా ఆత్మిక స్థితిని అభ్యాసము చేస్తూ ఉన్నపుడు ఆత్మనైన నన్ను ఎవరో అవ్యక్తముగా ఆకర్షిస్తున్నట్లనిపించింది. నేను మరలా ధ్యానావస్థలోకి వెళ్లిపోయాను. నాకు మరలా సాక్షాత్కారమయింది. సరిగా అదే సమయానికి నాకు ఏడురోజులు దివ్య సాక్షాత్కారములవుతూ ఉండినవి. వారి పరిచయము తెలుసుకోమని పితాశ్రీ నాకు చెప్తూ ఉండినారు. కనుక నేను అడుగుటకు సాహసించాను. " మీ పూర్తి పరిచయమును తెలుసుకొను సౌభాగ్యము నాకు కలిగించరా? అని అడిగినట్లు నాకు గుర్తుంది.

అందుకు వారు అవ్యక్త పద్ధతిలో - " బిడ్డా ! నేను ఆ సాకార బ్రహ్మ సంపూర్ణమూర్తిని. అవ్యక్త బ్రహ్మను అని చెప్పారు. ఈ విధంగా పరిచయమైన తర్వాత వారితో అవ్యక్త మిలనము జరుగుతూ ఉండినది. ఆ అవ్యక్తమూర్తి ఈశ్వరీయ జ్ఞానములోని అనేక నిగూఢమైన రహస్యాలను స్పష్టము చేస్తూ ఉండినారు. వారు నాకు ఈ మానవలోకములో చంద్రుడు, సూర్యుడు, నక్షత్రాలకు కూడా పైన ఉన్న లోకమును కూడా సాక్షాత్కారము చేయించారు. నేను దివ్యదృష్టి ద్వారా బ్రహ్మపురము, విష్ణుపురము, శంకరపురములను మరియు బ్రహ్మతత్త్వమును కూడా సాక్షాత్కారములో చూచాను. బ్రహ్మతత్త్వములో జ్యోతిస్వరూపులైన పరమపిత పరమాత్ముడైన శివుని కూడా చూచాను. వారు నాకు జరగబోవు కలియుగ సృష్టి మహావినాశనమును కూడా సాక్షాత్కారము చేయించారు. దాని తర్వాత జరగనున్న సత్యయుగ దైవీసృష్టిలోని దేవీదేవతల వేషభూషణములు, సంగీత వాయిద్యములు, అక్కడి మాటలు, భాష, దినచర్య, అచ్చటి రాజదర్బారు, రాజమహళ్లు - వీటన్నిటిని కూడా సాక్షాత్కారము చేయించారు. నాకొక్కరికే కాదు అనేక ఇతర సోదరీలకు కూడా సాక్షాత్కారమయినవి. ఆ రోజులలో సందేశ పుత్రికల ద్వారా శివపరమాత్మ ఒక నామావళిని కూడా ఇచ్చారు. అందులో యజ్ఞవత్సలందరికి వారి మరజీవ జన్మ తర్వాత క్రొత్త నామధేయములనిచ్చారు.

## యోగ తపస్సుల కార్యక్రమము

చాలా సార్లు శివబాబా సందేశ పుత్రికల ద్వారా విశేష కార్యక్రమమును కూడా ఇచ్చేవారు. దాని అనుసారము వారు ఒక వారము లేక ఇంకా ఎక్కువ రోజులు మౌనధారణ చేసేవారు. దీనిని 'మూవీ' లేక అవ్యక్తస్థితి అని కూడా అనేవారు. ఆ సమయములో కేవలము కొద్దిగా ఫలములు మాత్రమే ఆహారముగా తీసుకునేవారు. వారికి రోజంతా యోగాభ్యాసము చేయమని ఆదేశము లభించేది. వారు ప్రాతఃకాలములో, అమృతవేళయందు పరంధామము నుండి పరమపిత శివపరమాత్మ వచ్చి ప్రజాపిత బ్రహ్మ నోటి ద్వారా ఈశ్వరీయ జ్ఞానమిచ్చేవారు. దానినిచ్చట జ్ఞానమురళి అని కూడా అంటారు. ఆ సమయములో వారు కూడా వినేవారు. అంతే తప్ప రోజంతటిలో వారి కాలకృత్యములు తప్ప ఇతర ఏ కర్మ వైపు కూడా బుద్ధినుంచక వారు యోగ-తపస్సులోనే స్థిరంగా ఉండేవారు. దీనిని 'భట్టి ' అని కూడా అనేవారు ఎందుకంటే భట్టిలో ప్రజ్వలితమైన అగ్నిలో మట్టి పాత్రలను లేక పచ్చి ఇటుకలను గట్టి

చేస్తారు లేక కంసాలి ఎలాగైతే భట్టిలో బంగారును కాల్చి దాని నుండి మలినమును తొలగించి శుద్ధము చేస్తాడో లేక కొలిమిలో ఇనుమును బాగా కాల్చి దానిని సాగగొట్టి దానితో ఉపయోగ పడు క్రొత్త వస్తువులు తయారు చేస్తారో అలా వారు కూడా యోగాగ్నిలో ఆత్మను తపింపజేసి దానిలోని మలినములను అశుద్ధ సంస్కారాలను తొలగించి ఆత్మశుద్ధి కొరకు పురుషార్థము చేసేవారు అనగా వారు కూడా పరిపక్వమైన ఆత్మిక స్థితిని ప్రాప్తి చేసుకొనుటకు ఈ అభ్యాసము చేసేవారు అనగా వారు స్వయమును ప్రభువు లగ్నమను అగ్నిలో తపింపజేసి తమ కొరకు, ప్రపంచము కొరకు ఉపయోగులుగా కళ్యాణకారులుగా అగుటకు ఈ సాధన చేసేవారు. ఈ అభ్యాసము ద్వారా వారు దేహభావము నుండి భిన్నముగా అనుభవము చేసేవారు. వారు స్వయంను గాలి వలె తేలికగా, ఫరిస్తాల సమానము దివ్యంగా, అలౌకికముగా, హర్షయుక్తముగా, పవిత్రము, ప్రకాశయుక్తము, అవ్యక్తముగా అనుభవము చేసేవారు. దీనినే అవ్యక్త స్థితి, లేక విదేహ స్థితి  అనుభవమని అనేవారు.

## యోగ డ్రిల్లు

పరమపిత శివపరమాత్ముని ద్వారా లభించిన ప్రోగ్రామనుసారము ఈ విధమైన అభ్యాసము చేసిన తర్వాత వారు బ్రహ్మాబాబా నిర్దేశమనుసారము ఇతర యోగవత్సలకు కూడా యోగాభ్యాసము చేయించేవారు. తమ ప్రభావ క్షేత్రములో అనగా తమ ముందు కూర్చుండబెట్టుకొని లక్ష్యమును అర్థము చేయించి, యోగము చేయు విధమును స్పష్టము చేసి, వారికి తమ ఆత్మిక దృష్టిని సహాయమిచ్చి, యోగములో  స్థితము చేయించేవారు, తర్వాత ఆ వత్సలు తమ-తమ స్థానాలకు వెళ్లి దీనిని అభ్యాసము చేస్తూ ఉండేవారు. యజ్ఞపిత ఈ ప్రోగ్రామునంతటిని వీక్షిస్తూ అనగా పరిశీలిస్తూ ఉండేవారు. అందుకొరకు ఆదేశాలు - నిర్దేశాలు ఇచ్చేవారు, అవసరమైన సదుపాయాలు కూడా చేయించేవారు. అంతేకాక చాలా సార్లు వారే స్వయముగా వచ్చి యోగాభ్యాసము చేయించేవారు. ఈ విధమైన కార్యక్రమాలతో కూడా యజ్ఞవత్సల స్థితి చాలా ఉన్నతమయింది. వారిలో యోగము చేయు అలవాటు ఏర్పడి వారికి ఆనందము లభించింది.

## యజ్ఞవత్సల దినచర్య

ఈ ప్రకారము యజ్ఞవత్సలందరు మంచి లగ్నముతో ఈశ్వరీయ స్మృతిలో మగ్నమై ఈశ్వరీయ చదువును అధ్యయనము చేస్తూ ఉండినారు. ఆ రోజులలో దినచర్య ఇలా ఉండినది - ఉదయమే ప్రాతఃకాలములో ' మేలుకోండి ప్రేయసులారా, నూతన యుగము వచ్చింది .........(జాగ్‌సజనియా జాగ్.......................) ' అను రికార్డు వేసేవారు. ఈ రికార్డు విని అందరూ లేచి కూర్చునేవారు. దీని ఆధ్యాత్మిక అర్థమే మొదట వారి మనస్సులో స్మరణకు వచ్చేది. " ఇప్పుడు సత్యయుగము లేక నూతన యుగము వస్తున్నది, ఇప్పుడు మేము అజ్ఞాన నిద్రను వదిలి ఆత్మిక జాగృతావస్థను ప్రాప్తి చేసుకోవాలి, ఇప్పుడీ సమయములో ఈ స్థూలమైన నిద్రను కూడా వదలాలనే సంకల్పముతో దినచర్యను వారు ప్రారంభించేవారు. పడక పైననే కూర్చొని కొన్ని నిముషాలు వారు ఆత్మిక చింతనను, పరమపిత పరమాత్ముని స్మృతిని అభ్యసించేవారు, తర్వాత చాలా సార్లు డ్రిల్లు కూడా జరిగేది.

దాని తర్వాత కాలకృత్యములు, స్నానాదికములను ముగించుకొని ప్రాతఃకాలము సుమారు 5.30 వరకు క్లాసులో యోగాభ్యాసము చేసి జ్ఞానమురళి వినేవారు. ఈ కార్యక్రమము సుమారు రెండు -రెండున్నర గంటలు జరిగేది. తర్వాత వారందరు నాష్తా చేసి యజ్ఞసేవలో పాల్గొనేవారు. ప్రతి సోదరి - సోదరుడు ఏదో ఒక యజ్ఞసేవ కార్యములో బాధ్యులుగా ఉండేవారు. కొంతమంది గ్రూపుగా కలిసి అందరి వస్త్రాలను శుభ్రపరచేవారు. కొంతమంది కలిసి భోజనము తయారు చేసేవారు. యజ్ఞములో ఉన్న సైకిళ్లు, మోటార్లు మొదలైనవాటిని శుభ్రము చేయుట, వాటిని రిపేరి చేయుట మొదలైన పనులు కూడా స్వయం యజ్ఞవత్సలే చేసేవారు. బియ్యము శుభ్రపరచుట, కూరగాయలు తరుగుట, బట్టలు కుట్టుట, చదువుట - వ్రాయుట మొదలైన పనులు చాలా ఉండేవి. ప్రతిరోజు ఈశ్వరీయ జ్ఞాన సాహిత్యమును కొన్ని వందల మందికి బుక్‌పోస్టు కూడా పంపబడేది. కనుక కొంతమంది యజ్ఞవత్సలు సాహిత్యమును రచించు కార్యములో, సైక్లోస్టయిల్ లేక అచ్చు వేయించు పనిలో కూడా బిజీగా ఉండేవారు. యజ్ఞములో అన్ని పనులు యజ్ఞవత్సలే చాలా సంతోషంగా, స్ఫూర్తితో చేసేవారు. ఇంతలో భోజన సమయమయ్యేది.

యజ్ఞవత్సలందరు పంక్తిలో కూర్చొని సామూహికముగా యోగయుక్త స్థితిలో భోంచేసేవారు. ఆ తర్వాత కొంత సమయము విశ్రాంతి కొరకు లేక వ్యక్తిగత అవసరాలు పూర్తి చేయుటకు లభించేది. విశ్రాంతి తర్వాత అందరూ తమ తమ పనులలో నిమగ్నమయ్యేవారు. సాయంకాలము అందరూ మరలా హాలులో యోగాభ్యాసము చేసేవారు, సందేశ పుత్రికలు భోగ్ సమర్పించేవారు. తర్వాత భోంచేసేవారు, మరలా జ్ఞాన క్లాసు, యోగాభ్యాసముండేది. యజ్ఞ మాత-పితలు కొంత జ్ఞానము, కొన్ని శిక్షణలనిచ్చేవారు. చివర్లో అందరూ యోగనిష్ఠలో కూర్చునేవారు. తర్వాత అందరూ అదే ఈశ్వరీయ స్మృతిలో, ఆత్మిక స్మృతిలోనే క్లాసు నుండి మౌనముగా లేచి, తమ తమ పడకల పై కూర్చొని తమ దినచర్య పై గమనముంచి, మరుసటి రోజు కొరకు స్వయంను సావధానపరచుకొని ఈశ్వరీయ స్మృతిలో సతోగుణి నిద్రలో విశ్రమించేవారు.

## ఈశ్వరీయ కచ్చేరి

చాలా సార్లు రాత్రి కచ్చేరి కూడా జరుగుతూ ఉండేది అనగా రోజంతటిలో ఎవరైనా ఏదైనా జ్ఞానమునకు వ్యతిరేక కర్మలేవైనా చేసి ఉంటే, ఏదైనా తప్పు చేసి ఉంటే అందరి ఎదుట వారు యజ్ఞ మాత-పితలకు తెలిపి ఇక ముందు ఆ తప్పులు చేయమని దృఢసంకల్పము చేసేవారు. ఎవరైనా, ఇతరులు తప్పు చేయడం చూచి ఉండే ఆ తప్పును వారు కళ్యాణభావనతో సభలో తెలిపేవారు. యజ్ఞమాత, యజ్ఞపితలు ఆ తప్పులను నిర్మూలించుకొనుటకు యుక్తులు కూడా తెలిపి, ఇక ముందు సావధానముగా ఉండమని కూడా చెప్పేవారు. ఎవరికైనా ఏదైనా స్థూలవస్తువు వ్యక్తిగతముగా అవసరమైనా, ఏదైనా సదుపాయము కావలసి వచ్చినా అది కూడా ఈ సభలో అందరి ముందే యజ్ఞమాత, యజ్ఞపితలను అడిగేవారు. వారు, ఆ వత్సలకు ప్రేమపూర్వకముగా ఆ సదుపాయములు కలిగించేవారు. అందరి ముందు సదుపాయములు అడుగుట వలన లేక తమ తప్పులను ఒప్పుకొనుట వలన అందరి మనస్సులలోని సంకోచములు, దేహాభిమానము తొలగిపోయేది. ఇంటి వాతావరణము తయారయ్యేది. అప్పుడీ పాట పాడేవారు -

సంగమయుగ శుభసమయములో, పరంధామము నుండి మీరు వచ్చి బ్రహ్మాశరీరము ద్వారా పని చేయించి, యోగము నేర్పించి పాపములు నశింపజేస్తారు. జీవితనౌకను తీరమునకు చేర్చారు, చెడిపోయిన భాగ్యమును బాగు చేశారు. మీరు సత్యయుగ సృష్టిని రచించి దేవీదేవతలను అలంకరించారు.

భారతదేశములో శివుడు వచ్చారు,

జీవితాలను మార్చి విశ్వమును పరివర్తన చేస్తారు.

## యజ్ఞవత్సల కొరకు బాబాగారి శ్రేష్ఠప్రేరణప్రదమైన ఆదర్శమయ జీవితము

బాబా అన్ని ప్రకారములైన సదుపాయములు చేసి సుఖమునిస్తూ అందరిని పురుషార్థము కొరకు చాలా ప్రేరేపించేవారు. అందరిలో బలము నింపేవారు. వారు సదా హర్షితముఖముతో స్ఫూర్తిదాయకముగా, అలసటలేనివారిగా చూచి అందరిలో ఒక విశేష ఉత్సాహము నింపబడి ఉండేది. ఇంత ఉన్నతమైన గమ్యమైనప్పటికి, అనేక విధములైన విఘ్నములు ఎదిరించవలసి వచ్చినా, అలసట, ఉదాసీనత, నిరాశ లేక బలహీనత అనుభవమయ్యేది కాదు. బాబా సఖుని రూపములో, మానసిక స్థితిని గమనించి, స్వయం యజ్ఞవత్సలతో తాను కూడా సహ విద్యార్థినే అని తెలుపుచూ అందరికి సదా ఒక ప్రేరణనిచ్చువారిగా ఉండేవారు. శారీరిక దృష్టిలో వారు వృద్ధులైనా, వృద్ధులుగా కనిపించే వారు కారు. వారిలో యువకులకంటే అధికముగా కర్మకుశలత, స్ఫూర్తి ఉండేవి. వారే స్వయంగా అందరికంటే ముందు యజ్ఞ సేవలన్నిటిలో పాల్గొనేవారు. అతి సాధారణమైన పనిలో కూడా వారు అందరితో చేయి కలిపే వారు. వారి సేవాభావమును, నమ్రస్వభావమును, సహకార భావమును చూచిన వారందరికి ఒక ఆదర్శమూర్తిగా ఉండేవారు. వారు తమ కోమల హస్తములతో ఏదైనా కఠిన కార్యమును చేయుట యజ్ఞవత్సలు ఇష్టపడేవారు కాదు. కాని బాబా అందరికి కర్తవ్యపరాయణతను, యజ్ఞసేవలో ఆసక్తి యజ్ఞముపట్ల స్నేహముల పాఠమును స్వయం సేవలో తత్పరులై నేర్పించేవారు. వారు లౌకిక కార్యాలలో కూడా అలౌకికతను నింపేవారు. స్థూలకర్మలలో తత్పరులై ఉండినను, బుద్ధి జ్ఞాననిష్ఠలో ఈశ్వరీయ స్మృతిలో స్థితమై, ఆత్మ నిశ్చయములో ఎలా నిలిచి ఉండాలో - వారు క్రియాత్మక రూపంలో (ప్రాక్టికల్‌గా) నేర్పించారు.

### యజ్ఞసేవ లేక కర్మలాచరిస్తున్నను యోగము

బాబా కరాచీలో యజ్ఞవత్సలందరితో ఏదో ఒక స్థూల కార్యము కూడా చేయించేవారు. యజ్ఞవత్సలకు తమ లౌకిక కులాభిమానము లేకుండా యజ్ఞ సేవకు అలవాటుపడుటకు ఇది ఉపయోగపడేది. ఈ గ్రూపు చిత్రములో యజ్ఞ వస్త్రాలను శుద్ధము చేయువారు మోటరు కార్లను రిపేరి చేయు వారు కనిపిస్తున్నారు. ఈ శరీరము కూడా ఒక మోటారని, ఆత్మ దాని డ్రైవరని బాబా చెప్పేవారు. ప్రారంభము నుండే వారికి పాత్రలు, బట్టలు శుభ్రపరచు నియమాలు నేర్పించారు.

### బాబాగారి ఒక మిత్రుని విశాలమైన భవనము

వారణాసిలో ఉన్న ఈ విశాల భవనములో బాబా మిత్రుడొకరు నివసించేవారు. బాబా తమ వ్యాపారము నుండి సమయము తీసుకొని ఇక్కడకు వచ్చి ఈశ్వరీయ లగ్నములో మగ్నమయ్యే అభ్యాసము చేసేవారు. బాబా కలకత్తాలో తమ బిజీ జీవితము నుండి సమయము తీసుకొని ఇక్కడ ఏకాంతములో శాంతి వాతావరణములో ప్రభు చింతనలో ప్రేమలో లీనమై ఉండినారు. ఒక పౌర్ణమి రాత్రి వారికి దివ్య సాక్షాత్కారము జరిగింది. ఈశ్వరీయ లగ్నములో వారికెంత ఆనందము కలిగిందంటే వారు తమ సర్వస్వమును ప్రభువుకు అర్పణ చేయు సంకల్పము చేశారు.

### పనులు చేయునప్పుడు కూడా సాకార బాబా శిక్షణనెల ఇచ్చేవారు?

ఎవరైనా వంటశాలలో భోజనము తయారు చేస్తూ ఉంటే, బాబా అచ్చటకు వెళ్లి వంట సమాచారమంతా తెలుసుకొనేవారు. వారికి యోగ దృష్టినిచ్చి అచ్చటనే వారికి జ్ఞాన సంబంధమైన మధుర వాక్యాలు వినిపించేవారు - " బిడ్డా, శివబాబా స్మృతిలో స్థితమై భోజనము తయారు చేస్తే ఈ భోజనములో శక్తి నిండుతుంది." మధురమైన బిడ్డా, సదా ఇది శివబాబా భండారమని గుర్తుంచుకోవాలి. వారికి భోగ్ సమర్పించుటకే మనము భోజనము తయారు చేస్తున్నాము. ఈ అవినాశి యజ్ఞము శివబాబాది. అందుకొరకే నిమిత్తమై అన్ని పనులు చేయాలి.

ఎవరైనా కుట్టు మిషను పై బట్టలు కుట్టూ ఉంటే బాబా అక్కడకు కూడా వెళ్లి మధురమైన చిరునవ్వుతో చాలా సంతోషమును వ్యాపింపజేసేవారు. అందరూ ప్రసన్న వదనముతో తదేకంగా చూస్తూ ఉండేవారు. వారికి కూడా బాబా కొన్ని జ్ఞానరత్నాలు వినిపించేవారు. ప్రియమైన పిల్లలారా, మీరు కర్మేంద్రియాలతో కర్మలు చేయునపుడు బుద్ధి ద్వారా అవినాశి సంపాదన కూడా చేసుకుంటూ ఉండాలి. శివబాబాను స్మృతి చేస్తూ, భవిష్యత్తు కొరకు సత్యయుగములో రాజడ్రస్సుకు అధికారులయ్యే కార్యము కూడా జత-జతలో చేస్తూ ఉండాలి.

ఎవరైనా బట్టలు శుభ్రము చేస్తూ ఉంటే బాబా వారితో కలిసి పని చేసేవారు. " పిల్లలూ, మీరు హద్దులోని వస్త్రాలను శుభ్రము చేస్తున్నారు. శివబాబా అనంతమైన చాకలి. వారు ఆత్మలందరిని పతితుల నుండి పావనముగా చేయు పని చేస్తున్నారు. వారిని కూడా గుర్తుంచుకోవాలి. పిల్లలూ, బట్టలతో పాటు ఆత్మను కూడా శుభ్రము చేసుకుంటూ ఉండాలి" అని వారికి చెప్పేవారు.

### యజ్ఞ సేవకు గల మహత్యము

ఈ విధముగా బాబా సదా ఇదే చెప్తూ ఉండేవారు - " పిల్లలూ, మీరు ఏదైనా స్థూలమైన యజ్ఞ సేవ చేయు పురుషార్థము చేయండి. మధురమైన పిల్లలూ, ఈ యజ్ఞ సేవ సర్వోత్తమమైన సేవ. ఈ ఈశ్వరీయ సేవ ఎవరో కొంతమంది భాగ్యశాలురకు మాత్రమే లభిస్తుంది. మీరు చాలా గొప్ప అదృష్టవంతులు. మీరు లక్కీ స్టార్స్."

బాబా తమతో పిల్లలను విహారానికి (వాకింగ్‌కు) తీసుకెళ్లేవారు. అప్పుడు కూడా - " పిల్లలూ, ఈ స్థూల యాత్రతో పాటు సూక్ష్మయాత్ర కూడా చేస్తూ ఉండాలి అనగా పరంధామ స్మృతి కూడా బుద్ధిలో ఉంచుకోవాలి. కంటి పాపలారా, ఈ అవ్యక్త యాత్ర కేవలము మీకు మాత్రమే తెలుసు. ఈ ప్రపంచములోని వారికి ఈ అవ్యక్త యాత్రను గురించి తెలియదు."

ఈ విధంగా అందరూ తమ విద్యార్థి జీవితములో సంతోషంగా ముందుకు వెళ్తూ ఉండినారు. బాబా చాలా రమణీకముగా ఈ కర్తవ్యమంతటిని నిభాయిస్తూ ఉండినారు. అప్పుడు బాబా ఒక కొత్త ఆదేశమునిచ్చారు. అది చాలా మహత్తుగలది.

## భారతదేశములో సేవ కొరకు ఈశ్వరీయ ఆదేశము

### కరాచి నుండి భారతదేశమునకు ఆగమనము

ఇది ఆగస్టు 1947 సంవత్సరములో జరిగిన విషయము. దేశ విభజన జరగుతుందని ప్రకటించబడినది. చాలామంది హిందువులు పాకిస్థాన్‌ను వదలి, భారతదేశమునకు వచ్చుట ప్రారంభమయింది. బాబా యజ్ఞ వత్సలకు చాలా సమయము ముందే, బాపూ గాంధీజీ, కాంగ్రెస్‌వారు స్వరాజ్యమును ప్రాప్తి చేసుకొనుటకు లేక రామ రాజ్యమును స్థాపన చేయుటకు పురుషార్థమేమో చేస్తూనే ఉన్నారు, కాని వాస్తవానికి స్త్రీ - పురుషులందరు సీతారాముల వలె పవిత్రముగా ఉన్నప్పుడే స్వరాజ్యము స్థాపన అవుతుందని, మర్యాదా పురుషోత్తములైన కామక్రోధాదుల బానిసత్వపు సంకెళ్లను తెంచుకున్నప్పుడే స్వ (ఆత్మ) రాజ్యము స్థాపన చేయగలరని చెప్తూనే ఉండినారు.

బాబా ఇది కూడా చెప్తూ ఉండినారు - కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీలు తమ సంపూర్ణ స్వరూపముగా రాజ్యమును తీసుకొన్నను అందులో సుఖము లభించదు. ఎందుకనగా శ్రేష్ఠాచారము, పవిత్రతల స్థాపన జరగనే లేదు. హిందువులు, ముస్లిములు తమ ధార్మిక అసమ్మతి వలన పరస్పరము చాలా చంపుకుంటారని కూడా బాబా చెప్పేశారు. ఎందుకనగా ఈ రోజు స్త్రీ - పురుషులందరూ ఈశ్వరుని నుండి విముఖులై మనోవికారములు విజృంభించుట వలన అసురులైపోయారు. ఇప్పుడు దేశ విభజన జరుగుట వలన ఏదైతే హింసాకాండ ప్రారంభమైనదో, అది యజ్ఞ వత్సలకు కొత్త విషయము కాదు. ఏ మాత్రము భయపడలేదు. హిందూ-ముస్లింల కొట్లాటల గురించి బాబా కేవలము యజ్ఞ వత్సలకే కాక, బాబా ముందే చెప్పిన ఈ విషయాలను చాలా సుందరమైన పుస్తకాల రూపములో ముద్రించి రాజ-మహారాజులకు, దేశ - విదేశాలలోని విశిష్ట వ్యక్తులకు, వార్తాపత్రికల మొదలైన వారికి కూడా ఆ పుస్తకాలను కానుకగా పంపించారు. ఈ విధంగా ముందుగానే హెచ్చరించారు. కాని ప్రజల స్వభావమనుసారము వారు ఆ సమయములో ఈ మాటలు నమ్మలేదు.

### దేశ విభజన తర్వాత

చాలామంది పాకిస్తాన్ నుండి భారతదేశానికి వెళ్లిపోయారు. కాని దేశ విభజన తర్వాత కూడా ఈశ్వరీయ యజ్ఞము సుమారు 3 సంవత్సరములు కరాచిలోనే ఉండినది. ముస్లింలు కూడా ఎప్పుడూ ఈశ్వరీయ యజ్ఞమునకు హాని చేయుటకు ప్రయత్నించలేదు. కొంతమంది ముస్లిం ఆఫీసర్లు అప్పుడప్పుడు సమాచార సేకరణకు, క్షేమసమాచారములు తెలుసుకొనుటకు వచ్చేవారు. కాని యజ్ఞములోని వారికి కష్టము కలిగించు ఉద్దేశ్యముతో కాదు, మర్యాద పూర్వకముగా క్షేమ సమాచారములు తెలుసుకొనుటకు వచ్చేవారు. వారికి కూడా పరమాత్మ లేక అల్లా పరిచయమివ్వబడేది. అలా వారు వచ్చినప్పుడు ఈ సంస్థ ఏ కార్యము చేయుచున్నది? అని ప్రశ్నించేవారు. అందుకు ఇక్కడ నివసించేవారంతా ఈశ్వరీయ సేవకులు లేక ఖుదాయి ఖిద్‌మత్‌గార్ అని అందరూ ఒకే పరమపిత పరమాత్మను స్మృతి చేస్తూ నిర్వికార జీవితము కొరకు అధ్యయనము, పురుషార్థము చేస్తున్నారని సమాధానమిచ్చేవారు. మీరు ఖుదాను, భగవంతుని ‘ పాక్ ’ (పవిత్రులు) అని పాలన చేయువారని అంటారు. కాని మీరు పవిత్రముగా కారు కేవలము మీ దేశమునకు పాకిస్తాన్ అని పేరు పెట్టుకున్నారు. ఇప్పుడు అందరిని “ పవిత్రులు కండి ” అని ఆజ్ఞాపిస్తున్నారు.

ఈ మటలు విని వారు చాలా సంతోషించేవారు. మా ద్వారా ఏదైనా సేవ కావాలంటే మాకు చెప్పండి అని అనేవారు. మీరు చాలా శ్రేష్ఠమైనవారు, మీకు సేవ చేయుట మా బాధ్యత ఎందుకనగా మీరు ఈశ్వరుని ఆరాధించేవారు, పవిత్రులు,.........”

### పాకిస్తాన్ నుండి భారతదేశమునకు వచ్చుటకు ప్లాను (యోజన/ప్రణాళిక)

యజ్ఞ వత్సల లౌకిక సంబంధీకులు పాకిస్తాన్ నుండి హిందుస్తాన్‌కు వచ్చి రెండు-మూడు సంవత్సరములయ్యింది. ఓంమండలి లేక బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయము ఇప్పుడెక్కడుందో వారికి తెలియదు. వారు భ్రాంతిలోకిలోనై ముస్లింలు ఓంమండలిని అక్కడే సమాప్తము చేశారని లేక ఆ స్థానము వదలి ఎక్కడెక్కడకో వెళ్లి పోయారని అక్కడక్కడ చెప్పడం ప్రారంభించారు.

ఓంమండలి లేక బ్రహ్మకుమారి సంస్థ ఇంత వరకు పాకిస్తాన్‌లోనే ఉందని జనులకు తెలిసినప్పుడు వారు వెంటనే యజ్ఞమును పాకిస్తాన్ నుండి హిందుస్తాన్‌కు మార్చమని అభ్యర్థించారు. ఎప్పుడైనా ముస్లింలు దాడి చేస్తారని వారు భయపడ్డారు. కాని వాస్తవానికి ముస్లింలు దీనిని చాలా పవిత్ర సంస్థగా గౌరవించి రక్షిస్తూ ఉండినారు. అయితే ఒకవైపు కొంతమంది యజ్ఞ వత్సల బంధువులు సంస్థను భారతదేశమునకు రావలసినదిగా ఆహ్వానించారు, మరోవైపు శివబాబా ( పరమపిత పరమాత్మ శివుడు)కూడా బ్రహ్మబాబా ద్వారా, ధ్యానావస్థలోకి వెళ్లే సందేశి పుత్రికల ద్వారా, యజ్ఞమును భారతదేశమునకు స్థానాంతరితము చేయమని ఆదేశించి నిర్దేశించారు. ఎందుకనగా ఈశ్వరీయ విద్య ద్వారా అక్కడి ప్రజలే ఎక్కువగా లాభాన్వితులవుతారని ఆదేశించారు. “ ఇప్పుడు భారతదేశమునకు వెళ్లుటలోనే మీకు కళ్యాణముందని, కళ్యాణముతో పాటు సేవ, పరీక్షలు కూడా ఉంటాయని శివబాబా తెలిపించారు.”

### కరాచీ నుండి భారతదేశానికి వీడ్కోలు

చివరికి యజ్ఞ వత్సలు 1950 సంవత్సరములో కరాచి వదలి భారతదేశానికి బయలుదేరారు. సింధ్‌లోని ముస్లింలకు బ్రహ్మకుమార - కుమారీలందరు పోతున్నారని తెలుస్తూనే, పోవద్దని చాలా బలవంతం చేశారు, అర్థించారు. మీకు మేము అన్ని విధములైన సౌకర్యములిస్తాము, మీకే కష్టము కలగదు, అయినా మీరెందుకు వెళ్తున్నారు? మీరిక్కడ ఉంటే, ఈ దేశములో అపవిత్రమైన పనులు జరగవు. మేము మీకు పూర్తి రక్షణ కల్పిస్తాము, మీరు భగవంతుని పిల్లలు. మీకు హిందూ ముస్లింలనే భేద భావములతోగాని, రాజనీతితో గాని సంబంధము లేదు,........” అంటూ చాలా ప్రాధేయపడ్డారు. అయితే ఇప్పుడు భారతదేశానికి వెళ్లమని ఈశ్వరీయ ఆదేశముండినది. కనుక ఒక స్టీమరులో కరాచి నుండి భారతదేశములోని ఓఖా వరకు ఓడరేవు వరకు వచ్చుటకు ఏర్పాటు చేయబడింది. దానికి ముందు సంస్థకు సంబంధించిన భవనాలు మొదలైనవాటి లెక్కలన్నియు పూర్తి చేసేశారు.

ఆ రోజులలోనే అల్లాబక్ష్‌గారు, గులాంహుశ్శేన్‌గారు (ఎక్స్ ముఖ్యమంత్రి మరియు విధి మంత్రి) డాక్టర్ చాపథ్‌రాం గిడ్‌వానీ కూడా వచ్చారు. జ్ఞానము విని వారు చాలా సంతోషించారు. వారు కూడా మీరిక్కడే ఉండండి, మేమంతా సహాయము చేస్తామని చెప్పారు. కాని ఈశ్వరీయ ఆదేశానుసారము భారతదేశానికి వెళ్లే తీరాలని వారికి తెలిపించారు.

ఆ రోజులలో సుమారు 400 మంది యజ్ఞవత్సలుండినారు. కరాచీ ఓడరేవుకు అందరి సామాను చేరవేసినప్పుడు ఒక పెద్ద జన సమూహము ఓడేవు వద్దకు చేరుకున్నది. ముస్లింలు, పఠానులు తెల్లని యూనిఫాంలో 400 మంది బ్రహ్మకుమార - కుమారీలు ఒక్కసారిగా వెళ్తూ ఉండుట చూచి, ఎవరైనా తమ ఇంటి నుండి స్నేహితులు వీడ్కోలు తీసుకొని వెళ్తూ ఉన్నట్లు చూస్తూ ఉండిపోయారు, అందరి ముఖాలలో కొంత ఉదాసీనత కనిపించింది. వారిలో చాలామంది సామాన్లను స్టీమర్లో స్వయముగా తమ చేతులతో చేరవేశారు. వీడ్కోలు చెప్పుటకు అక్కడకు చాలామంది వచ్చారు. ఇంతకుముందు పాకిస్తాన్ వదలి హిందూదేశమునకు వెళ్లినప్పుడు తమ ఇండ్లు మొదలైన వాటిని అమ్మలేకపోయారు, ఎక్కువ సామాన్లను కూడా తీసుకెళ్లనీయలేదు. అంతేకాక మరి కొంతమందిని దోచుకున్నారు కూడా. కాని అక్కడి వారు యజ్ఞ భవనాలకు తగిన ధర వచ్చునట్లు సహయోగుము కూడా చేశారు. స్టీమరులోకి ఎక్కించి యజ్ఞములోని కార్లను కూడా తీసుకెళ్లనిచ్చారు. యజ్ఞ వత్సలు స్టీమరులోకి ఎక్కునప్పుడు స్థానికులు వారి పై పుష్ప వర్షము కురిపించారు. స్టీమరు బయలుదేరునప్పుడు యజ్ఞ వత్సలు స్థానికుల పై పుష్ప వర్షము కురిపించారు. ఈ వీడ్కోలు దృశ్యము కూడా స్థానికుల హృదయాలకు

బాధ కలిగించేదిగా ఉండినది. అప్పుడు యజ్ఞ వత్సలు హంసలు ఎగిరి మరో స్థానానికి వెళ్తునట్లు, జ్ఞాన స్టీమరులో కూర్చుని యోగులు భవ సాగరమును దాటి వెళ్లుచున్నట్లు అనుభవము చేశారు. స్టీమరులో కెప్టెన్ ఇతరులు కూడా చాలా సహయోగము చేశారు. వారు మాటి మాటికి ఏదైనా సేవ ఉంటే చెప్పమని అడుగుతూ ఉండినారు. ప్రతి రోజు నియమానుసారము స్టీమరులో కూడా క్లాసు జరుగుతూ ఉండినది. జ్ఞాన మురళి వినిపించేవారు. ఈ సుందరమైన సమయమును తెలుసుకొని కెప్టెన్ మొదలైన వారు కూడా లాభాన్వితులయ్యారు.

## కరాచీ నుండి భారతదేశానికి ప్రస్థానము

శక్తి దళము కరాచి నుండి వీడ్కోలు తీసుకొని భారతదేశములోని జనులకు జ్ఞాన-యోగముల ద్వారా సేవ చేయుటకు ఓడలో బయలుదేరుచున్నారు. పాకిస్తాన్‌లోని చాలామంది జనులు వారి పట్ల స్నేహమును, గౌరవమును ప్రదర్శించుటకు ఓడరేవుకు వచ్చారు. ఈ ఫోటోలో అలా వచ్చిన వారిలో కొంతమంది కనిపిస్తున్నారు.



## ఆబూ వైపుకు బయలుదేరారు

ఈ రైలు ప్రభు పుత్రికలను ఎక్కడకు తీసుకెళ్తున్నదో తెలుసా? ఈ రైలు పెట్టెలు ఓఖా ఓడరేవు నుండి బయలుదేరి ఆబూకు చేరనున్నాయి. 5000 సంవత్సరముల క్రితము కూడా ఆదిదేవుడైన బ్రహ్మా, ఆదిదేవి సరస్వతి భారతదేమును పావనముగా తయారుచేయు దివ్య కర్తవ్యము చేసి ఉండినారు. బ్రహ్మా వత్సలు అక్కడ యోగ తపస్సు చేశారు.




## భారతదేశములో ప్రవేశము

చివరికి యజ్ఞ వత్సలు ఓఖా ఓడరేవులో దిగారు. అక్కడ నుండి రైలులో వారు ఆబూకు వచ్చారు. ఆబూ పర్వతము ఋషి - మునుల తపోభూమిగా ఉండనే ఉంది. అంతేకాక ఇక్కడ ప్రజాపిత బ్రహ్మా లేక ఆదినాథుని స్మృతిగా ఒక దిల్‌వాడా మందిరము కూడా ఉంది. ఇది చాలా సుందరమైన జ్ఞాయుక్త స్మృతి చిహ్నము. ఈ స్థానములో ఏకాంత వాతావరణముంది. యోగ - తపస్సులకు చాలా మంచి స్థానము. శివబాబా ఆజ్ఞానుసారము రాజసూయ అశ్వమేధ అవినాశి జ్ఞాన యజ్ఞము లేక ప్రజాపిత బ్రహ్మాకుమారి ఈశ్వరీయ విద్యాలయ కార్యము ఇక్కడ నుండే ప్రారంభమైనది - దీని మహిమను కవి రామఋషి శుక్లగారు ఈ విధంగా అన్నారు -

ఆబూ మహిమ చాలా విశాలము,
ఈ ఆబూ నిజంగా అద్భుతమైనది!
ఇచ్చట గల జ్ఞాన కలశము
ద్వారా మోహ జాలము నశిస్తుంది

ఆబూ శివుడు అవతరించిన భూమి
సాలిగ్రాముల ప్రియమైన భూమి!
ఇది సత్యధర్మమును ప్రచారము చేయు భూమి
సత్యయుగమునకు ఆధారభూమి

కల్ప కల్పము బ్రహ్మా శరీరములో,
ఆబూలో అతరించారు
కల్ప కల్పము ఆబూ నుండే సత్యమైన
గీతా జ్ఞానము ప్రచారమైంది.

ఈ జ్ఞానము ఎవరికి తెలియదో
శివుని తమ తండ్రిగా అంగీకరించారు

ఆత్మను గుర్తించరు

సృష్టి చక్ర మర్మము తెలియదు

వారి జీవితము ప్రారంభమవుతుంది,

ఇది అనుభవముతో వ్రాసిన లేఖ

నేను ఏమి విన్నానో అది వినిపిస్తున్నాను,

చూచిన దానిని వ్రాస్తున్నాను.

ఇప్పుడీ ఆబూలో పరమపిత పరమాత్మ శివుడు ప్రజాపిత బ్రహ్మ శరీరము ద్వారా కల్ప క్రితము వలె మరలా సత్యయుగ స్థాపనా కార్యము తీవ్ర వేగముతో ప్రారంభమైనది. పాండవులు 12 సంవత్సరముల వనవాసము ఒక సంవత్సరము అజ్ఞాతవాసము చేసినట్లు మహాభారతములో వ్రాశారు. సింధ్‌లో 13 సంవత్సరముల వరకు (1937 నుండి 1950 వరకు) బోర్డింగ్‌లో, మొదటి 12 సంవత్సరములు జనులకు వేరుగా తర్వాత ఒక సంవత్సరము వారి కుదృష్టికి అజ్ఞాతంగా ఉండి అహింసక పాండవులు లేక శివశక్తులు తపస్సు చేశారు. ఈ విధంగా వారు తమ స్థితిని ఉన్నతంగా చేసుకున్నారు. సంస్కారములను పరివర్తన చేసుకున్నారు. యోగములో స్థితిని ప్రాప్తి చేసుకున్నారు. అప్పుడు వీరు మాయను ఓడించుటకు యుద్ధ మైనదానములోకి వచ్చారు. ఇప్పుడు గోపికల పాత్ర సమాప్తమై వీరు జ్ఞాన గంగలై భారతదేశమును పతితుల నుండి పావనంగా చేయుటకు బయలుదేరారు. అప్పుడు వారి మనసు ఉల్లాస భరితమై ఈ పాట పాడుతూ ఉండినది -

మేము విశ్వ పరివర్తకులము, రాజయోగము నేర్పిస్తాము

మాతో కలిసి అనండి – పవిత్రులు కండి, పవిత్రులు కండి

నా ఈ వతనము స్వర్ణ నగరములాంటిది

అచ్చట ఒకే రాజ్యము, ఒకే ధర్మముండేది

దేవీ దేవతలలో ప్రేమ నడవడికలుండేవి

అచ్చట దు:ఖముగాని, చింతలుగాని లేవు

పవిత్రులు కండి, పవిత్రులు కండి

అది నూతన ప్రపంచము, సుఖమైన ప్రపంచము,

యధా రాజ తథా ప్రజలు, శ్రీమంతులు.

16 కళా సంపూర్ణులనబడేవారు,

ప్రపంచమంతా పూజ్యముగా, పవిత్రముగా ఉండేది,

మేము విశ్వపరివర్తకులము

రాజయోగము నేర్పిస్తాము

## భారతదేశములో సేవ కొరకు ఈశ్వరీయ ఆదేశము

### భారతదేశములో ఈశ్వరీయ విశ్వ విద్యాలయ స్థాపన

పరమపిత పరమాత్మ ద్వారా స్థాపించబడిన ఈ ఈశ్వరీయ జ్ఞాన యజ్ఞము పాకిస్తాన్ నుండి భారతదేశమునకు ఎలా స్థానాంతరితమయిందో, దానిని గురించి కూడా ఒక విచిత్రమైన కథ ఉంది. ఈ విషయమై బ్రహ్మకుమారి మన్మోహినిగారు నిమ్న లిఖిత వృత్తాంతమును వినిపించారు -

నా లౌకిక బంధువులు లక్షల, కోట్ల రూపాయలతో బొంబాయిలో, విదేశాలలో వ్యాపారము చేస్తూ ఉండినారు. వారు మమ్ములను ఏదో ఒక విధముగా పాకిస్తాన్ వదలి భారతదేశమునకు రమ్మని కోరుతూ ఉండినారు. ఈ ఉద్ధేశ్యముతో వారు కరాచిలో ఉన్న మాకు చాలా ఉత్తరాలు వ్రాశారు. ఇక్కడ కూడా జనులకు జ్ఞాన

సేవ చేయుటకు భారతదేశమునకు వెళ్లమని శివబాబా నుండి ఆదేశము కూడా లభించి ఉండినది. కాని బ్రాహ్మణులు ఎవరైనా ఈశ్వరీయ సేవ కొరకు ఆహ్వానించినప్పుడు ఎక్కడైనా వెళ్ల వచ్చునని, లేకుంటే ఏ ప్రయోజనము ఉండదని బాబా చెప్తూ ఉండేవారు. ఇప్పుడు నాకు లౌకిక సంబంధీకుల నుండి ఆహ్వానముతో పాటు విమాన ప్రయాణానికి టికెట్ లభించింది. బాబా ఆజ్ఞానుసారము కొంతమంది దైవీ సోదరీలతో నేను బొంబాయికి వెళ్లాను.

నా లౌకిక సంబంధీకులు మమ్ములను ఆహ్వానించుటకు బొంబాయి విమానాశ్రమానికి వచ్చారు. ఎవరైనా మహాత్ములను స్వాగతించుటకు పూల మాలలు తెస్తారో, అలా వాడుకలో ఉన్న ఆచారము ప్రకారము మా లౌకిక సంబంధీకులు కూడా మా కొరకు పూల మాలలు తెచ్చారు. కాని మేము పూల మాలలు స్వీకరించరాదని ఎందుకనగా సంపూర్ణ పవిత్రులైన దేవి దేవతలే అందుకు యోగ్యులని బాబా మాకు శిక్షణనిచ్చి ఉండినారు. మేమింకా ఆ దేవీ దేవతల సమానముగా అగుటకు పురుషార్థము చేస్తున్నాము, సేవాధారులము. అందువలన మేము పూల మాలను మేము మెడలో ధరించలేదు. బాబా నుండి లభించిన ఆదేశాలను వారికి తెలిపించి పరిచయము చేశాము. ఈ విధంగా బాబా ద్వారా లభించిన శిక్షణలను పాలన చేస్తూ మేము మా లౌకిక సంబంధీకుల వద్దకు వెళ్లాము. అచ్చట వారు మేము నివసించుటకు రెండు గదులు శుభ్రము చేసి ఇచ్చారు. అందులో ఒక గదిలో ఎవరైనా జిజ్ఞాసువులు లేక లౌకిక సంబంధీకులకు ప్రభువు పరిచయమునిచ్చుటలో తగిన ఏర్పాట్లు కూడా చేయబడ్డాయి.

అంతే, మేము మా సంబంధీకుల వద్దకు చేరుకుంటూనే అనగా మొదటి రోజు నుండే మా లౌకిక మిత్రులు - సంబంధీకులు, ఇతరులు ఈశ్వరీయ జ్ఞానము వినుటకు మా వద్దకు రాసాగారు. ప్రారంభములో ఎవరైతే ఓంమండలిలోకి వెళ్లుటకు ఆటంకము కలిగిస్తూ ఉండినారో, వారే ఈ రోజు మా జీవితాల ద్వారా ప్రభావితులై మా ద్వారా కొన్ని జ్ఞాన విషయాలు వినుటకు ఉత్సుకులుగా ఉన్నారని తెలుసుకొని మాకు చాలా సంతోషము కలిగింది. బాబా సదా ఇలా చెప్పేవారు - మొదట మీ లౌకిక ఇంటి వారికి సుఖమునివ్వాలి(Charity Begins At Home). ఈ వాక్యమనుసారము యజ్ఞ వత్సలైన మీరు మొదట మీ సంబంధీకులకు జ్ఞాన సేవ చేయాలి. బాబా ఇది కూడా చెప్తూ ఉండినారు. బ్రహ్మకన్య అనగా తల్లిగారిల్లు, అత్తవారిల్లు రెండు కులాలను ఉద్ధరించువారు అనగా ఎవరైనా బ్రహ్మా పుత్రిక ఈశ్వరీయ జ్ఞానము ప్రాప్తి చేసుకొనుటకు ముందే వివాహము చేసుకొని ఉంటే ఇప్పుడు కుమారి వ్రతమాచరించి ఆమె తన తల్లిగారింటికి, అత్తవారింటి వారికి కూడా ఈశ్వరీయ జ్ఞానము ద్వారా అతీంద్రియ సుఖమునిచ్చుటకు ప్రయత్నిస్తుంది. కనుక ఇప్పుడు మేము మా లౌకిక సంబంధీకులకు సేవ చేస్తున్నప్పుడు, మేము మా కర్తవ్యమును, ఈశ్వరీయ ఆదేశమును పాలన చేస్తున్నామని అనుభవమవుతూ ఉండినది.

మేము సుమారు రెండు మాసాలు ఆ సంబంధీకుల వద్ద ఉండినాము. ఆ రెండు మాసాలు మేము మాకు కేటాయించిన రెండు గదులు వదలి మరెక్కడకూ వెళ్లలేదు. మా లౌకిక సంబంధీకులు కార్లు తీసుకొని వచ్చి మాతో - బొంబాయి చూడదగ్గ పట్టణము, మేము మీకు చూపిస్తాము రండి అని స్నేహముతో పిలిచేవారు. కాని మేము బొంబాయి చూచుటకు ఎప్పుడు కూడా వెళ్లలేదు. ఎందుకంటే మాకు అలాంటి ఇష్టములే లేవు, అంతేకాక మాకిప్పుడు ఈ ప్రపంచమంతా ఒక మాయా నగరముగా లేక నిస్సారముగా అనిపిస్తూ ఉండినది. అంతేకాక మేము వారికిలా కూడా చెప్పేవారము - మేము సత్యయుగములోని భారతదేశము కూడా చూశాము. అది ధర్మభూమి, దేవ భూమి. అచ్చట బంగారు, వెండి భవనాలుండేవి. అందులో రాజులు - ప్రజలు అందరూ సుఖముగా ఉండినారు. దానికి పోల్చుకుంటే ఈనాటి బొంబాయి ఏ పాటిది. ఇది క్రూర ఖండము అనగా మాయావిగా అయిపోయింది. అందుకే జ్ఞాన ప్రాప్తి చేసుకున్న కవి ఇలా వ్రాశారు -

ధర్మభూమి ఇప్పుడు క్రూర ఖండమైపోయింది,

పూజ్యులీనాడు పూజారులైపోయారు

నిర్వికారత ఒక స్వప్నమైపోయింది,

అందరూ భికారులైపోయారు

భోగించి – భోగించి అలసిపోయారు

అందరిని మాయా సర్పము కాటేసింది

ఒక మూర్ఛిత స్థితిలో అందరూ వ్యాకులతలో ఉన్నారు

స్వయంను శరీరముగా భావించి కూర్చున్నారు

అందరూ ఈశ్వరులే అని కొందరంటారు

కొంతమంది భగవంతుడే లేరని అంటారు

ఎన్ని నోర్లున్నాయో అన్ని మాటలు

సత్యమైన ప్రమాణమేదియు లేదు

శివబాబా ద్వారా దివ్య దృష్టిని ప్రాప్తి చేసుకొని స్వర్గ దృశ్యములను చూసిన మేము ఆ మాయా నగరము బొంబాయిని చూసి ఏమి చేయాలి? ఈ భూమి పై నివసించు జనులు సత్యయుగములో పూజ్య దేవతలుగా ఉండినారు. కాని ఇప్పుడు వారు పూజారులుగా, వికారులుగా అయ్యారు. ఈ విధంగా మాట్లాడి మేము వారిని ఆపేవారము. మా సంబంధీకులు అనేకసార్లు మాకు రకరకాల ఆహార పదార్థాలు, వైభవాలు తీసుకొని వచ్చేవారు. కాని మేము సదా మా చేతులతో రెండు సాదా రొట్టెలు తయారుచేసుకొని సాధారణ కూరలతో భోంచేసేవారము, మనసులో ఈశ్వరుని గుణగానము చేసేవారము. ఇది చూచి బ్రహ్మా వత్సలు తమ జీవితాలను చాలా ఉన్నతముగా చేసుకున్నారని వారి మనసులో నాటుకున్నది. వీరికి బయట తిరగాలనే సరదాగాని, ఆహార పానీయాల పై మోజుగాని లేదు. వీరి జీవితములో ఉన్నతమైన త్యాగ భావన ఉన్నది. ఒకవైపు వారు బొంబాయిలో అనేక ఫ్యాషన్లు, అచ్చట వస్త్రాలను, సాధారణ ఆహార పానీయాలను చూశారు కనుక వారు బ్రహ్మా వత్సల త్యాగముతో ప్రభావితులయ్యారు. అందువలన వారు మమ్ములను కరాచికి వాపసు పోనివ్వలేదు. కాని మేము వాపస్ వెళ్లే తీరాలి. మేమిచ్చట ఎంత కాలముండినామో, అంత కాలము మేము వారికి మధురమైన ఈశ్వరీయ జ్ఞానము వినిపిస్తూనే ఉండినాము, వారిని పరమపిత పరమాత్ముని స్మృతిలో కూర్చోబెట్టేవారము. మా వద్దకు వచ్చే ఇతరులందరికీ మేము వారికీ సందేశమిచ్చేవరము –

ఇప్పుడు శివబాబాను స్మృతి చేయండి.

మీరు ముక్తిధామానికి వెళ్లాలి.

మీ పురుషార్థ బలము ద్వారా,

మీరు సత్యయుగమునకు రావాలి

ఇది స్వర్ణిమ సంగమయుగము

శివబాబా మరలా వచ్చారు,

బ్రహ్మా నోటి ద్వారా శివబాబా

అదే గీతా జ్ఞానము వినిపించారు

ఇప్పుడు సృష్టి అంతము కానున్నది,

భయంకరమైన వినాశనము ఎదుర్లో నిలిచి ఉంది

ఇది అందరికీ చివరి సమయమని,

శివబాబా తెలిపారు

పాండవ శివశక్తి సేనల రణభేరి

ఇప్పుడు మరలా మోగుతుంది

శివబాబా నాయకత్వములో

మరలా మాయను కొట్టి తరమాలి

ఇప్పుడు శివబాబాను స్మృతి చేయండి

మీరు ముక్తిధామానికి వెళ్లాలి.

కొంత సమయము తర్వాత యజ్ఞమంతటిని స్థానాంతరము చేయమని బాబాకు ఒక ఆహ్వాన పత్రిక వ్రాసి పంపారు. అయితే ఎవరికైతే జ్ఞానము వినాలని ఉందో, ఎవరైతే ఈశ్వరీయ నియమాలను పాలిస్తారో వారి ఆహ్వానమ మన్నించబడుతుందని బాబా వారికి తెలిపారు. ఈ లేఖను యజ్ఞమును స్థానాంతరము చేయుటకు ఆహ్వానము పంపించాము. అంతేకాక యజ్ఞవత్సలందరి ఆవాస - నివాసములను అనుకూలమైన మంచి భవనమును భారతదేశములో వెతకమని మాతో చెప్పారు. నేను, బ్రహ్మకుమారి లీలావతిగారు పూనా, బొంబాయి, అహ్మదాబాదు మొదలైన నగరాలలో చాలా భవనాలు చూశాము, కాని 250 - 300 మంది యజ్ఞ వత్సలందరు కలిసి ఉండుటకు చాలినంత పెద్ద భవనము ఆ మూడు నగరాలలో మాకు కనిపించలేదు. భవనమును వెతుకుటకు అహమ్మదాబాదులో మాకు సర్వానంద్ గారు, గంగేశ్వరానంద్‌గారు( ప్రసిద్ధ సన్యాసులు, ప్రచారకులు వీరిని సింధీలు గురువులుగా అంగీకరించేవారు) చాలా సహయోగమిచ్చారు. వారు తమ సన్యాసి - శిష్యుడైన సిద్ధానంద్‌గారిని మాకు తోడుగా పంపించారు.

చివరికి మేము ఆబూ పర్వతమునకు ఏదైనా అనుకూల భవనమును చూచుటకు వచ్చాము. కొంతమంది మా లౌకిక సంబంధీకులు మా జతలో ఉండినారు. నేను, ఒక దైవీ సోదరి బ్రహ్మకుమారి రుక్మిణి గారితో కలిసి ఇల్లు వెతుకుతూ - వెతుకుతూ ఆబూ పర్వతము పై ' బృజకోఠి ' ని చూశాము. అది భరతపూర్ మహారాజుగారిది. నాకు ఆ భవనము నచ్చింది. ఆ ఇల్లు అంత బాగా లేకున్నా ఆ ఇంటిని చూస్తున్న సమయములో నాకు బాబాగారి కొన్ని మహావాక్యాలు గుర్తొచ్చాయి. అందువలన ఆ ఇంటిని తీసుకొనుట ఉచితమనిపించింది. బాబా మాకు చాలా కాలము క్రింద సింధ్‌లో - " పిల్లలూ, చివర్లో బ్రహ్మవత్సలైన మీరు వెళ్లి పర్వతాల పై మహారాజుల భవనాలలో తపస్సు చేస్తారు " అని చెప్పేవారు. బాబా చెప్పిన ఈ మాటలు నా మనసులో పదే - పదే ప్రబల ప్రేరణ రూపములో ఉత్పన్నమవుతూ నా మస్తిష్కమునకు ఈ ఆబూ పర్వతమే ఆ పర్వతము, ఈ బృజకోఠి మహారాజు భవనము (భరత్‌పూర్ మహారాజు) తెలుపసాగాయి. కనుక ఇదే ఆ పర్వతము, దీనిని గురించే బాబా మాకు పదే - పదే ఇలా చెప్తూ వచ్చారు - చివర్లో కూడా చెప్తూ ఉండినారు - ఈ కలియుగ వికారి సృష్టి నాశనమైనప్పుడు బ్రహ్మ వత్సలు ఈ పర్వతము పైనే ఉండి ఇక్కడ నుండే వినాశనము చూస్తారు. కనుక నాలో ప్రబల ప్రేరణ కలిగింది - " ఇది అదే పర్వతము, ఇదే ఆ మహారాజ భవనము. ఇచ్చటికే మేము శివశక్తులము, పాండవులము అనగా బ్రహ్మ వత్సలు వచ్చి తపస్సు చేయాలి, నివసించాలి." కనుక నేను అహ్మదాబాదుకెళ్లి కరాచిలో ఉన్న బాబాకు ఫోను చేసి బృజకోఠి విషయములో వారి సలహాను అడిగాను. బాబా వెంటనే ఎలా అంగీకరించారంటే, బాబా మనసులో ఇక్కడకు వచ్చే ప్లాను ముందే ఉన్నట్లు, మమ్ములను కేవలము వెతికే సేవ చేయు అవకాశము కల్పించి, సంతోషమును కలిగించుటకు పంపినట్లు నాకన్పించింది.

సిద్ధానంద్‌గారు బృజకోఠిలో మాతో కలిసి కొన్ని రోజులుండినారు. వారు వెళ్లునప్పుడు వారి అనుభవమును వినిపిస్తూ ఇలా అన్నారు – " స్త్రీ – పురుషులు కలిసి పవిత్రముగా ఉండలేరని నేను భావించేవాడిని కాని నా జీవితములో ఇది సంభవమని నాకు మొట్ట మొదట అనుభవమయింది. ఇచ్చట ఉన్నన్ని రోజులు నాకు ఎప్పుడు కూడా స్త్రీ – పురుష భావమే కలుగలేదు. సదా ఆత్మిక దృష్టే ఉండినది. కర్మ సన్యాసుల సాంగత్యములో ఉన్నప్పుడు నా దృష్టి ఇంత పవిత్రముగా ఎప్పుడూ లేదు.

**యజ్ఞములో ఒక విశేష సేవాధారి సోదరుడు ఆబూకు వచ్చుట**

శివబాబా సింధ్ అనగా పాకిస్తాన్ నుండి యజ్ఞమును భారతదేశములోకి మార్చుటకు నిర్దేశించినపుడు ఆబూలో బృజకోఠిని తీసుకొనుటకు, బ్రహ్మముఖవంశావళి బ్రాహ్మణులు నివసించుటకు అందరికంటే ముందు బాబా ఒక విశేష అనుభవీ బ్రహ్మకుమార్‌ను పంపించారు. అతడు యజ్ఞ వత్సలలో ఒక ముఖ్య సోదరుడు. అతనికి శివబాబా విశ్వకిశోర్ అని పేరు పెట్టారు. పేరుకు తగినట్లే వారి పురుషార్థముండేది. భవిష్యత్తులో విశ్వమునకు మాలికులైన శ్రీనారాయణునికి కుమారుడగునంత పురుషార్థము చేస్తూ ఉండినారు. ఈశ్వరీయ జ్ఞానములోనికి వచ్చుటకు ముందు వారు కలకత్తాలో ప్రసిద్ధి చెందిన నగల వ్యాపారిగా ఉండేవారు. లౌకికములో వారు బాబాకు అన్న కుమారుడు. వారికి బాబా పట్ల గాఢమైన స్నేహము, అత్యంత గౌరవము ఉండేది. వారికి బాబాయే నగల వ్యాపారము నేర్పించి అందులో నిపుణునిగా చేశారు. బాబాకు ఈశ్వరీయ సాక్షాత్కారములు జరిగిన తర్వాత నగల వ్యాపారము నుండి విశ్రాంతి తీసుకున్నారు. అప్పుడు విశ్వకిశోర్‌గారి ఆలోచనలో కూడా బాబాను అనుకరించాలనే ఆలోచన కలిగింది. వారు తమ మనస్సులోని కోరికను బాబాకు తెలిపారు. కాని అప్పుడు బాబా ఇంకా కొంత సమయము ఆగమని, కొంత సమయము తర్వాత ప్రభువుకు పూర్తిగా సమర్పణగుటకు సలహా ఇవ్వబడుతుందని చెప్పారు. విశ్వకిశోర్‌గారు ఏ విషయములోనైనా బాబా సలహాను పాటించుటలోనే సంతోషము పొందేవారు. కొన్ని సంవత్సరములలోనే వారికి ఈశ్వరీయ యజ్ఞములో సమర్పణగుటకు ప్రేరణ లభించింది. అప్పటి నుండి వారు పరివార సహితముగా యజ్ఞములో సమర్పితమయ్యారు. వారి యుగల్ (లౌకిక పత్ని) పేరు బ్రహ్మకుమారి సంతరి కూడా లగ్నముతో, తన్మయత్వముతో, త్యాగముతో ఈ ఈశ్వరీయ విద్యను అధ్యయనము చేయుటలో, సేవా కార్యములో లగ్నమైపోయారు.

విశ్వకిశోర్‌గారు కూడా చాలా అనుభవము కలవారు, ఆలోచనాపరుడు, నిశ్చయబుద్ధి, త్యాగబుద్ధిగల నమ్మకస్థుడు, విశ్వాసపాత్రుడు. వారు యజ్ఞకార్యార్థము ఎవరినైనా కలిసినపుడు వారు ఆయనను ఈ సంస్థలో నీ స్థానమేది? ఈ సంస్థకు మీరు సెక్రటరీనా? అని అడిగేవారు. అందుకు విశ్వకిశోర్‌గారు నేను ఇక్కడి మాతలకు-సోదరీలకు ఒక చిన్న సేవాధారిని, సాధారణ ఈశ్వరీయ సేవకుడనని చెప్పేవారు.

వారు పత్ర వ్యవహారములో కూడా ఈశ్వరీయ సేవకుడనని వ్రాసి సంతకము చేసేవారు. ఈ ఈ విధముగా వారు ఈశ్వరీయ విశ్వవిద్యాలయములో ఒక ప్రబంధకులై ఉండినారు.

విశ్వకిశోర్‌గారు భారతదేశమునకు వచ్చి భరత్‌పూర్ మహారాజుగారి భవనము బృజకోఠిని యజ్ఞవత్సల విద్యాధ్యయనమునకు, ఆవాస నివాసములకు తీసుకున్న తర్వాత యజ్ఞ మాత-పితలు, యజ్ఞవత్సలందరు ఆబూకు వచ్చేశారు.

## మన పోరాటము పాములతోనే అని బాబా అన్నారు

బ్రహ్మకుమారి మన్మోహిని గారు ఇలా అంటున్నారు-నేను తయారై బృజకోఠి నుండి బాబా, మమ్మా, యజ్ఞవత్సలకు స్వాగతము పలుకుటకు ఓఖా ఓడరేవుకు బదులుదేరునపుడు పైనున్న ఒక గదిలో ఒక పొడవైన లావుపాటి పామును చూచాను. అది చూచి బహుశా యజ్ఞవత్సలకు సరియైన స్థానమును ఎన్నుకోలేదేమో అను సంకల్పము నాకు కలిగింది. అందువలన నేను ఓఖా ఓడరేవులో బాబాను కలిసినపుడు వారి చెవిలో మెల్లగా

'బాబా మనము తీసుకున్న భవనములో ఒక పాము ఉన్నది' అని చెప్పాను. బాబాకీ విషయము చెప్పుట నా కర్తవ్యముగా భావించి వారి చెవిలో వేశాను. ఈ మాటలు విని బాబా చిరునవ్వుతో - "బిడ్డా ఏం పర్వాలేదు. మనలను పాములేమి చేస్తాయి. మనము పాములతోనే పోటీ పడాలి" అని అన్నారు. ఇక్కడ పాములంటే కామ, క్రోధాది వికారాలతో, ఆసురీ స్వభావముగల మనుష్యులతో అని బాబా అభిప్రాయము. బాబా అన్న ఈ మాటలు విని, నేను నా మనస్సులో పద స్వయము బాబాయే ఈ స్థానమును ఇష్టపడినారని సంతసించాను. అంతేకాక బాబా మా స్థితిని సంపూర్ణ స్థిరముగా, నిర్భయముగా చేస్తారని కూడా అనిపించింది.

యజ్ఞవత్సలందరు ఆబూ పర్వతము పైకి వచ్చేశారు. యజ్ఞము కొరకు ఆబూనే ఎందుకు ఎన్నిక చేశారో తెలియదు అని యజ్ఞవత్సల మనసులో కూడా ఆలోచన కలిగింది. కాని ఆ తర్వాత జ్ఞాన మురళిలో 5000 సంవత్సరాల క్రితము కూడా ఆదిదేవుడైన బ్రహ్మాబాబా, ఆదిదేవి సరస్వతి తమ యజ్ఞవత్సల సహితము ఇక్కడ తపస్సు చేశారని, దాని స్మృతి చిహ్నముగానే ఇక్కడ ప్రపంచములో అతిసుందరమైన దిల్‌వాడా మందిరము, అంబాజి మందిరము, అధర్‌దేవి మందిరము, కుమారికన్య మందిరము, అచల్‌గఢ్ మందిరము నిర్మించబడి ఉన్నాయని శివబాబా తెలిపించారు. అంతేకాక ఇక్కడ చరిత్రలో ప్రసిద్ధి చెందిన ఒక యజ్ఞ కుండము కూడా ఉన్నది. ఈ యజ్ఞము ద్వారా సూర్యవంశ రాజుల పూర్వజులు వచ్చారని కూడా ఒక కట్టు కథ కూడా ఉన్నది. ఇది తెలుసుకున్న తర్వాత దిల్‌వాడా మందిరము చూచిన తర్వాత యజ్ఞవత్సలందరూ చాలా సంతోషించారు. ఒకవైపు దిల్‌వాడా మందిరములో కల్ప క్రితపు జడ స్మృతి చిహ్నాలు మరోవైపు దైవీ మాత-పితలతో అనగా ఆదిదేవుడు-ఆదిదేవీతో ఇదే పర్వతము పై 5000 సంవత్సరాల క్రితము వలె జ్ఞాన-యజ్ఞము చేస్తున్నాము, సూర్యవంశ మహారాజులయ్యే పురుషార్థము చేస్తున్నారు. అందుకే కవి ఈ క్రింది విధముగా పద్యాలు అంకితము చేశాడు........

కనులు తెరుచుకొని దిల్‌వాడాను చూడండి
మనసులో బంధించిన కిటికీని తెరవండి
మందిరములో దేవుళ్ల ప్రతిమలు
బ్రహ్మావత్సల ప్రతిమలే
మందిరములోని సజీవ రూపాలను మధువనములో చూచాను,
ఆదిపిత జగదంబలతో వీరిని తపస్సు చేస్తూ ఉండుట చూచాను,
అగ్ని కుండ గుహ్యరహస్యమును
బ్రాహ్మణ సమాజము తెలుసుకున్నారు
నేడు శివుడు వారిని రచించారు
రుద్రయజ్ఞము పై మాకు గౌరవముంది
సంగమయుగములో శుభవర్ణ బ్రాహ్మణులు
ఈ యజ్ఞములో సమర్పణై
తమ తనువు–మనసు–ధనమును స్వాహా చేసి
అశ్వమేధమును పూర్తి చేస్తారు.
జీవితములో ఈ ఆహుతులు చేసి
తల్లి సరస్వతి, బ్రహ్మ–బ్రాహ్మణులు
సత్యయుగములో శ్రీ లక్ష్మీ – నారాయణులుగా అవుతారు

## ఆబూకు యజ్ఞవత్సలు వచ్చి పర్వతము పై తపస్సు చేయుట

సింధ్ నుండి స్థానాంతరమై యజ్ఞవత్సలందరు ఆబూలోని బృజకోఠిలో నివసించసాగారు. వారు ఈశ్వరీయ విద్యాధ్యయనము చేస్తూ ప్రభు స్మృతిలో లవ్‌లీన్‌గా ఉండేవారు. ప్రతి రోజు ప్రాత: కాలములో వారికి ఈశ్వరీయ జ్ఞాన మురళిని వినిపించి అతీంద్రియ సుఖమునిచ్చే బాబా వారిని షికారుకు, పర్వతాలనధిరోహించుటకు తమతో తీసుకెళ్లేవారు. యజ్ఞవత్సలందరు నిక్కర్లు, రబ్బరు బూట్లు ధరించి సామూహికముగా బృజకోఠి నుండి డ్యామ్ లేక్, నక్కీ లేక్ మొదలైన వాటి వైపు తీసుకెళ్తూ ఉంటే స్థానికులు ఆశ్చర్యముతో వారిని, ఈ శక్తి దళము ఎక్కడ నుండి వచ్చిందని కన్నార్పకుండా చూచేవారు. మేము స్వప్నమేది చూచుట లేదు కదా అని వారి మనసులో ప్రశ్న తలెత్తేది. మరెప్పుడూ ఇంత పెద్ద సంఖ్యలో కన్యలు-మాతలను ఈ స్ఫూర్తితో, ఈ వేగముతో పరుగెత్తుతూ - నడుస్తూ ఉండుట, పర్వతముల పైకెక్కుట చూచి ఉండలేదు. ఇంతమంది శ్వేత వస్త్రధారులైన యజ్ఞవత్సలు పర్వతముల పైకి ఎక్కుతూ ఉంటే, దారిలో వెళ్లేవారు ఎక్కడి వారు అక్కడే నిల్చొని అదే పనిగా చూస్తూ నిలబడిపోయేవారు. కాని వీరే గుప్త వేషములో ఉన్న శివ-శక్తులు లేక రాజ-ఋషులని తెలియదు. శక్తులంటే కత్తులు, బాణాలు, కవచాలు మొదలగు ఆయుధాలు ధరించి అలంకరింపబడి ఉంటారని, అసురులతో యుద్ధము చేసేవారని వారు విని ఉండినారు. కాని ఈ సత్యమైన శక్తులు ఇలా అనేవారు....

మా కవచము సహజ యోగము

మేము జ్ఞాన ఖడ్గములు ధరించి

రాత్రింబవళ్లు పంచవికారాలతో

యుద్ధము చేస్తూ ఉండినాము.

మాది అలౌకిక యుద్ధము

మేము మాయను చంపేస్తున్నాము

ఈ కామ శత్రువు, క్రోధ శత్రువు

ఒక్కొక్కటే అన్ని ఓడిపోతున్నాయి.

మనసును జయించే ఈ మహాయజ్ఞములో

హింస అను మాటే లేదు

బ్రహ్మా సంతానమైన మేము మరజీవా పిల్లలము

ఏ హత్య చేయము.

బ్రహ్మాకుమారి కుమారికాగారు(దాది ప్రకాశమణి గారు) ప్రస్తుతము ఈ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ ముఖ్య ప్రశాసిక ఇలా చెప్తున్నారు(ఇప్పుడు అవ్యక్తమై అవ్యక్త సేవ చేస్తున్నారు) - బాబా మమ్ములను పర్వతము పైకి తీసుకెళ్లునపుడు, వారి వయస్సు 70 సంవత్సరాల కంటే ఎక్కువగా ఉండినా మా అందరి కంటే వేగముగా నడిచేవారు. పర్వతము పైకి ఎక్కేవారిలో వృద్ధ మాతలు, చిన్న వయస్సు గల బ్రహ్మాకుమారీలు కూడా ఉండినారు. కాని బాబా వారి జతలో ఉండినందున అందరూ ఎంత సంతోషముగా కొంత పైకి ఎక్కేవారంటే పైకి వెళ్లి బహుశా స్వర్గ ప్రాప్తి లభిస్తుందేమో అన్నంత హర్షితముగా కనిపించేవారు. పర్వతము పైకి వెళ్లి మమ్మా-బాబాలు యజ్ఞవత్సలందరికి ఈశ్వరీయ జ్ఞానములో రమణీయ రహస్యాలతో ఆనందపరచేవారు. వారు పిల్లలకు తల్లిదండ్రుల ప్రేమనిచ్చి వారిని యోగములో కూర్చోబెట్టేవారు. బాబా ఇలా చెప్పేవారు - చూడండి, మనమిప్పుడు బేహద్‌లోకి వచ్చేశాము. ఇక్కడ వాతావరణము ఎంతో స్వచ్ఛముగా, శాంతిగా ఉంది. ఈ వాతావరణములో శివబాబా స్మృతి చేయుటలో ఎంత ఆనందముందో గమనించండి. అందరూ అంతర్ముఖులై కూర్చొని మనందరిని అజ్ఞాన నిద్ర నుండి మేల్కొలిపి ఇంత శ్రేష్ఠముగా తయారు చేసి సృష్టి ఆది-మధ్య-అంతముల రహస్యమును తెలిపిన అత్యంత ప్రియమైన బాబాను స్మృతి చేయండి. ఇలా చెప్తూ-చెప్తూ బ్రహ్మాబాబా కనుల నుండి ప్రేమసాగరులు ఒక అద్భుతమైన ప్రకాశమునిచ్చేవారు. వారు శివబాబా మధుర స్మృతిలో తన్మయమైపోయేవారు. వారి ముందు కూర్చొని ఉన్న యజ్ఞవత్సలందరికి కూడా

తమ యోగ దృష్టి ద్వారా యోగ స్థితులుగా చేసేవారు. కొంతమంది వత్సలు ధ్యానావస్థలోకి వెళ్లిపోయేవారు.

ఆ స్థితిలో ఆ వత్సల నేత్రాలు మూసుకు పోయేవి. కిశోర ప్రాయములోని శ్రీకృష్ణుడు వారి ముందున్నట్లు, కృష్ణుని వ్రేలు పట్టుకొని వారితో రాస్ చేస్తున్నట్లు రాస్ చేసేవారు. రాస్ చేస్తూ చేస్తూ కొన్నిసార్లు వారు కొండ అంచుల వరకు వెళ్లేవారు. వారెక్కడైనా పర్వతము అంచు పై నుండి క్రింద పడతారేమో అని ఇతర పిల్లలకు అనిపించేది. కాని అది కేవలము వారి భ్రమ మాత్రమే. ఎందుకంటే వారు దివ్యదృష్టి వరదానమును పొందుకొని దివ్యమూర్తి అయిన శ్రీకృష్ణునితో రాస్ చేస్తూ ఉంటే, అనగా ప్రభువే ఆధారముగా ఉన్న వారెందుకు క్రింద పడతారు? అక్కడ ఏకాంత స్థానములో, ప్రపంచములలోని జనుల శబ్ధములు లేని స్థానములో వికారులెవ్వరు లేని చోట, ఈశ్వరీయ జ్ఞాన శ్రవణము, యోగాభ్యాసము లేక తమ ఆత్మిక తండ్రితో ఆత్మిక సంభాషణ ఎంత సుఖముగా ఉండేదనగా వాటిని మాటలలో వర్ణించలేము.

చాలాసార్లు బాబా అందరికి - పిల్లలూ, ఇద్దరు లేక ముగ్గురు సోదరీలు కలిసి కొండ పై వేరు వేరు స్థానాలలో ఈశ్వరీయ స్మృతిలో కూర్చోండి లేక జ్ఞాన మథనము చేయండి. ఎలాగైతే ఆవు నెమరు వేస్తుందో అలా మీరు కూడా విన్న జ్ఞానము పై విచారసాగర మథనము చేయండి అని చెప్పేవారు. ఈ విధముగా శ్వేత వస్త్రధారులైన బ్రహ్మాకుమారి - కుమారులు ఆబూ పర్వత ఎత్తైన శిఖరము పై కూర్చున్నప్పుడు క్రింది నుండి చూచే వారికి పర్వతాన్ని తెల్లని మేఘాలు కప్పి ఉన్నట్లనిపించేది. వారు వరుసలు వరుసలుగా ఒకరి వెనుక ఒకరు పర్వతము పైకి ఎక్కుచున్నపుడు క్రింద రోడ్డు పై పోవు వారికి ఆకాశములో తెల్లని పక్షులు ఎగురుతూ పోతున్నట్లనిపించేది.

బాబా చాలాసార్లు పిల్లలకు తినిపించే పదార్థాలు, తాగే పానీయాలు కూడా తమ వెంట తీసుకెళ్లేవారు. వారు ప్రాత: కాలము తర్వాత చేంబరులో చాలా ప్రేమగా ఈ రోజు బాబా పిల్లలను పిక్నిక్‌కు తీసుకెళ్తారు అని చెప్పేవారు. మధురమైన పిల్లలూ, ఈ రోజు బాబా ఇప్పుడే పర్వతము పైకి వెళ్తారు. అక్కడ శివబాబా మధుర స్మృతిలో కూడా కూర్చుంటారు, జ్ఞాన చర్చ కూడా చేస్తారు. తర్వాత బాబా తమ చేతులతో ప్రియమైన పిల్లలకు టోలి (ప్రసాదము) కూడా తినిపిస్తారు. పిల్లలూ, ఇది కుటుంబ సత్సంగము లేక ఈశ్వరీయ విశ్వ విద్యాలయము. లౌకిక పరివారములో ఎలాగైతే ముసలి తండ్రి లేక తాత కూర్చొని పిల్లలకు కథలు వినిపిస్తారో, శిక్షణనిస్తారో, ప్రేమతో తినిపిస్తారో - తాపిస్తారో అలా సర్వాత్మల తండ్రి అయిన శివబాబా, దాదా (బ్రహ్మాబాబా) కూడా పిల్లలైన మీ ఆత్మలందరికి జన్మ-పునర్జన్మల కథను వినిపిస్తారు. మీరు చాలా అపురూపమైన పిల్లలు కల్పము తర్వాత వచ్చి తండ్రిని కలుసుకున్నారు. వారు ప్రేమసాగరులు, పిల్లలైన మీకు స్వయంగా తినిపిస్తారు, మురిపిస్తారు, వినోదం కలిగిస్తారు. వారు నిరాకారులు, వారికి తమ స్వంత శరీరము లేదు. అందుకే వారు ఈ దాదా శరీరమును అప్పుగా తీసుకున్నారు. వారు ఈ దాదా చేతులతో, అత్యంత ప్రీతితో మీ నోటికి ఈ యజ్ఞములోని శుద్ధమైన టోలీని అందిస్తారు. యజ్ఞములోని పవిత్ర బ్రహ్మాభోజనము యొక్క ఒక్కొక్క క్షణము కొరకు దేవతల సహితము తహతహలాడతారు. పిల్లలూ, మీరు చాలా సౌభాగ్యశాలురు. మీకు స్వయం పరమపిత పరమాత్మ శివుడు అత్యంత ప్రీతిగా తినిపిస్తారు, చదివిస్తారు. కొంచెం ఆలోచించండి, త్రిలోకముల తండ్రి శివబాబా స్వయం ఇంత దూరము నుండి, పరంధామము నుండి వచ్చి మిమ్ములను చదివిస్తారు. వారిని పొందుకొనుటకు సన్యాసులు అడవులలో వెతుకుతున్నారు. ఒక సెకండు దర్శనము కొరకు తీవ్రమైన భక్తి చేయువారు తమ తలలను సహితము ఖండించి వారి పాదాల చెంత సమర్పించుటకు సిద్ధమౌతారో, రాజులు తమ రాజ్యభాగ్యమును కూడా సమర్పించుటకు సంకోచించరో అటువంటి అందరికి ప్రియమైన తండ్రి వచ్చి పిల్లలైన మిమ్ములను చదివిస్తారు, ప్రేమతో మురిపెము చేస్తారు, మీ సఖుడై మీతో ఆడుకుంటారు. ప్రభువుతో మిలనము చేయు ఇటువంటి జీవితమునే శాస్త్రాలలో గాయనము చేశారు. కాని ప్రపంచము సాధారణ వేషములో, గుప్త వేషములో ఉన్న మిమ్ములను గాని, ఆ పరమపితను గాని గుర్తించలేరు. ఎందుకంటే ఈనాటి మనుష్యుల కనుల పై వికారములనే మందమైన తెర అడ్డముగా ఉన్నది. వారి దృష్టి కేవలము దేహాలను మాత్రమే చూడగలదు. కనుక పిల్లలూ, మీరు తయారు కండి, ఈ పురుషోత్తమ యుగములో మిగిలిన కొంత సమయమైనా ఆ తండ్రితో బాగా మిలనము చేయండి, జన్మ జన్మాంతరాలుగా ఎవరి కొరకు భక్తి చేశారో వారి నుండి ఇప్పుడు ఎంత ప్రేమ ఖజానాను దోచుకోవాలో అంత దోచుకోండి.

ఈ విధముగా నారాయణీ నషాతో తడిపి ఈశ్వరీయ విమానమును ఎక్కించి మధురమైన చిరునవ్వు,

ప్రేమ, యోగముల తేజస్సుతో మెరిసే కనులతో చూస్తూ మధురమైన పిల్లలూ, అని అనురాగముతో పిలుస్తూ బాబా కొంతమందికి తమ వేలినిస్తూ, కొంతమంది వేలును పట్టుకొని నడిపిస్తూ, ఒక్కొక్కరిని గురించి అడుగుతూ, పిల్లలను వెనుకకు తిరిగి హర్షిత నయనాలతో చూస్తూ తీసుకెళ్ళేవారు. నడుస్తూ నడుస్తూ ఒక్క సెకండు ఆగి, వెనుకకు తిరిగి అందరి వైపు చూసి పిల్లలూ, శివబాబా స్మృతి ఉన్నదా? ఎవరి జతలో నడుస్తున్నారో గుర్తున్నదా? అని అడుగుతూ శివబాబా స్మృతిలో నడుస్తూ ఉంటే అడుగడుగులో పదమాల సంపాదన జమ అవుతుందని చెప్పేవారు.

అప్పుడప్పుడూ పిల్లలూ, మీరు ముందు నడుస్తూ ఉండండి, నేను మీ వెనుక వస్తాను. ఎందుకనగా గోవులను సంరక్షించే వ్యక్తి అవి అటు ఇటు పోకుండా సదా గోవుల వెనుకనే నడుస్తూ ఉంటాడు అనేవారు. అప్పుడప్పుడూ పిల్లలూ, నేను ముందు వెళ్తూ ఉంటాను, మీరు నా వెనుక రండి. ఎందుకంటే పండా (మార్గదర్శకుడు) సదా ముందుండి దారి చూపుతూ ఉంటే యాత్రికులు అతని వెనుక నడుస్తూ ఉంటారు. ఈ విధముగా ప్రతి రోజు మధురమైన ఈశ్వరీయ జ్ఞాన మురళి ద్వారా వారు అందరినీ ఆనందపరుస్తూ ఉండినారు. అప్పుడప్పుడు వారు మాటలనే గోవులకు గోపాలునిగా, రక్షకునిగా అయ్యేవారు. అప్పుడప్పుడు ఆత్మలను పరంధామానికి లేక వైకుంఠానికి యాత్ర చేయించే పండాగా అయ్యేవారు. అప్పుడప్పుడు వారి చేయి పట్టుకుని నడుస్తూ ఉంటే, ఉన్నట్లుండి ప్రేమతో - బిడ్డా, ఎవరి చేయి పట్టుకొని ఉన్నావు? - శివబాబా చేతినా లేక బ్రహ్మాబాబా చేతినా? బిడ్డా, ఎప్పుడూ చేయి వదలవు కదా? ఈ చేతిని పట్టుకుంటే ఎక్కడికి చేరుకుంటావో తెలుసా? అని అడిగేవారు. మరో క్షణములో మరొకరితో పిల్లలూ, ఎవరి జతలో నడుస్తున్నారు? అని అడిగేవారు. బాబా జతలో అని పిల్లలు చెప్పేవారు. అప్పుడు బాబా సరే పిల్లలూ, ఈ బాబా ద్వారా ఏ వారసత్వము లభిస్తుందో తెలుసా? ఆ వారసత్వ సంతోషములో నడుస్తూ ఉండండి. శివబాబా మీకు రాజయోగము నేర్పించి రాజాధి రాజులుగా తయారు చేస్తారు అని అనేవారు.


ఇలా మాట్లాడుతూ వారు చాలా వేగముగా నడిచి చాలా ముందుకు వెళ్ళిపోయేవారు. " ఇది ఎటువంటి శక్తిదళమో చూడండి! ఎంత వెనుక పడిపోయారు! అరే ముసలివారు యవ్వనవంతులైపోయారు, యవ్వనవంతులు ముసలివారైపోయారు" అంటూ మరలా ఇలా అనేవారు - " ఈ శరీరములో రెండు ఇంజన్లున్నాయి. ఒకటేమో బ్రహ్మ ఆత్మ, రెండవది శివబాబా ఆత్మ అనగా పరమాత్మ." అందుకే బ్రహ్మ వేగంగా నడుస్తాడు. ఒక్కొక్కసారి కావాలనే ఆ చతురుడు పిల్లలను ఆట పట్టించుటకై వారిని కఠిన మార్గములో పర్వతము పైకి తీసుకెళ్ళేవారు. కొంతమంది మాతలు, భారముగా ఉండి వృద్ధులుగా ఉండేవారు ఎక్కలేక - " బాబా ఉండండి బాబా ఎక్కడకు తీసుకెళ్తున్నారు? బాబా ఇక్కడ పైకి ఎక్కేదానికి బాగానే లేదు. దారిలో గుండ్రాళ్ళున్నాయి, వీటి పై పాదాలు ఎక్కడ మోపాలి, ఎక్కడ పట్టుకోవాలో అర్థము కాలేదు అనేవారు. అప్పుడు బాబా పైన ఏదైనా రాయి పై నిలబడి వారికి తమ చేతినందించి పైకి ఎక్కుటకు ఆధారమిచ్చేవారు. అందరి హృదయాలకు ఆధారమైన ప్రభువు వారిని ఈ సాకుతో బాబా - బాబా అని స్మృతి చేసే అలవాటు చేయించారు. పైకి ఎక్కుతూ ఎక్కుతూ కొంతమందికి ఆయాసము వచ్చేది. అప్పుడు వారు బాబా, ఇక చాలు బాబా ఇక పైకి వెళ్ళకండి బాబా, ప్రియమైన బాబా ఈ రోజు ఇక్కడే కూర్చుంటాము బాబా అని అనేవారు. అప్పుడప్పుడు బాబా వారి మాట అంగీకరించేవారు. అప్పుడు వారు బాబా మా మాట విన్నారని సంతోషపడేవారు. ఒకవేళ వారి మాట వినకుంటే వారు అధికారముతో చూడు బాబా మా మాట విననే లేదు అనేవారు. ఈ విధముగా వారు మధురముగా బాబాను గురించి బాబాకే ఫిర్యాదు చేసేవారు. ఈ విధముగా బాబా చేయు ప్రతి కర్మలో దివ్య చరిత్ర, వారు మాట్లాడే ప్రతి మాటలో కళ్యాణ భావన నిండి ఉండేది. పిల్లలు, వృద్ధులు, మాతలు, కన్యలు అందరూ వారి మధురమైన జ్ఞాన మురళి ద్వారా, వారి దివ్య చరిత్ర ద్వారా జీవితాలలో ఆనందమును నింపుకుంటూ ముందుకు వెళ్తూ ఉండినారు.

– హిందిలో గో అనగా ఇంద్రియాలు, 'పీ' అనగా త్రాగుట. ఇంద్రియాలను జయించిన వారిని గోపికలు, గోపులు అని అంటారు.

## పాదయాత్రతో పాటు బుద్ధి ద్వారా ఈశ్వరీయ స్మృతి యాత్ర


ఆబూలో పితాశ్రీ పర్వతాల పై విహరించుటకు పిల్లలను తీసుకెళ్ళేవారు. అప్పుడు బాబా వారితో - పిల్లలూ, ఈశ్వరీయ జ్ఞానమునకు గమ్యమేదో దానిని చేరుటకు పైకి ఎక్కుతూ ఉండాలి. ఈ చిత్రములో యజ్ఞవత్సలు

ఆబూ పర్వతము పై డ్యామ్ లేక్ వద్ద వరుసగా నిలబడి కనిపిస్తున్నారు. శ్వేత వస్త్రధారులైన జ్ఞాన హంసల ప్రతిబింబాలు లేకులో కూడా హంసలున్నట్లు కనిపిస్తున్నాయి. ఈ విధముగా బాబా సహజ శారీరిక వ్యాయామము కూడా చేయించేవారు, దానితో పాటు నడుస్తూ - తిరుగుతూ, కూర్చుంటూ - లేస్తూ యోగయుక్త స్థితిలో స్థితమై ఉండు అభ్యాసము కూడా చేయించేవారు.



## బాబా పత్రము వ్రాస్తున్నారు

ప్రియమైన పిల్లలకు జాబు వ్రాస్తాను, ఆ కాగితము అందుకో అంటూ బాబా కోమలమైన హస్తాలతో, అతిప్రియమైన శిక్షణలతో పదే పదే చదవాలనిపించే జాబును వ్రాసేవారు. ఆ జాబులు జీవితములో వారికి ఒక అమూల్యమైన నిధిగా తయారయ్యేది. ఆత్మలో పవిత్రత, శక్తులు ప్రవహించినట్లనిపించేది. ఈ ఫోటోలో ఈషా బహన్ ఎవరో ప్రియమైన పిల్లల జాబు వెతుకుతూ ఉంది.



## ఒక వైపు చదువు, మరోవైపు పరీక్షలు

ఈ విధంగా ఆబూ పర్వతము పై యజ్ఞ వత్సలు యోగ తపస్సు చేస్తూ ఉండినారు. వారు శివుని వరించు పార్వతి వలె యోగ సాధన చేస్తూ ఉండినారు. యజ్ఞ వత్సలకు లభించిన సమయమునంతా వారు జ్ఞాన మురళిని అధ్యయనము చేస్తూ లేక యోగాభ్యాసము చేస్తూ ఉండేవారు. నిరంతరము ఆత్మిక ఉన్నతిలో తత్పరులై ఉ

ండేవారు. ఇప్పుడు చదువుతో పాటు కొన్ని కొత్త పరీక్షలు కూడా వారు ఎదుర్కోవలసి వచ్చేది. ఈ విషయములో ప్రస్తుతము ఆబూలో యజ్ఞ సేవ చేస్తున్న విశ్వ రతన్‌గారు ఇలా వ్రాస్తున్నారు.

ఇప్పుడు యజ్ఞ వత్సలు నివసిస్తున్న బృజకోఠి ఒక శ్మశానము వద్ద ఏకాంత స్థానములో ఉండేది. యజ్ఞ వత్సలు రాకముందు ఆ భవనములో భూతాలున్నాయని కొంతమంది ఆబూలో నివసించువారు అనేవారు. ఆబూ పట్టణ వెలుపల అడవికి సమీపంగా ఉన్నందున ఇక్కడకు చాలా సార్లు పాములు, వన్య మృగాలు కూడా వస్తూ ఉండేవి. అందువలన ఈ శిక్షణా స్థానములో యజ్ఞ వత్సలకు విష సర్పములు, క్రూర మృగాలు, ప్రేతాత్మలు, విరక్తి కలిగించు శ్మశాన వాతావరణము. ఎత్తు పల్లముల స్థానములో నిశ్శబ్ద వాతావరణము రూపములో ఒక పరీక్ష ఎదురైనది. సన్యాసులైతే పట్టణాలను వదలి విశేషంగా అరణ్యములో నివసించేవారు. వారికి క్రూర మృగాలు, విష సర్పాలు కనిపించినందున ఉత్పన్నమయ్యే భయము లేక నిర్జన ప్రదేశము మనసును భయపెట్టు మౌన పరిస్థితులను దాటుకొనుటకు వారు అభ్యాసము చేస్తారు. కాని యజ్ఞ వత్సలకు ఈ పరిస్థితులు వాటంతకవే ఎదురయ్యాయి.

కాని ఆత్మిక స్థితి, జ్ఞాన నిష్ఠ అవస్థల బలము వలన ఇటువంటి స్థానములోని ఈ పరిస్థితులకు వారు కొద్దిగా కూడా భయపడలేదు. ఏదైనా పాము తమ ముందు నుండి వెళ్తున్నా వారు దానికి కీ ఇస్తే నడిచే రబ్బరు పామును చూస్తున్నట్లు చూస్తూ అలాగే నిలబడి పోయేవారు. మేము శివబాబా వారిమి, అంతేకాక మేము వీటికే హాని కలుగజేయడం లేదు కనుక అవి మాకెందుకు శత్రువులవుతాయి? అప్పుడప్పుడు భూతము కూడా వచ్చేది కాని యజ్ఞ వత్సల యోగ బలము, పవిత్రతా బలము ముందు నిలబడలేక పోయేవి. కొద్ది రోజులకే అవి ఆ స్థానమును వదలి పారిపోయాయి. దేవీలకైతే ఇప్పుడు కామ - క్రోధాది విశ్వ వ్యాపిత భూతాల పై విజయము పొందుకొను పురుషార్థము................నిర్జన పరంధామ నివాసి అయిన పరమపిత పరమాత్మ శివుని పై మనసును స్థితము చేయు అభ్యాసము చేశారో, ఎవరైతే పాముల కంటే అధిక విషపూరితము అనగా కామమనే విషము కలిగి .......పరులైన మనుష్యుల దెబ్బలకు కూడా ఓడిపోలేదో, వారిప్పుడు ఈ పాములకు లేక నిశ్శబ్ద వాతావరణముతో ఎందుకు భయపడతారు? వారికిచ్చటి ఏకాంతము ఒక్క పరమపిత పరమాత్ముని స్మృతిలో స్థితమగుటకు చాలా అనుకూలముగా ఉండినది, యోగ తపస్సుకు చాలా ప్రియమైన వాతావరణమనిపించింది.

ఆ రోజులలో ఆబూలో గోధములు రేషన్ షాపుల ద్వారా లభించేది. ఒక్కొక్కరికి లభించే గోధుమపిండి పూర్తిగా సరిపోయేది కాదు. గోధుమ పిండితో పాటు మొక్క జొన్న పిండి, సొద్ద పిండి కూడా తీసుకోవలసి వచ్చేది. బియ్యము కూడా చాలా నాసిరకమైనవి, అది కూడా కొద్దిగానే లభించేది.

ఇచ్చట నీటిలో కూడా లవణాలు, ఖనిజులు చాలా ఎక్కువగా ఉండేవి, గాలిలో కూడా తేమ ఉండేది కాదు. నీరు చాలా భారముగా ఉండేది అనగా ఆహార-పానీయాలు, గాలి, నీరు అన్నియు పరివర్తనై నీరు చాలా భారముగా ఉండేది. అనగా ఆహార-పానీయాలు, గాలి, నీరు అన్నియు పరివర్తనైనందువలన దీనిని కూడా యజ్ఞ వత్సలు ఒక పరీక్ష రూపములో ఎదుర్కోవలసి వచ్చింది.

యజ్ఞ వత్సలలో చాలామంది ధనవంతుల కుటుంబాలలో జన్మించినందున అతిగారాభముగా, సుఖంగా ప్రీతితో పోషించబడినవారు తర్వాత అలౌకిక జన్మ తీసుకున్నప్పుడు అనగా పరమాత్మను పరమపిత రూపములో, బ్రహ్మాబాబాను అలౌకిక పిత రూపములో పొందినప్పుడు ఈ ఈశ్వరీయ యజ్ఞములో వారి లాలన, పాలన, పోషన చాలా సాత్వికముగా, చాలా ఉన్నతంగా ఉండినది. సింధ్‌లో బాబా వారిని పోషించినట్లు, సంభాళించినట్లు వారి సుఖము, ఆరోగ్యము కొరకు ఎన్ని సాధనాలు, సామాగ్రి ఏర్పాట్లు చేశారో, అంత స్నేహము, సుఖమును కల్పమంతటిలో ఏ లౌకిక తండ్రి కూడా ఇవ్వలేరు. కేవలము ఇప్పుడు మాత్రమే యజ్ఞ వత్సలను సంపూర్ణము చేయుటకు, ఇంకా ఎక్కువ సహనశీలురుగా చేయుటకు వచ్చాయి. కాని ప్రకృతిని అధీనము చేసుకొనుటకు వారికి లభించిన శిక్షణా బలము ద్వారా వారు ఆకలి - దప్పులను, ప్రతికూల జల వాయువుల ద్వారా వచ్చిన కష్టాలను కూడా సులభముగా దాటుకున్నారు. ఎందుకనగా ప్రతి రోజు జ్ఞానామృతము ద్వారా వారికి లభించిన ఖుషీ అను పోషక పదార్థములు వారి వద్ద పుష్కలంగా ఉండినందున వారు స్వతహాగా అల్పాహారులైపోయారు,

అంతేకాక ఎటువంటి పరిస్థితులనైనా సులభంగా అధిగమించు ట్రైనింగ్ కూడా వారికి లభించి ఉండినది. ఒకసారి కరాచిలో శివబాబా యజ్ఞ వత్సలు 25 రోజులు కేవలము సొద్దె రొట్టెలు, మజ్జిగ మాత్రమే తీసుకోవాలని ఆదేశించారు. అస్వస్థతగా జబ్బుతో ఉండిన వారికి కూడా ఇదే భోజనము, ఈ భోజనమే వారికి ఔషధము వలె, అమృతము వలె పని చేస్తుందని చెప్పారు. అప్పుడు కొంతమంది యజ్ఞ వత్సల మనసులో అనారోగ్యముగా ఉండే సోదరీ - సోదరులు సొద్దె రొట్టె - మజ్జిగతో ఎలా ఉంటారు? ఈ ఆహారముతో జబ్బు ఇంకా ఎక్కువవుతుందని సంకల్పముందుంచారు కాని అనారోగ్యంతో ఉన్న కన్యలు - మాతలు నిస్సంకలముతో, సంపూర్ణ నిశ్చయముతో శివబాబా తెలిపిన భోజనము బ్రహ్మా భోజనము, వైష్ణవ భోజనము లేక యజ్ఞ ప్రసాదమను భావముతో స్వీకరించారు. అలా స్వీకరించినందున వారందరికి చాలా సంతోషము కలిగింది, ఎందుకనగా రోజు రోజుకు వారి ఆరోగ్యము బాగవుతూ వచ్చింది. దాని వలన వారి నిశ్చయమింకా వృద్ధి చెందింది. అప్పుడు వారి మనసులో శివబాబా కళ్యాణకారి అని, వారి ఆజ్ఞానుసారము నడచినందువలన తప్పక కళ్యాణము జరుగుతుందని, అందులో అకళ్యాణముంటుందని ఆలోచించుట పూర్తి తప్పు అని ముద్రింపబడింది. అందువలన ఎటువంటి పరిస్థితులొచ్చినా అందులో కూడా కళ్యాణముందని వారికి నిశ్చయమేర్పడినది.

యజ్ఞ వత్సలు తమ మనసులో ఇందులో కూడా మా పురుషార్థానికి లేక శిక్షణ కొరకే ఏదో దాగి ఉందని భావించేవారు. యోగులకు నింద-స్తుతి, జయ -పరాజయము, లాభము-నష్టము, శీతలత - ఉష్ణము, ఆకలి-దప్పులు, ధనవంతము - పేదరికము మొదలవాగు రూపములో పరీక్షలొస్తాయని వారికి తెలుసు. కాని సత్యమైన యోగులు ప్రభువును ఆశ్రయించి, ఒక్క ప్రభువు స్మృతి బలము, నమ్మకాల పై వాటన్నింటిని నవ్వుతూ - నవ్వుతూ దాటుకుంటారు. అందువలన ఆహార-పానీయములు, జలవాయువుల పరివర్తన కొంతమంది యజ్ఞ వత్సల ఆరోగ్యము పై కొంత ప్రభావము చూపించినా వారంతా తమ శరీరము ద్వారా లేక ప్రకృతిలోని పంచ తత్వాల ద్వారా వచ్చిన ఈ కష్ట పరిస్థితులను సంతోషంగా దాటుకున్నారు. ఈ పరిస్థితులలో యజ్ఞ వత్సలు పరస్పర స్నేహమ, త్యాగ భావనను ప్రదర్శించారు. ఎవరి ఆరోగ్యము బాగలేదో వారికి కొంతమంది వృద్ధుల కొరకు ఇతర యజ్ఞ వత్సలు స్వ ఇచ్ఛతో మంచి గోధుమ పిండి, బియ్యము మొదలగువాటిని త్యాగము చేసి తాము మొక్క జొన్న పిండి, జొన్న పిండి రొట్టెలు తింటూ లేక చాలా తక్కువగా తింటూ గుడుస్తూ వచ్చారు.

## రక రకాల ఆసక్తులను త్యాగము చేయుట

ప్రపంచములోని జనులలో చాలా ప్రకారములైన ఆసక్తులుంటాయి. సాధారణముగా వారు ఎక్కడ జన్మిస్తారో, ఆ స్థానాన్ని ఎవరితో దేహ సంబంధములుంటాయో లేక ఎక్కువ సయము గడుపుతారు ఆ బంధువులతో లేక సంబంధీకులను, వారి ఆహార పానీయాలు లేక ఆచార వ్యవహారములో ధనమును, పదార్థాలను విడిచిపెట్టలేరు. అవి విడిచి పెట్టినందున అనేకమందికి కళ్యాణము జరగవచ్చు కాని విడిచిపెట్టలేరు. కాని యోగుల లక్ష్యమే సర్వ ఆసక్తులను త్యాగము చేసి, అడుగడుగునా నేర్చుకొనుట, జీవితమును పరివర్తన చేసుకొనుట, ముందుకు వెళు ్లట, స్వయమును మలుచుకొనుటకు యోగ్యులుగా, నిస్సంకుల్పలై ప్రతి పరిస్థితిని ప్రభువుకు అర్పణ చేయుట. అందువలన ఎంత అలవాట్లను, సంస్కారములను చెరిపి వేసి ఈశ్వరీయ జ్ఞాన-యోగముల సాధన ద్వారా నూతన, సత్యయుగీ దైవీ సంస్కారములను తయారుచేసుకొను లక్ష్యము గల యజ్ఞ వత్సలు తాము పరివర్తన చేసుకుంటూ పోయారు. కనుక ఈ నూతన వాతావరణములో వారు శీఘ్రమే స్వయంను కొత్త ఆహార-పానీయాలకు, జలవాయువులకు అనుకూలంగా పరివర్తన చేసుకున్నారు. సింధు దేశము, సింధ్‌లోని స్వ జనులను నుండి, పరజనముల నుండి ఏదో కారణముగా వేరై పోయారు, అజ్ఞాన కాలములో ఆచార వ్యవహారములు నుండి కూడా విడుదలైపోయారు కావున ఇప్పుడు నూతన దైవీ పరివారములో కొత్త విషయాలు వింటూ, కొత్త సంస్కారాలు, కొత్త మర్యాదలు పాటిస్తూ పాత ఆసక్తులు, పాత అలవాట్లు వదిలేస్తూ నిత్యము నూతన జన్మ తీసుకుంటూ వారు ముందుకు వెళ్తూ ఉండినారు.

యజ్ఞ మాత సరస్వతికి యజ్ఞ వత్సల ఆహారపానీయముల పరీక్ష కూడా ఈ రోజులలోనే జరిగింది. భారతము, భాగవతము మొదలైన గ్రంథాలలో పాండవులు వనవాసములో ఉన్నప్పుడు ఒక రోజు ద్రౌపది అక్షయ పాత్రలో ఒక

మెతుకు మాత్రమే మిగిలి ఉండినదని అప్పుడు ప్రభువే ఒక కౌతుకము(తమాషా, వినోదము) చేసి ఒక క్షణము పరీక్షించి అద్భుతము చేసి చూపించారని వర్ణించబడినది. అటువంటి పరిస్థితిలో కూడా యజ్ఞ వత్సలను అన్ని విధములా అనుభవీలుగా చేయుటకు ఏకరస స్థితిలో స్థితము చేయుటకు అల్పకాలానికి అటువంటి పరీక్ష ఎదురైంది. సముద్రములో ఓడ ఊగినప్పుడు అందులోని ఎలుకలు ఓడను వదలి అటు - ఇటు పరుగెత్తుతాయి, ఓడ పైనున్న పిరికి ప్రాణులు ఎగిరి పోతాయి అలాగే స్వయం ఆ ప్రభువే ఈ జ్ఞాన స్టీమరును ఒకసారి గట్టిగా ఒక్క ఊపు ఊపినాడు. ఈ జ్ఞాన స్టీమరులో చేరిన గమ్యము, లక్ష్యము లేనివారు. ఏదైనా ఆసక్తి వలన యజ్ఞములో చేరినవారందరూ ఈ ఊపుతో స్టీమరు దిగి పారిపోతారు కదా. ఈ విధముగా చతురులైన ఆ ప్రభువు, ఈ జ్ఞాన స్టీమరు క్లిప్టన్, నావను నడిపించువారు, ఈ స్టీమరులో కూర్చున్న యాత్రికులను నవ్విస్తూ - వినోదపరుస్తూ, అనుభవీలుగా సాగరమును దాటిస్తూ గమ్యము వైపు తీసుకెళ్తూ ఉండినారు.

ఇప్పుడు మా జీవితములో ఇది ఒక నూతన మలుపు, ఒక మనోహరమైన నూతన కాలము ఇందులో మేము అతీంద్రియ సుఖము ప్రాప్తి చేసుకుంటూ ఆధ్యాత్మిక అనుభవాలతో జీవితమును అలంకరించుకుంటూ ఉండినాము. అంతేకాక జనులకు అలౌకిక సేవ చేయుటకు తయారవుతూ ఉండినాము. కనుక మా మనసు ఈ పాట పాడసాగింది.

ఎవరి బుద్ధి తీగ ఈశ్వరునితో జోడింపబడిందో

వారిని వికారాలెప్పుడూ వశము చేసుకోలేవు,

ఆ శివుడిప్పుడు ఆత్మ దీపమును వెలిగించారు

ఇప్పుడు ఆ దీపము గాలి ఉండుట వలన ఆరిపోదు

అనుకున్నదేమిటి,.....................!

బ్రహ్మాకుమారి చంద్రమణిగారు, ఆబూ పర్వతములోని జ్ఞాన సరోవర్‌లో సంచాలికలుగా ఉండి, కొంతకాలము క్రితమే శరీరమును వదలినారో వారు దీనిని గురించి ఇలా వ్రాస్తున్నారు -

ఈశ్వరీయ విద్యను అధ్యయనము చేయు ఈ అలౌకిక జీవితములో యజ్ఞ వత్సలందరు - మేము ప్రభువు వారమైపోయాము, ఆ ప్రభువు మాకు లభించారు, వారే మమ్ములను నేరుగా చదివిస్తున్నారు, వారి లాలన, పాలన కూడా తీసుకుంటున్నారు, కనుక మాకు ఈ ప్రపంచములో చేయుటకిక ఏ పని లేదు. అయితే ఇప్పుడు ఈశ్వరీయ విద్యను ప్రాప్తి చేసుకొని యోగ తపస్సు చేస్తూ, మేము ఈ దేహమనే కళేబరమును వదలి పరంధామమునకు వెళ్లాలి. ఇప్పుడు మాకు ఈ పని ఒక్కటి మాత్రమే మిగిలి ఉన్నది. ప్రభువు ప్రాప్తించారు. ఆ ప్రభువు చరిత్రల రసాస్వాదనము చేయు సౌభాగ్యము కూడా మాకు ప్రాప్తించినది, మేము అతీంద్రియ సుఖమయమైన జీవితమునే గడుపుచున్నాము, కనుక ఇంక మాకు పరుగులు తీసే పని ఏముంది? అని అనుకునేవారము.

కాని ఆబూకు వచ్చిన తర్వాత, ఈ అలౌకిక జీవితములో ఇంకా ఏదో అలౌకిక పాత్ర ప్రారంభము కానున్నదని మాకు అనిపించింది. ఇప్పుడీ అద్భుత సృష్టి నాటకములోని ఈ దృశ్యమునకు తెరపడి, త్వరలో మరో దృశ్యమునకు తెర తీయబడుతుందని ఏదో కౌతుకము జరుగనున్నదని మాకు అనుభవమయ్యింది అలా ఎందుకనిపించిందంటే ప్రియమైన బాబా మాకిప్పుడు ప్రతి నిత్యము డాక్టర్లకు, లాయర్లకు, జడ్జిలకు, వ్యాపారస్థులు మొదలైనవారికీ జ్ఞానము ఎలా చెప్పాలో తెలిపేవారు. యజ్ఞములో జడ్జిలుగాని, లాయర్లు గాని ఎవ్వరూ లేరు, అందువలన బహుశా ప్రజా సేవ చేయుటకు మమ్ములను యజ్ఞము బయటకు పంపించారని మాకనిపించింది. ఈ విషయములో బాబా సింధ్‌లో కూడా యజ్ఞ వత్సలకు ట్రైనింగ్ ఇచ్చేవారు, కాని ఇప్పుడు ఉదయము మురళీలో కూడా ఈ దివ్య సేవ చేయు పద్ధతులు గురించే తెలిపేవారు. దానితో పాటు బాబా ఇలా కూడా చెప్పేవారు - పిల్లలూ, మీరు ప్రాప్తి చేసుకున్న జ్ఞానము చాలా అద్భుతమైనది, అమూల్యమైనది. ఇది ప్రాయ: లోపమైపోయినది. ఈ జ్ఞానము మీకు ఇతరులకు వినిపిస్తే వారు చాలా సంతోషిస్తారు, ప్రభువుకు సమర్పణైపోతారు. పిల్లలూ, ఈ జ్ఞానము ద్వారా చిన్న - చిన్న కన్యలైన మీరు కూడా యోగ స్థితిలో ఉండి గొప్ప - గొప్ప దిగ్గజముల వంటి విద్వాంసులను కూడా ఓడించగలరు. ఈ సమయములో ఎవరైతే స్వయమునే శివుడని (శివోహం) అనగా ఆత్మనే పరమాత్మ అని భావించి ఉన్నారో

వారిని ప్రభువు ముందు మోకరిల్లునట్లు చేయగలరు. ఈ విశ్వ నాటకములో గాఢమైన అజ్ఞాన నిద్రలో మునిగియున్న స్త్రీ - పురుషులను మేల్కొల్పుటకు మీరు నిమిత్తులయ్యారు. పిల్లలూ, మీ చెవులకు భక్తుల ఆక్రందనలు, మొరలు వినిపించుట లేదా? మీరు కొంచెము ఏకాంతములో కూర్చుంటే " ఓ జగజ్జననీ, ఓ తల్లీ, ఓ శక్తి మాతా, మేము మీ పిల్లలము, చిరకాలము నుండి మీ పిల్లలైన మేము మిమ్ములను పిలుస్తున్నాము. ఓ శీతలా మాతా, ఇప్పుడు మాకు శాంతి, శీతలతా మంత్రమునివ్వండి - ఓ జ్వాలా దేవి, ఓ జ్వాలా దేవీ, ఓ జ్యోతిర్మయీ తల్లీ, ఇప్పుడు ఆరిపోయి ఉన్న మా జ్ఞాన జ్యోతులను ( జ్వాలలను) వెలిగించండి, ఆరిపోయి ఉన్న దీపాలను వెలిగించి మా అంధకారమును నశింపజేయండి. అమ్మా మేము మిమ్ములను ఎప్పటి నుండో పిలుస్తున్నాము. మాయచే ఓడింపబడి మీ జడ చిహ్నాల ద్వారము వద్ద పడి ఉన్నాము, మేము తల వంచి నమస్కరించి, ఆత్మ నివేదన చేస్తూ - చేస్తూ అలసిపోయాము, ప్రదక్షిణాలు చేసి - చేసి నిరాశతో కూర్చుని ఉన్నాము, పలుకు తల్లీ, ఇప్పుడు మీ పిల్లలైన మిమ్ములను పతానవస్థ నుండి కాపాడి, చేయి పట్టుకొని పైకి లేపండి. మా మొరలాలకించండి. మా బలిని స్వీకరించండి అని మొర పెటుకుంటున్న మీ భక్తుల ఆక్రందనలు వినిపిస్తాయి. బాబా చెప్పే ఈ విధమైన వాక్యాలు విని ఇప్పుడు యజ్ఞ వత్సలు యజ్ఞ స్థలమును వదలి గ్రామ గ్రామములో, నగర - నగరములో, ప్రతి పేటలో ప్రభు - భక్తుల సేవ చేయుటకు పోవలసి వస్తుందని వెళ్లవలసి వస్తుందని అర్థమయింది.

### ప్రేమ, జ్ఞానముల మధ్య యుద్ధము

యజ్ఞ వత్సలకు ఈ ఆలోచన వస్తూనే, ప్రియమైన బ్రహ్మబాబా నుండి, శివబాబా నుండి విడిపోవలసి వస్తుందే ఎలా అను సంకల్పము మేము జ్ఞానసాగరులైన శివబాబా జ్ఞాన మురళి పై సమర్పణై ఇక్కడకు వచ్చాము. అరే దేనికొరకైతే మేము ప్రపంచాన్ని వదిలేశామో, దేహ సంబంధీకుల నుండి మొఖము తిప్పేకున్నామో, శరీర సంబంధమైన జనాల నుండి వచ్చిన విఘ్నములను సహించారో, అత్యాచారాలను ఎదుర్కొన్నారో, రుచులను, ఖజానాలను వదిలేశామో అటువంటి జ్ఞాన మురళిని సన్ముఖములో వినుట నండి వంచితులైపోతాము, అంతేకాక అతిప్రియమైన కంటి పాప, హృదయమునకు ఆధారమైన బాబా నుండి రోజులు, నెలలు దూరము ఉండవలసి వస్తుందా? లేదు, లేదు ఎట్టి పరిస్థితులలో కూడా ఇది అంగీకరించరాదు. కాని మరు క్షణములోనే జ్ఞానము. వారికి ఈశ్వరీయ కర్తవ్యము గురించి జ్ఞాపకము చేసి - " అరే గోపికలారా, మీరు ప్రభువు ప్రేమలోనే పాలింపబడుచున్నారు, మీరు ఆ ప్రభువు పై సర్వస్వము సమర్పణ చేశారు. కాని మీరు ఆ ప్రభువు నుండి, వృద్ధ పితాశ్రీ శరీరము ద్వారా అమూల్యమైన సేవ తీసుకున్నారు. ఇన్ని సంవత్సరములు శిక్షణ తీసుకున్నారు, ట్రైనింగ్ పొందారు, లాలన - పాలన తీసుకున్నారు. ఆ ప్రభువు నుండి అలౌకిక సుఖము పొందుకొని ఆ సుఖమును మీ వరకు మాత్రమే పరిమితము చేసుకుంటారా? మీరు ఆ జ్ఞాన సాగరుల నుండి జ్ఞాన ఖజానా పొందుకొని అందులో కొంతయినా ఇతరులకు దానము చేయరా? మీరు ఆ జ్ఞాన సాగరుల నుండి జ్ఞాన ఖజానా పొందుకొని అందులో కొంతయినా ఇతరులకు దానము చేయరా? ఆ ప్రభువు స్వయం వత్సలైన మీ ముందు ప్రత్యక్షమయ్యారు, మరి మీరు ఆ గుప్త ప్రభువును జనుల మనసు ముందు ప్రత్యక్షము చెయ్యరా? ప్రభువును పొందుకొని, వారి నుండి పవిత్రత, అతీంద్రియ సుఖముల వరదానము తీసుకొని ఉంటే ప్రపంచములోని జనులకు ఈశ్వరీయ సందేశమునివ్వరా! స్వయం ఆ ప్రభువే పితాశ్రీగారి వృద్ధ శరీరములోకి వచ్చి పేట పేటకు, పల్లె పల్లెకు అన్ని నగరాలకు వెళ్లి నిదురిస్తున్న పిల్లలను మేల్కొల్పుటకు వెళ్తారా? గోపికలనగా మీరు ఆ ప్రభువును గుర్తించారు, ఇతరులకు ఆ ప్రియతముని పరిచయమునివ్వరా? ఆ ప్రభువు ప్రేమలో మీరు ఇలాగే మైమరచి ఉండి భారతదేశములోని నర - నారీల పై దయ చూపరా?,............ఈ విధంగా గోప గోపకలు లేక యజ్ఞ వత్సల మనసనే మైదానములో ప్రేమ, జ్ఞానముల మధ్య యుద్ధము జరుగుతూ ఉండినది.

బాబా మురళిలో ప్రతి రోజు స్పష్టముగా ఈ శిక్షణ లభిస్తూ ఉండినది - " పిల్లలూ, మీరు జ్ఞానమేమో పొందుకున్నారు, 14 సంవత్సరముల వరకు మీకు యోగ తపస్సు కూడా చేయించాను, ఇప్పుడు జ్ఞాన గంగలు కండి, మీ యోగ శక్తి ప్రభావమును చూపించండి. మీరు ఏమి నేర్చుకున్నారో దానికి ఋజువునివ్వండి. ఈ జ్ఞానమును స్పష్టముగా నేర్చుకున్నారో వారు ఇతరులకు కూడా స్పష్టముగా తెలిపించగలరు, అనగా అజ్ఞాతవాసము, వనవాసము

పూర్తి అయ్యాయి, హాస్టలులో ఉండే సమయము కూడా సమాప్తమైపోయింది. ఈ ప్రపంచములో ఏ పాత్ర కూడా సదా ఒకే విధంగా ఉండదు. ఇప్పుడు మీరు నిదురించేవారిని మేల్కొలపండి.

బాబా చెప్తారు - " పిల్లలూ, ఇది అవినాశి అశ్వమేధ జ్ఞాన యజ్ఞము, ఈ యజ్ఞము నుండి అశ్వాలు(గుర్రాలు) వెలువడి ప్రపంచమంతా ప్రదక్షిణలు చేస్తాయి. శాస్త్రాలలో ఈ విషయాన్నే ముసుగులో అశ్వమేధ యజ్ఞము నుండి గుర్రాలు వెలువడి అది విరాట్ రాజును జయించాయని వ్రాయబడింది. ఇది మీ కర్తవ్యమును ఇప్పుడు మీరు వెళ్లి జ్ఞాన శంఖమును పూరించి దిగ్విజయులు కండి. అంతిమ విజయము మీదే అని ఈశ్వరీయ వరదానము లభించే ఉన్నది. మీ జ్ఞాన గర్జన ద్వారా భారతీయులు మేల్కొంటారు, అంతేకాక మీ శ్రేష్ఠమైన ధారణలకు జయము జయమని గానము చేయు రోజు వస్తుంది.

అప్పుడప్పుడు బాబా ఇలా చెప్పేవారు - " పిల్లలూ, దైవీ వంశమును పున: స్థాపన చేయుటకు వచ్చాను". ఇతర ధర్మ స్థాపకులు తమ - తమ ధర్మ వంశమును స్థాపన చేసినప్పుడు, వారి ధర్మమునకు చెందిన ఆత్మలు పరంధామము నుండి వచ్చి సాకార శరీరమును ధరించినందున వారి వంశము వృద్ధి చెందుతుంది. కాని దైవీ ధర్మము పున: స్థాపనయ్యే కార్యము వారి కర్తవ్యము కంటే భిన్నమైనది. మీ దైవీ ధర్మమునకు చెందిన ఆత్మలంతా ఈ భూమి పైననే ఉన్నారు, కాని స్వయమును మరచిపోయి వికారులై, పతితులై ఉన్నారు. కనుక మీరు వారికి వారి ధర్మము, వారి కులమును స్మృతి తెప్పించు కార్యము చేయాలి. వారిని పావనము చేసి మరలా దేవీ దేవతలుగా తయారుచేయు లక్ష్యమునివ్వాలి. పిల్లలూ, ఇప్పుడు సత్యయుగ దైవీ స్వరాజ్యము స్థాపనవుతూ ఉన్నది. అందుకై రాజులు, ప్రజలు అందరు దేవీ దేవతలే కావాలి. ఆ రాబోవు స్వ రాజ్యములో, ప్రజలను తయారు చేసుకొనువారు అనగా ఇతర ఆత్మలకు కూడా ఈశ్వరీయ జ్ఞానము ద్వారా పతితుల నుండి పావనముగా లేక మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేయు అలౌకిక సేవ చేయువారు, రాజా - మహారాజులుగా అవుతారు. ఇటువంటి సేవాదారి పిల్లలే నాకు చాలా ప్రియమైనవారు. నాకైతే అందరూ ప్రియమైనవారే కాని మీలో జ్ఞాన యుక్త ఆత్మలు నాకు చాలా ప్రియమైనవారు, ఎందుకనగా వారు ఇతరులను కూడా తమ సమానముగా చేయు శ్రేష్ఠమైన సేవ చేస్తారు. అందువలన పిల్లలూ, మీరు ఏమి చదువుకున్నారో, దానిని ఇతరులచే చదివించండి,............" ఈ యుక్తి పూర్వక మధురమైన మురళీల ద్వారా బాబా యజ్ఞ వత్సలందరికీ ఈశ్వరీయ సేవార్థము పోవుటకై ప్రేరేపించారు. ఈ మహావాక్యాలను మధురమైన బంధనమును వదలి వెళ్లవలసి వస్తున్నది. ఇప్పుడు కర్తవ్య క్షేత్రములోకి దిగవలసే వచ్చినది. ఇంతకుముందు ఒక్క ఘడియ కూడా బాబాను వదలి ఉండలేని వారి మనసులో ఈశ్వరీయ సేవ కొరకు పిలుపు వినిపించింది. అతిప్రియమైన తండ్రి ద్వారా చదువుకున్న విద్యా ప్రకాశమును ప్రజలకు ఇచ్చుటకు నిమిత్తులై లేక ఆ సుఖదాత, సర్వులకు ఆధారమైన ఆ ప్రభువు సందేశమునిచ్చుటకై వెళ్లవలసిందేనని వారి మనసు ఘోషించింది.

ఆ సమయములో పాపపు మూట తల పైకెక్కింది
ఈనాడు మాయా రావణుడు నిన్ను వ్యాకులపరుస్తున్నాడు
ఇప్పుడు వ్యాకులముతో ఉన్న నీ కొరకు స్వయం శివుడే వచ్చారు
గడప – గడప తిరిగే మానవునికి సహజయోగము నేర్పించారు
గృహస్థ జీవితాన్ని కమల పుష్ప సమానముగా తయారుచేశారు
పరమపిత శివుడు జ్ఞాన – యోగముల దారి చూపారు
దు:ఖపడుచున్న నిన్నటి అంధకార రాత్రి ముగిసింది
ఇప్పుడు జ్యోతిరూపులైన భగవంతుని ప్రేమించు
సుఖమునిచ్చు జ్ఞాన సాగరుని ప్రేమించు
దైవీ సృష్టిని రచించి సుఖ ప్రపంచమును నేర్పుచున్నారు
ఆత్మాభిమానులుగా చేసి ' మన్మనాభవ ' ను నేర్పుచున్నారు
పరమపిత శివుడు జ్ఞాన – యోగముల దారిని చూపుతున్నారు

## జనులకు ఆత్మిక సేవ చేయుటకు యజ్ఞ వత్సల పరిపక్వ స్థితి

ప్రస్తుతము అంబాలా సేవాకేంద్రము యందు ఈశ్వరీయ సేవలో తత్పరులై ఉన్న బ్రహ్మకుమారి ధ్యానిగారు ఇలా వ్రాస్తున్నారు - "ఇప్పుడు ఈశ్వరీయ సేవ కొరకు బయటకు వెళ్లే సమయము వచ్చేసిందనిపిస్తూ ఉండినది. శివబాబా భారతదేశమునకు వెళ్లమని ఆదేశించినది కూడా ఈశ్వరీయ సేవ చేయుటకే."

ఇక్కడ ఈశ్వరీయ విద్యను ధారణ చేస్తూ, ఈశ్వరీయ స్మృతిలో లవలీనమై ఉంటూ యజ్ఞ వత్సలు పరిపక్వమైనారు. ఒక విత్తనము అంకురించి, దాని నుండి మొగ్గలు, పుష్పాలు తర్వాత ఫలములు లభించినప్పుడు ఎలాగైతే నాటినవారికి, జనులకు సేవ చేస్తుందో అలా ఇప్పుడు యజ్ఞ వత్సలు ఈశ్వరీయ జ్ఞానమును జనులకు పంచి పెట్టుటకు సమర్థులైనారు. ఈశ్వరీయ విద్యను అధ్యయనము చేయుట వలన మానవ జీవితములో జాగృతము కావలసిన నమ్రత, ప్రేమ, పవిత్రత, హర్షము, అనాసక్త భావము, ఇతరుల పట్ల కరుణ, కళ్యాణ భావనలు ఇప్పుడు యజ్ఞ వత్సల జీవితములో పరిపక్వ స్థితిలో ప్రకాశిస్తూ ఉండినవి. అందువలన ఇతర స్త్రీ - పురుషులు యజ్ఞ వత్సల ఈ దివ్య ధారణలను రసాస్వాదన చేసి తమ జీవితములో దివ్యతను తెచ్చుకోగల స్థితి వచ్చేసింది. ఇప్పుడు వారి స్థితి కర్మేంద్రియాల పై విజయము పొందగలిగినంతగా పరిపక్వమైనది. రుచికరమైన పదార్థాలు చూచి తినాలని వారి నోరు ఆశించదు(నోరూరదు). భోజనము రుచి విషయములుగాని, భోజన అలవాట్ల విషయములో గాని వారి మనసు అనాసక్తమైపోయింది. శ్వేత వస్త్ర ధారణ, సాదా జీవితము వారికి మొదట నుండే అలవాటైపోయినది. యోగుల సమానము వారి శరీరము, మనసు శీతలమైపోయింది. ప్రపంచములోని జనులు, ధనములలో వారికిప్పుడు ఎలాంటి ఆకర్షణ గాని, ఇష్టము గాని లేవు. నామ రూపాల పట్ల అనగా దేహాలు, దేహధారుల పట్ల వారికి ప్రేమానురాగాలు నశించిపోయాయి. విభిన్న కుటుంబాల నుండి వచ్చిన 250 - 300 మంది కన్యలు, మాతలు ఇన్ని సంవత్సరాలు కలిసి ఉండి, భావ - స్వభావములు, ఆవేశము, ద్వేషముల అగ్ని నుండి దూరమై స్వచ్ఛమైన వెలుపలికి వచ్చారు. లోక మర్యాదలు, నింద, భయము మొదలైన పరీక్షలను వారు చాలా ముందే సింధ్‌లోనే దాటుకున్నారు. స్త్రీ - శరీరములో ఉంటున్నను ఆత్మ అని నిశ్చయము చేసుకొను అభ్యాసము ద్వారా వారు స్త్రీ భావమును కూడా చాలా వరకు తొలగించుకున్నారు. అందువలన ఇప్పుడు వారు నరకమయ, కలియుగ, వికారి సృష్టిలోని జనుల వద్దకు వెళ్లి వారికి ప్రభువు - సందేశమునిస్తూ, వికారి జనుల సాంగత్య ప్రభావము నుండి స్వయం సురక్షితముగా ఉండగలిగినంతగా వారి స్థితి తయారయింది. అంతేకాక తమ ధారణలు, స్థితి ద్వారా వారిని ప్రభావితులు చేసి వారి జీవితములో కూడా పరివర్తన చేయగలిగినంత శ్రేష్ఠ స్థితి తయారయింది. బాబా - మమ్మాల దివ్య జీవిత ప్రకాశమిప్పుడు జ్ఞానవంత యజ్ఞ వత్సల జీవితములు కూడా కనిపిస్తూ ఉండేది.

సముద్రములోని నీరు సూర్య ప్రకాశ తాపముల వలన ఆవిరై మేఘ రూపమును ధరించి పర్వతాల పై ముసురుకొని తర్వాత మైదానాలలో వర్షించి భూమిని సస్యశ్యామలంగా చేసి జనులందరికి సుఖమును, సంతోషమును కలిస్తాయి. ఇప్పుడు అటువంటి సమయము వచ్చేసింది. కరాచిలో సముద్ర తీరములో జ్ఞాన సూర్య బాబా, జ్ఞాన సాగరుని ద్వారా యజ్ఞ వత్సలను రచించారు. ఆ జ్ఞాన జలముతో నిండిన మేఘాలిప్పుడు ఆబూ పర్వతము పైకి వచ్చేశాయి. ఇప్పుడిక వారు శీఘ్రమే జ్ఞాన జలమును వర్షించి వికారాలతో తప్తమై ఉన్న భారతదేశమును శీతలంగా, సంపన్నంగా చేయు సేవలో తత్పరులవుతారనిపిస్తూ ఉండినది

## ఈశ్వరీయ సేవ కొరకు ప్రశిక్షణ ( ట్రైనింగ్ )

( ప్రస్తుతము ఆబూ రోడ్, శాంతివనము సంచాలిక )

బ్రహ్మకుమారి శాంతామణిగారు (కొంతకాలము క్రితమే శరీరమును త్యాగము చేశారు) ఇలా వ్రాస్తున్నారు - క్రొత్తగా వచ్చు జిజ్ఞాసువులకు జ్ఞానమునెలా తెలపాలో, ఏమి తెలపాలో బాబా హైదరాబాదులోని కరాచిలో ట్రైనింగ్ ఇచ్చారు. విశేషంగా కరాచిలో బాబా నాలుగు రకాలుగా మనుష్యాత్మలకు జ్ఞాన సేవ చేయు ట్రైనింగ్ ఇచ్చారు. మొదటిది - రూప్, బసంత్‌ల మధ్య సంభాషణను తయారుచేయు లేక బ్రహ్మకుమారీ, భూలా-భాయిల మధ్య వార్తాలాపమును తయారుచేయు ట్రైనింగ్ ఇచ్చారు. మానవ జీవితములో ఈశ్వరీయ విద్య లేక స్వయంను తెలుసుకొనుట ఎంత అవసరము, పవిత్రతా ధర్మమును పాలన చేయుట ఎంత అవసరము, ఆత్మ నిశ్చయము

లేకుంటే మానవ జీవితము పశు తుల్యము లేక  గవ్వ సమానము రాబోవు మహావినాశనమునకు ముందే భవిష్యత్తు కొరకు శ్రేష్ఠమైన ఆహారము (తోఫా - తోశా)ను తయారుచేసుకొనుట ఎంత అవసరము, గ్రుడ్డి నమ్మకాల పై ఆధారపడిన భక్తి ద్వారా మనుష్యులెలా పతితులవుతూ వచ్చారు - ఇటువంటి విషయాల పై సంవాదములు (సంభాషణ) తయారు చేయబడ్డాయి. ఈ సంవాదము, వార్తాలాపమును అచ్చు వేయించి లైక సైక్లో స్టయిల్ చేయించి మంత్రులకు, ఇతర విశిష్టమైన వ్యక్తులకు ఎలాంటి ఖరీదు లేకుండా ఉచితంగా పంపబడ్డాయి. దీని ద్వారా అజ్ఞానులు లేక భూలే భాయి వంటి వారు వేయు ప్రశ్నలకు ఎటువంటి సమాధానాలు ఇవ్వాలో ట్రైనింగ్ లభించింది. జిజ్ఞాసువుల ప్రశ్నలు విని వారికి ఈశ్వరీయ జ్ఞానమును తెలిపించు రూపురేఖలు స్పష్టము చేయబడ్డాయి. రెండవది - కొన్ని విషయాల పై ఉపన్యసించుటకు ట్రైనింగ్ - ఉదాహరణానికి మనసు పై లేక వికారాల పై విజయమెలా పొందుకోవాలి? నేను ఎవరిని? అను చిక్కు సమస్యను విడదీయుట వలన విశ్వ స్వరాజ్యము పొందు తాళం చెవి మన చేతికెలా లభిస్తుంది? ఆత్మ జ్ఞానమునకు, పరమాత్మ జ్ఞానమునకు వ్యత్యాసమేమి? భారతదేశపు అత్యుత్తమ ప్రాచీన రాజయోగమేది? హఠయోగ కర్మ సన్యాసము, సహజ రాజయోగ సన్యాసములలో వ్యత్యాసమేది ? ఒక్క సెకెండులో మనసును వశపరచుకోగలమా? అనాదిగా ఉన్న విశ్వ సినిమా లేక నాటకము కల్ప కల్పము ఎలా తిరుగుచున్నది? రాబోవు మహాభారత యుద్ధము ఒక గుప్త  వరదానము, దాని వెనుక ఉన్నదెవరు? మొదలగు విషయాల పై ఉపన్యసించే ట్రైనింగ్ కూడా ఇవ్వబడినది. మూడవది - గ్రామఫోను రికార్డులో వినిపించి వాటి అలౌకిక, దివ్య అర్థమును లేక ఆత్మిక దృష్టి కోణముతో అర్థము వినిపించే అభ్యాసము కూడా చేయించారు. దీని వలన ఎవరైనా లౌకిక అర్థములో మాట్లాడినా యజ్ఞ వత్సలు దానిని ఆధ్యాత్మిక అర్థములోకి మార్చుకోగలిగేవారు. ఉదాహరణానికి ఒక పాటలో " నీవు వస్తే నీతో పాటు సంతోషాలు కూడా వచ్చేశాయి, వచ్చేశాయి, వచ్చేశాయి,....................." ఈ పాట లౌకిక అర్థముతో పాడినప్పటికి ఆత్మిక దృష్టి కోణములో " ఆత్మ పరమపిత పరమాత్మకు ఓ బాబా! ఈ ప్రపంచములో ధర్మగ్లాని జరిగినప్పుడు మీరు వచ్చారు, మా మానసిక సంతోషమునకు హద్దులే లేవు,................." ఈ విధముగా అర్థము చేసుకొను అభ్యాసము వలన యజ్ఞ వత్సలకు మనుష్యుల ప్రాపంచిక విషయాలను కూడా ఆత్మిక చర్చగా పరివర్తన చేసుకోగలిగేవారు. సంగీతమును దానిని మనసును రంజింపజేయు విధముగా కళ్యాణకారి అర్థముతో వారికి ఈశ్వరీయ జ్ఞానమును ఇవ్వగలిగేవారు. నాల్గవది - ' కల్ప వృక్షము, సృష్టి చక్రము, రుద్ర మాల, వైజయంతి మాల' చిత్రముల ద్వారా సృష్టి ఆది, మధ్య, అంత్యముల రహస్యమును తెలుపుట జ్ఞానము, భక్తి, వైరాగ్యములను రహస్యమును స్పష్టము చేయుట. పరమపిత పరమ్మాతుని జీవిత చరిత్ర వారు అవతరించిన సమయము. ఇవన్నియు తెలిపించుట కూడా బాబా శిక్షణనిచ్చారు. ఇంతేకాక సాహిత్యము ముద్రించి జనులకు పంచుట, విశిష్ట వ్యక్తులకు, లేఖలు వ్రాసి వాటితో పాటు ఈశ్వరీయ సాహిత్యమును కానుకగా పంపు సేవ, విశేష సమయాలలో వారికి టెలిగ్రాములిచ్చి ఈశ్వరీయ సందేశములనిచ్చు సేవ కూడా బాబా నేర్పించారు. ఈ విషయములో బ్రహ్మకుమార్ చంద్రహాస్‌గారు ప్రస్తుతము మౌంట్ ఆబూలో ( వీరు ఈ మధ్య కాలములో శరీరమును వదిలేశారు) ఈశ్వరీయ సేవలో ఉంటూ ఇలా వ్రాస్తున్నారు -

ఈ ప్రపంచములో ఎక్కడ ఏమి జరుగుచున్నదో ఏ విశిష్ట వ్యక్తి ఏమి చేస్తున్నారో మొదలగు సమాచారమంతా బ్రహ్మాబాబాకు వార్తాపత్రికల ద్వారా రేడియో ద్వారా తెలుస్తూనే ఉండేది కనుక బాబా ఆ విశిష్ట వ్యక్తులకు జాబులు వ్రాయించి లేక టెలిగ్రాము ద్వారా వారి కళ్యాణము కొరకు, వారికి ఈశ్వరీయ సందేశమునిప్పించి ఈశ్వరీయ విద్య గురించి పరిచయమిప్పించేవారు, లేక యజ్ఞములో ఏ కార్యములోనైనా సహయోగులై వారి భాగ్యమును శ్రేష్ఠముగా తయారుచేయుటకు ప్రయత్నించేవారు.

ఉదాహరణకు ఓంమండలి సింధ్ హైదరాబాదులో ఉన్నప్పుడు బ్రహ్మచర్య వ్రతమాచరిస్తున్నందున చాలామంది కన్యల పై వారి తండ్రులు అత్యాచారములు జరిపేవారు. వారిని వికారి వివాహము చేసుకోమని బలవంతము చేసేవారు. కొంతమంది పురుషులు వికారముల కొరకు తమ స్త్రీలను చాలా కష్టపెట్టేవారు.  కనుక ఇతరులకు కూడా పవిత్రముగా ఉండుటకు ఈశ్వరీయ ఆదేశముతో పరిచితులుగా చేయించుటకు, మాతలను, కన్యలను రక్షించుటకు ఏదైనా ఉపాయము చేయుటకు బాబా కొన్ని లేఖలు వ్రాయించేవారు. అందులో ఒక లేఖ పశువుల పై జరుగు అత్యాచారములను ఆపు సంస్థ (State Prevention Of Cruelty To Animals) ప్రధాని మిస్ ఆర్ పిగ్గాంట్

గారికి 23-7-1937 పంపించారు. అందులో 15 సంవత్సరముల వయసు గల గోపి అను కన్యను వారి బంధువులు నాల్గు రోజులు ఎలా బంధించి ఆహారము కూడా ఇవ్వలేదో, ఆ కన్య సోదరుడు ఆమెను చాలా నిర్దయతో కొట్టి బాధించారో వివరించారు. ఇదంతా వివరించి పశువుల మాట అలా ఉంచి మనుష్యుల పై ఎటువంటి అత్యాచారాలు జరుగుతున్నాయో గమనించమని తెలుపబడింది. దానితో పాటు మనుష్య జాతి పై జరిగే అత్యాచారములను ఆపుటకు ఏదైనా చర్య తీసుకోమని సలహానిచ్చారు. ఒకవేళ వారి సంస్థ కేవలము పశువుల పై జరుగుచున్న అత్యాచారములు నిలుపుటకే పని చేస్తూ ఉంటే మనుష్యుల కొరకు మరొక సంస్థను తయారుచేయమని మానవ జాతి పై జరుగు అత్యాచారములను ఆపుటకు ఏదైనా గట్టి ప్రయత్నము చేయవలెనని బాబా ఆ లేఖలో వ్రాయించారు.